www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 ఆదివారం

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి। 01, డిసెంబర్ 2024

సంపుటి: 6 సంచిక: 182, పేజీలు: 12, వెల: రూ.5/-



## ప్రాణాంతక వైరస్‌లు స్వైరవిహారం

- హైదరాబాద్‌లో కలకలం రేపుతోన్న మరో వైరస్
- చలి తీవ్రతతో విస్తరిస్తున్న వైరస్
- రోజుకు 100పైగా కేసులు నమోదు
- న్యూమోనియా బారిన పడుతున్న చిన్నారులు

హైదరాబాద్, నవంబర్ 30(వెలుతురు): గత కొన్ని రోజులుగా రెండు తెలంగాణలో భారీగా ఉష్ణోగ్రతలు తగ్గుతున్నాయి. రాత్రి ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నాయి. దీంతో చలి గాలుల ప్రభావం చిన్న పిల్లల ఆరోగ్యంలో తీవ్ర సమస్యలు కలిగిస్తోంది. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గడంతో, చిన్నారులు న్యూమోనియా బారిన పడుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నిలోఫర్ ఆసుపత్రిలో రోజూ పదుల సంఖ్యలో చిన్నపిల్లలు చేరుతున్నారు. తెలంగాణలో చలి తీవ్రత విపరీతంగా పెరిగింది. కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 8 డిగ్రీల కంటే తక్కువగా నమోదవుతున్నాయి. చల్లని గాలుల కారణంగా చిన్నారులు, వృద్ధులు ఎక్కువగా అనారోగ్యం బారిన పడుతున్నారు. వైద్యులు వెల్లడించిన వివరాల మేరకు.. ఇప్పటి వరకు 200కి పైగా న్యూమోనియా కేసులు నమోదవుతున్నాయన్నారు. రోజూ ఓపీ మిగతా..2లో

## అంతరిక్ష రంగంలోనూ స్టార్టప్‌లదే జోరు

- భారత్ గణనీయమైన పురోగతి
- 431 విదేశీ ఉపగ్రహాలను ప్రయోగించాం
- ఇస్రో ఛైర్మన్ ఎస్ సోమనాథ్ వెల్లడి



న్యూఢిల్లీ,నవంబర్ 30 (వెలుతురు): భారతదేశంలో అంతరిక్ష కార్యకలాపాలను ప్రోత్సహించడంలో ప్రైవేట్ రంగం, స్టార్టప్‌లు మిగతా..2లో

## తమిళనాడును వణికిస్తోన్న ఫెంగల్ తుఫాన్

- కుండపోత వర్షాలతో ఉక్కిరిబిక్కిరి
- భారీ వర్షాలతో చెన్నై అతలాకుతలం
- 9 జిల్లాలలో పాఠశాలలు, కళాశాలలకు సెలవు
- 9 జిల్లాల్లో రెడ్ అలర్ట్ ప్రకటన



చెన్నై, నవంబర్ 30(వెలుతురు): ఫెంగల్ తుఫాన్ తమిళనాడును వణికిస్తోంది. తీరం దాటక ముందే మిగతా..2లో

## మహా సస్పెన్స్ కంటిన్యూ..

- మహారాష్ట్ర సీఎం రేసులోకి మురళీధర్ మోహెూల్?
- సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం



ముంబై, నవంబర్ 30(వెలుతురు): మహా సస్పెన్స్ కంటిన్యూ అవుతోంది. దేవేంద్ర ఫడ్నవీస్ లేదా ఏక్‌నాథ్ షిండేనా.. సీఎం ఎవరన్నది తేలిపోయే క్రమంలో మహాయుతి మీటింగ్ రద్దవ్వడం షిండే స్వగ్రామానికి వెళ్లిపోవడం హాట్‌టాపిక్‌గా మారింది. ఈ క్రమంలో మహారాష్ట్ర సీఎం ఇంకా ఎవరో తేలలేదు.. మిగతా..2లో

# రుణమాఫీపై చర్చకు కేసీఆర్, మోడీ సిద్ధమా?

- ఏడాదిలోనే 25 లక్షల రైతుల కుటుంబాలకు రుణమాఫీ
- రుణమాఫీపై చర్చకు కేసీఆర్, మోడీ సిద్ధమా?
- బోనస్ పైసలు పడుతుంటే వాళ్ల గుండెలు అదురుతున్నాయ్
- రైతులు సంతోషంగా ఉంటే బీఆర్ఎస్ నేతలకు నిద్ర పట్టడం లేదు
- ఇంత పెద్ద ఎత్తున రుణమాఫీ చేసిన చరిత్ర ఎక్కడైనా ఉందా?
- మహబూబ్‌నగర్ రైతు పండుగ సభలో సిఎం రేవంత్ రెడ్డి




మహబూబ్‌నగర్, నవంబర్ 30 (వెలుతురు): గత ప్రభుత్వం వడ్డీతో సహా రూ.లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులను మోసం చేసింది. కానీ, మా ప్రభుత్వం ఏడాదిలోనే 25 లక్షల రైతు కుటుంబాలకు రూ.21వేల కోట్ల రుణమాఫీ చేసింది. దేశంలో మరే రాష్ట్రం ఇంత రుణమాఫీ చేయలేదని చెప్పడం గర్వంగా ఉంది," అని వివరించారు. "రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే. ఇది దేశంలో మా ప్రత్యేకత," అని గుర్తు చేశారు. "ప్రధాని మోదీ, కేసీఆర్ ఎవరైనా ఈ స్థాయిలో రైతులకు చేయగలరా?" అని సవాల్ విసిరారు. రైతుల కోసం తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు దేశానికి ఆదర్శంగా ఉంటాయని రేవంత్ రెడ్డి అన్నారు. "రైతు పండుగ అంటే కేవలం ఓ కార్యక్రమం కాదు, ఇది ప్రజా ప్రభుత్వ సంకల్పాన్ని చూపిస్తుంది," సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రైతులకు భారీ శుభవార్త చెప్పారు. రైతుల అకౌంట్లో మరోసారి డబ్బులు జమ చేశారు. రైతుల కోసం నిజంగా కృషి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని రేవంత్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన రైతు పండుగ సభలో మాట్లాడిన రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ఇప్పటివరకు రూ.54 వేల కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు. బోనస్ పైసలు పడుతుంటే బీఆర్ఎస్ వాళ్ల గుండెలు అదురు తున్నాయని పాలమూరు గడ్డ రైతుల వేదికగా అన్నారు. ప్రజాప్రభుత్వం 54వేల కోట్లు రైతుల కోసం ఖర్చు పెట్టిందని అన్నారు. రైతుపండగకు ఏర్పాట్లు చేసిన అధికారులకు అభినందనలు తెలియజేశారు. నవంబర్ 30కి దేశవ్యాప్తంగా ప్రాధాన్యత ఉందని చెప్పారు. 2023 నవంబర్ 30న రాష్ట్రంలో మార్పు కోరుకుంటూ దొరల గడీలను కూల్చడానికి ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేశారన్నారు. పాలమూరు బిడ్డగా రైతుల కష్టాలు ఎన్నో చూశానని, వలసలు పోతున్న బస్సులను చూసి ఆవేదన వ్యక్తం చేశానని చెప్పారు. వనపర్తిలో చదువుకుంటున్నప్పుడే ఏదో ఒకరోజు పాలమూరు బిడ్డకు అవకాశం వస్తుందని అనుకున్నట్టు చెప్పారు బూర్గుల రామకృష్ణారావు తరవాత సరిగ్గా 70 సంవత్సరాల తరవాత మీ బిడ్డ కొండారెడ్డిపల్లి నుండి బయలుదేరి తెలంగాణ సీఎం అయ్యాడని అన్నారు. అనవసరమైన ఖర్చులు పెట్టడానికి ఈ అవకాశం రాలేదని అన్నారు. భట్టి విక్రమార్క సహా పార్టీలోని సీనియర్ నాయకులు పాలమూరు జిల్లా బిడ్డకు అవకాశం ఇవ్వాలని తనకు అవకాశం ఇచ్చారని అన్నారు. వాళ్లందరికీ పాలమూరు బిడ్డలు రుణపడి ఉంటారని చెప్పారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు ఏం చేశారో నా కంటే మీకే ఎక్కువ తెలుసు అని అన్నారు. కేసీఆర్ అప్పుడు వరి వేసుకుంటే ఉరే అని అన్నాడని విమర్శించారు. కానీ తాము వరి వేసుకుంటే రూ.500 బోనస్ ఇస్తున్నామని, ఆ పైసలు రైతుల ఖాతాల్లో పడుతుంటే బీఆర్ఎస్ నాయకుల గుండెలు అదురుతున్నాయని సీఎం సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతులు సంతోషంగా ఉంటే బీఆర్ఎస్ నేతలకు నిద్రపట్టడం లేదన్నారు. స్వతంత్ర భారతదేశంలో ఇంత పెద్ద ఎత్తున రుణమాఫీ చేసిన చరిత్ర ఉందా? అని ప్రశ్నించారు. రుణమాఫీపై చర్చకు కేసీఆర్, మోడీ సిద్ధమా? ఏడాదిలోనే 25 లక్షల రైతుల కుటుంబాలకు 21 వేల కోట్ల రుణమాఫీ చేసిన రాష్ట్రం ఉందా? రైతు రుణమాఫీ చేసిన చరిత్ర తమదేనని స్పష్టం చేశారు. కాళేశ్వరం కట్టిన అన్నడు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల చేపట్టిన అన్నాడు. మిగతా..2లో

## పులి సంచారంతో వణికిపోతున్న ప్రజలు

- ఆసిఫాబాద్ జిల్లాలో 144 సెక్షన్



ఆసిఫాబాద్, నవంబర్ 30 (వెలుతురు): ఆసిఫాబాద్ జిల్లాలో పులి సంచారం గడగడలాడిస్తోంది. గత కొన్ని రోజులుగా పశువుల మందలపై దాడులు చేస్తున్న పులి.. శుక్రవారం ఉదయం ఓ యువతిని చంపేసింది. కాగజ్‌నగర్ మండలం గన్నారంలో ఉదయం 8.30 గంటల సమయంలో పత్తి ఏరుతున్న మోర్లె లక్ష్మిపై దాడి చేసింది. దీంతో ఆమె తీవ్రంగా గాయపడి మృతిచెందింది. ఈ నేపథ్యంలో అటవీ శాఖ అధికారులు అలర్ట్ అయ్యారు. దాడి జరిగిన ప్రాంతానికి దగ్గరలోనే పులి సంచరిస్తున్నట్లు నిర్ధరించారు. ఈ నేపథ్యంలో కాగజ్‌నగర్ మండలంలోని పలు గ్రామాల్లో మిగతా..2లో

## టీజీఎస్సీ ఛైర్మన్‌గా బుర్రా వెంకటేశం

హైదరాబాద్,నవంబర్ 30 (వెలుతురు): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం నియమితులయ్యారు. ఈ మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదముద్ర వేశారు. ప్రస్తుతం టీజీపీఎస్సీ ఛైర్మన్‌గా ఎం. మహేందర్ రెడ్డి కొనసాగుతున్నారు. ఆయన పదవీకాలం డిసెంబర్ 3న ముగియనుంది. దీంతో కొత్త ఛైర్మన్ నియామకానికి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 20 వరకు దరఖాస్తులు స్వీకరించింది. మొత్తం 45 అప్లికేషన్లు రాగా అందులో రిటైర్డ్ ఐఏఎస్‌లు,



వివిధ వర్సిటీలకు చెందిన ప్రొఫసర్లు కూడా ఉన్నారు. వారిలో బుర్రా వెంకటేశంను ఎంపిక చేసిన ప్రభుత్వం.. నియామక ఆమోదం కోసం ఫైలును రాజ్‌భవన్‌కు పంపించింది. దీంతో శనివారం ఉదయం ఆ ఫైలుపై గవర్నర్ సంతకం చేశారు. దీంతో మరో నాలుగేండ్ల సర్వీస్ ఉన్నప్పటికీ.. ముందుగానే స్వచ్ఛంద పదవీ విరమణ చేయనున్నారు. డిసెంబర్ 2న టీజీపీఎస్సీ ఛైర్మన్‌గా బాధ్యతలు తీసుకోనున్నారు. 2030 వరకు ఆ మిగతా..2లో

## డీప్ ఫేక్‌ను అడ్డుకోవాల్సిందే..

- డీప్ ఫేక్ ల వల్ల విపరిణామాలు
- ఏఐ టెక్నాలజీని చెడు కోసం వినియోగిస్తున్నారు
- సెలెబ్రిటీల పరువు తీయడానికి వాడుకుంటున్నారు
- కొందరిని లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో దాడులు
- మతాల మధ్య చిచ్చు పెట్టడానికి డీప్ ఫేక్‌ల ఉపయోగం
- ఫ్యాక్ట్ చెక్ ట్రైనర్ ఉడుముల సుధాకర్ రెడ్డి
- డేటా సైన్స్ సమిట్‌లో కీలక అంశాలు




హైదరాబాద్, నవంబర్ 30 (వెలుతురు): మారిన టెక్నాలజీతో పాటు మోసాలు కూడా అదే స్థాయిలో పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించుకొని డీప్ ఫేక్ వీడియోలను రూపొందిస్తూ కొందరు ఫేక్ వీడియోలను తయారు చేస్తున్నాయి. అయితే ఇలాంటి వీడియోలను అడ్డుకునే అవసరం వచ్చిందని ప్రముఖ పాత్రికేయుడు, ఫ్యాక్ట్ చెక్ ట్రైనర్ ఉడుముల సుధాకర్ రెడ్డి చెప్పుకొచ్చారు.ప్ ఫేక్‌ల వల్ల మిగతా..2లో



## బీసీ పారిశ్రామిక వేత్తలకు అవార్డులను ప్రధానం చేసిన మంత్రి పొన్నం

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 30: హైదరాబాద్ గచ్చిబౌలిలోని టీ హబ్ లో బీఐ సి సి ఐ అవార్డ్స్ - 2024 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో బిక్కి వార్షిక అవార్డుల్లో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన బీసీ పారిశ్రామిక వేత్తలకు లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డులను మంత్రి ప్రభాకర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ పారిశ్రామిక వేత్తలు. బిక్కి ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణలో చివరి దశకు సమగ్ర కుటుంబ సర్వే

ఇళ్లకు తిరిగి వివరాలు సేకరిస్తున్న ఎన్యుమరేటర్లు ★ వివరాలను రహస్యంగా ఉంచుతున్న అధికారులు

హైదరాబాద్, నవంబర్ 30 (వెలుతురు): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఉపాధి, విద్య, ఆర్థిక, రాజకీయ, కులగణన తుది దశకు చేరుకుంది. ఏ రోజుకు ఆ రోజు ఎన్యుమరేటర్లు ఇళ్లకు తిరిగి వివరాలు సేకరిస్తున్నారు. అనంతరం వాటిని ఆన్‌లైన్లో పొందుపరుస్తున్నారు. అలాగే ఇళ్లలో లేని వారికి ఫోన్ చేసి మరీ వివరాలు సేకరిస్తున్నారు. తెలంగాణ మిగతా..2లో





## ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలం

- ఏఈఈ నిఖేష్ కుమార్ అక్రమాస్తులు రూ.150 కోట్లకు పైనే

హైదరాబాద్, నవంబర్ 30 (వెలుతురు): తెలంగాణ ఏసీబీ వలకు భారీ అవినీతి తిమింగలం చిక్కింది. నీటిపారుదల శాఖ ఏఈఈ నిఖేశ్ కుమార్ నివాసంలో ఏసీబీ ఏకకాలంలో మిగతా..2లో

## 317 జీవోపై ప్రభుత్వం కీలక నిర్ణయం

హైదరాబాద్, నవంబర్ 30 (వెలుతురు): తెలంగాణలో జీవో 317 కారణంగా నష్టపోయిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రేవంత్ సర్కారు త్వరలోనే శుభవార్త చెప్పే అవకాశం ఉంది. ఈ జీవో అమలుతో ఇబ్బందులకు గురైన భార్యాభర్తలు, మ్యూచువల్, అనారోగ్య కారణాలున్న ఉద్యోగుల బదిలీలకు సంబంధించిన ఫైలుపై సీఎం రేవంత్ సంతకం చేసినట్టు సమాచారం. 317 జీవోపై ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఆ సబ్ కమిటీ మ్యూచువల్, హెల్త్ గ్రౌండ్, స్పౌజ్ ట్రాన్స్‌ఫర్లు జరపాలని కొన్ని రోజుల కిందట ప్రాథమికంగా నిర్ణయించింది. దీనికి సంబంధించిన ఫైలును సీఎం రేవంత్ రెడ్డికి పంపగా.. శుక్రవారమే దాన్ని ఆమోదించినట్టు తెలుస్తోంది. అతి త్వరలోనే దీనిపై ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన ఇటీవల సచివాలయంలో ఉపసంఘం సమావేశమైంది. స్థానికత ప్రకారం ఉద్యోగుల కేటాయింపుపై సుదీర్ఘంగా చర్చించింది. న్యాయ వివాదాలకు తావు లేకుండా కేటాయింపు జరగాలని అభిప్రాయపడింది. స్థానికతకు అవరోధంగా ఉన్న క్లాజ్‌లపై మంత్రులు రాజనర్సింహ, శ్రీధర్‌బాబు 3 గంటలకుపైగా న్యాయ నిపుణులతో చర్చించారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల అభిప్రాయాలను వినతుల రూపంలో ప్రత్యక్షంగా, వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులను కేబినెట్ సబ్ కమిటీ స్వీకరించింది. సమస్యల పరిష్కారానికి కేబినెట్ సబ్ కమిటీ వివిధ శాఖల ఉన్నతాధికారులతో పలు మిగతా..2లో

## 317 జీవోపై ప్రభుత్వం కీలక నిర్ణయం

**మొదటిపేజీ తరువాయి..**

దఫాలుగా సమీక్షలు నిర్వహించింది. తుది నివేదిక పత్రాలను రూపొందించింది. ఈ నివేదిక పత్రాలను సీల్డ్ కవర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి దామోదర రాజనర్సింహ ఇటీవల అందజేశారు. అంతకుముందు పలు దఫాలుగా సబ్ కమిటీ భేటీ అయ్యింది. ఆయా సందర్భంగా.. 317 జీవో కారణంగా నష్టపోయిన వారి వివరాలు మాత్రమే గుర్తించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించింది. దీంతో వివిధ శాఖల నుంచి వివరాలు అందాయి. అన్నింటిని పరిశీలించి, ఉప సంఘం నివేదికను తయారు చేసింది. దాన్ని ముఖ్యమంత్రికి సమర్పించింది. అయితే.. సబ్ కమిటీ నివేదికను బయటపెట్టాలని ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలం

**మొదటిపేజీ తరువాయి..**

సోదాలు చేపట్టింది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో శనివారం ఉదయం 6 గంటల నుంచి ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్నారు. నిఖేష్ ఇంటితో పాటు బంధువుల నివాసాల్లో 25 నుంచి 30 చోట్ల సోదాలు జరుగుతున్నాయి. ఏసీబీ ప్రాథమిక సమాచారం ప్రకారం నిఖేష్ కుమార్ ఆస్తుల విలువ రూ.150 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు. అక్రమాస్తుల కేసులో ఏఈఈగా నిఖేష్ కుమార్ కు చెందిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని 25 ప్రదేశాల్లో ఏసీబీ దాడులు చేసింది. తనిఖీలు ఇంకా కొనసాగుతున్నాయి. నిఖేశ్ కుమార్ గతంలో లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఈ కేసులో మే నెలలో జైలు పాలయ్యారు. ఈ కేసు విచారణలో ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నట్లు గుర్తించిన ఏసీబీ దాడులు చేపట్టింది. ఏసీబీ వెలికితీసిన ఆస్తులలో ముఖ్యంగా రియల్ ఎస్టేట్ ఆస్తులు ఉన్నట్లు తెలుస్తోంది. నిఖేష్ కుమార్‌ను ఈ ఏడాది మేలో ఒక ప్రత్యేక కేసులో ఏసీబీ అరెస్టు చేసింది. రంగారెడ్డి జిల్లా మణికొండలో బొమ్మ ఉపేంద్రనాథ్ రెడ్డి అనే ఫిర్యాదుదారుడి నుంచి ఏఈఈ నిఖేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. భన్సీ లాల్, అసిస్టెంట్ ఇంజనీర్ కె. కార్తీక్ , సర్వేయర్ వి. గణేష్ సర్వేయర్ తో కలిసి రూ. 1,00,000 లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. మణికొండలోని నెక్నాంపూర్‌లో ఓ నిర్మాణ ప్రాజెక్టు కోసం ఎన్ఓసీ ఇచ్చేందుకు, ఫార్వార్డ్ చేయడానికి అధికారులు రూ. 2,50,000 లంచం డిమాండ్ చేశారు. ఇందులో అప్పటికే రూ.1,50,000 అడ్వాన్స్‌గా చెల్లించగా, మిగిలిన రూ.1,00,000 అందజేస్తున్న సమయంలో ఏసీబీ దాడి చేసింది. సర్వేయర్ గణేష్ సర్వే చేయడానికి రూ. 40,000 డిమాండ్ చేసి లంచం తీసుకున్నాడు. ఈ కేసులో దర్యాప్తు చేపట్టిన ఏసీబీ...నిఖేష్ కుమార్ ఆస్తులపై ఆరా తీసింది. నిఖేష్ కుమార్ నివాసం, అతడి సన్నిహితుల ఇళ్లపై నిఘా పెట్టి శనివారం ఉదయం 6 గంటల నుంచి హైదరాబాద్ తో పాటు తెలుగు రాష్ట్రాల్లోని 30 వరకు చోట్ల ఏసీబీ సోదాలు చేపట్టింది. ఏసీబీ సోదాల్లో భారీగా వ్యవసాయ భూములు, భవనాలు, భారీగా బంగారం, ఫామ్ హౌస్ ఇతర ఆస్తులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అక్రమాస్తులకు సంబంధించిన డాక్యుమెంట్స్, ఎలక్ట్రానిక్ పరికరాలను సీజ్ చేశారు. ఏసీబీ గుర్తించిన అక్రమాస్తుల విలువ రూ.100 -రూ.150 కోట్లు, అంతకంటే ఎక్కువ ఉండే అవకాశం ఉందని ఏసీబీ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. గండిపేట బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిఖేష్ కుమార్ అనుమతులు ఇచ్చినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. గండిపేట, హిమాయత్ సాగర్, నార్సింగి, రాజేంద్రనగర్, మణికొండ పరిధిలో నిఖేష్ భారీగా అక్రమాలకు పాల్పడినట్లు గుర్తించారు. ఆయన పేరిట మూడు ఇళ్లు, రూ.80 కోట్ల ఫామ్ హౌస్‌లు ఉన్నట్లు అధికారులు అంచనా వేశారు. రూ.లక్ష లంచం తీసుకుంటూ పట్టుబడిన నిఖేష్ ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్నారు. ఈ కేసులో సస్పెండ్ అయిన నిఖేష్ ప్రస్తుతం ఇంటి వద్దే ఉన్నా... ఆయనపై వరుసగా ఫిర్యాదులు రావడంతో ఏసీబీ దాడులు చేపట్టింది.

## తెలంగాణలో చివరి దశకు సమగ్ర కుటుంబ సర్వే

**మొదటిపేజీ తరువాయి..**

ప్రభుత్వం నిబంధన ప్రకారం సర్వే చేస్తున్నారు. గ్రామాల్లో ఉండి నగరంలో సెటిల్ అయిన వారు సైతం ఇక్కడే తమ వివరాలను ఇస్తున్నారు. అందుకు సంబంధించిన ధ్రువ పత్రాలను అందిస్తున్నారు. మ్మడి మెదక్ జిల్లాలో ఐదు పట్టణాలు, 26 గ్రామీణ మండలాలు ఉన్నాయి. ఈ కుటుంబాల వివరాలను సర్వే చేసేందుకు బ్లాకులుగా విభజించారు. ఒక్కో ఎన్యుమరేటర్‌కు 150 నుంచి 175 వరకు కుటుంబాలను కేటాయించి వివరాలు సేకరించే పనిని ఇచ్చారు. కేటాయించిన ప్రకారం ఎన్యుమరేటర్లు వివరాల సేకరించారు. నవంబర్? 6న సర్వే ప్రారంభం కాగా 8వ తేదీ వరకు కుటుంబాలను గుర్తించి గృహాలకు స్టిక్కర్లు అంటించారు. అనంతరం ఇంటింటి సర్వే చేపట్టారు. ఓ వైపు సర్వే కొనసాగుతుండగానే మరో వైపు సేకరించిన సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో డేటా ఎంట్రీ చేసే పనిని ఆపరేటర్లు మొదలు పెట్టారు.ప్యూటర్లు ఎక్కువగా ఉన్న ఇతర కార్యాలయాలు, పాఠశాలల్లోనూ సర్వే డేటా నమోదు ప్రక్రియ చేస్తున్నారు. డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తగా నమోదు చేయాలని అధికారులు సూచనలు చేస్తున్నారు. ఎంపీడీవోలు, తహసీల్దార్లతో పాటు ఇతర అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారు. సర్వే వివరాలు బయటకు వెళ్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టారు. వివరాలు బయటకి వెళ్లకుండా రహస్యంగా ఉంచుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వేకు సంబంధించిన వివరాల నమోదు 70% పైగా పూర్తి అయింది. మరో 3 రోజుల్లో సర్వే ఎంట్రీ పూర్తి చేయనున్నారు.

## ప్రాణాంతక వైరస్‌లు స్వైరవిహారం

**మొదటిపేజీ తరువాయి..**

విభాగంలో 30–40 మంది పిల్లలు వస్తున్నారు. సోమ, మంగళ, బుధ వారాల్లో ఈ సంఖ్య 60కి పెరుగుతోంది. వీరిలో కొంతమందికి హెచ్‌ఎఫ్‌ఎన్‌సీ ), వెంటిలేటర్ చికిత్స అవసరమవుతోందని తెలిపారు. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వైద్యులు వెల్లడించారు. న్యూమోనియా ప్రధానంగా బ్యాక్టీరియా, వైరస్‌లు, శిలీంద్రాల ద్వారా వస్తుందని వైద్యులు పేర్కొన్నారు. రెస్పిరేటరీ సిన్సిటియర్ వైరస్, స్ట్రెప్టోకోకస్, ఇన్‌ఫ్లూయింజా వైరస్ వంటి సంక్రమణల కారణంగా 0–5 ఏళ్ల పిల్లలు, 65 ఏళ్లు పైబడి వృద్ధులు ఎక్కువగా ప్రభావితమవుతున్నారు. 6 నెలల చిన్నారులకు తల్లిపాలు తప్పనిసరిగా ఇవ్వాలి. ఇది న్యూమోనియా వంటి ఇన్‌ఫెక్షన్లను నివారించడంలో కీలకంగా పనిచేస్తుంది. లక్షణాలు: తీవ్ర జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, శరీరం నీలం రంగులోకి మారడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. చలి గాలుల బారిన పడకుండా ఉండేందుకు ఉన్ని దుస్తులు ధరించాలి. వేడి ఆహారం, గోరువెచ్చని నీరు తీసుకోవాలి. చలి కాలంలో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, వైద్యుల సూచనలు పాటించడం కీలకం. తగిన జాగ్రత్తలు తీసుకుంటే, అనారోగ్య సమస్యలను సమర్థవంతంగా నివారించవచ్చు.

### రుణమాఫీపై చర్చకు
## కేసీఆర్, మోడీ సిద్ధమా?

**మొదటిపేజీ తరువాయి..**

కేవలం సాగునీటి ప్రాజెక్టుల కోసం లక్షా ఎనభైమూడు వేల కోట్లు ఖర్చు పెట్టాడన్నారు. కాళేశ్వరానికే లక్షా రెండువేల కోట్లు ఖర్చు చేశారన్నారు. అన్ని కోట్లు ఖర్చు చేసిన ప్రాజెక్టులు కుప్పకూలిపోయి చుక్కనీరు లిఫ్ట్ చేయకపోయినా కాంగ్రెస్ హయాంలో కట్టిన మంజీర, కోయిలసాగర్, శ్రీరాంసాగర్, ఎల్లంపల్లిలాంటి ప్రాజెక్టుల ద్వారా నీళ్లు ఇచ్చి ఈ సంవత్సరం లేకపోయినా 1 కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండించామని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరవాత ఈ స్థాయిలో ఎవరూ పండించలేదని చెప్పారు. పాలమూరును అభివృద్ధి చేస్తుంటే కేసీఆర్ కుటుంబం అడ్డుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టులు కట్టాలన్నా, కంపెనీలు తీసుకురావాలన్నా వాళ్లు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. లగచర్లలో చిచ్చు పెట్టింది వాళ్లే అని చెప్పారు. బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మవద్దని లగచర్ల రైతులకు సూచించారు. నమ్మితే నష్టపోయేది మనమే అని చెప్పారు. కుట్రలను కుతంత్రాలను తిప్పికొట్టాలని అన్నారు. అధికారుల మీద దాడులు చేయాల్సి వస్తే శ్రీశైలం, సాగర్ కట్టేవాళ్లా? అని ప్రశ్నించారు.విపక్షాల ఉచ్చులో పడొద్దని, కుటుంబాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. కేసీఆర్, కేటీఆర్ పరిశ్రమలు అడ్డుకుని ఫాంహౌస్‌కు పోతారని, రైతు కష్టం నాకు తెలియదా? అని ఎమోషనల్ అయ్యారు. కొడంగల్‌లో పారిశ్రామిక పార్కులు నిర్మించి ఉద్యోగాలు తేవాలని అనుకున్నానని కానీ, లగచర్లలో గొడవ చేసి మంట పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మాయమాటలు నమ్మి గిరిజనులు జైళ్లకు పోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ఉన్నప్పుడు మన జిల్లాలకు ఇంతమంది మంత్రులు ఎప్పుడైనా వచ్చారా అని ప్రశ్నించారు. కేసీఆర్ ను ఎప్పుడైనా అన్నా అని పిలిచారా.. ఆయన ఎక్కడ ఉన్నాడో ఎవ్వరికీ తెలియదని అన్నారు. లగచర్ల రైతులకు కావాలంటే ఎకరానికి రూ.20లక్షలు కూడా ఇస్తామని కంపెనీలు వస్తే ఉపాధి వస్తుందని చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పాలమూరు అల్లుడని, మన ఆడబిడ్డనే ఆయన పెళ్లి చేసుకున్నారని అన్నారు. మహబూబ్ నగర్ కు ఏడాదికి రూ. 20 వేల కోట్లు ఇవ్వాలని మంత్రివర్గాన్ని సభా వేదికగా కోరారు. మహబూబ్ నగర్ వలస జీవితాలు బాగుపడాలంటే, ఏడాదికి రూ. 20 వేల కోట్లు ఇవ్వాలని కోరారు. 70 ఏండ్లు తమకు అన్యాయం జరిగిందని చెప్పారు. "నవంబర్ 29కి ఎంతో ప్రత్యేకత ఉంది," అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. "ఏడాది క్రితం ప్రజలు నిరంకుశ ప్రభుత్వాన్ని గద్దె దించి ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చారు. పాలమూరు జిల్లాలో కృష్ణమ్మ నది పారుతున్నా, ఇక్కడి ప్రజల కష్టాలు మాత్రం తీరలేదు. ఉపాధి కోసం ఎన్నో కుటుంబాలు ముంబై, హైదరాబాద్‌లకు వలస వెళ్ళాయి. బూర్గుల రామకృష్ణారావు తర్వాత ఇన్నాళ్లకు పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయ్యాడు," అని అన్నారు. గత ప్రభుత్వాలు రైతుల రుణమాఫీని పూర్తిగా అమలు చేశాయా? అన్న ప్రశ్నను రేవంత్ రెడ్డి లేవనెత్తారు. "వరిని వేస్తే ఉరి వేసుకున్నట్లే" అని గత ముఖ్యమంత్రి చెప్పారని గుర్తు చేస్తూ, ప్రస్తుతం ప్రభుత్వం మాత్రం వరి రైతులకు రూ.500 బోనస్ ఇచ్చి పండుగ తెచ్చిందని చెప్పారు. "గత ప్రభుత్వం రూ.1.02 లక్షల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టినా, అది మూడు సంవత్సరాలు కూడా నిలవలేదు. కానీ, ఈ ఏడాది రాష్ట్రంలో 1.50 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండించాం," అని అన్నారు.

## డీప్ ఫేక్‌ను అడ్డుకోవాల్సిందే..

**మొదటిపేజీ తరువాయి..**

విపరిణామాలు చోటు చేసుకుంటున్నాయని, మంచి కోసం ఉపయోగించాల్సిన ఏఐ టెక్నాలజీలను చెడు కోసం వినియోగిస్తున్నారని ప్రముఖ పాత్రికేయుడు, ఫ్యాక్ట్ చెక్ ట్రైనర్ ఉడుముల సుధాకర్ రెడ్డి హైదరాబాద్ లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లో డేటా సైన్స్ సమిట్ కార్యక్రమంలో మాట్లాడారు. ఐపీఎస్ అధికారులు, ప్రొఫెసర్లు, ఏఐ నిపుణులు నవంబర్ 29న నిర్వహించిన కార్యక్రమానికి హాజరయ్యారు. ఎన్నికల సమయంలో ప్రత్యర్థులను దెబ్బతీయడం కోసం డీప్ ఫేక్ లను ఉపయోగిస్తూ ఉన్నారని, ఏఐ ద్వారా ముఖాలను మార్చడం, సెలెబ్రిటీల వాయిస్ తో ఇతర వ్యాఖ్యలు చేసేలా ఏఐ ద్వారా సృష్టించడం జరుగుతూ ఉన్నాయన్నారు సుధాకర్ ఉడుముల. సినీ నటుల దగ్గర నుంచి రాజకీయ నాయకులు, ప్రముఖ వ్యాపారులు, ఎవరినైనా సరే ఈ డీప్ ఫేక్‌ల ద్వారా ఫేక్ వార్తలను సృష్టించడం వీలవుతుంది. ఒకప్పుడు డీప్ ఫేక్ లను గుర్తించడం కాస్త సులువుగా ఉండేది.. కానీ అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ, సాఫ్ట్ వేర్ కారణంగా ఏది డీప్ ఫేక్, ఏది ఒరిజినల్ అని కనుగొనడం కష్టంగా మారిపోతోంది. ఏఐని మంచి కోసం ఉపయోగించకుండా చెడు కోసం ఉపయోగిస్తూ ఉండడమే ఈ పరిణామాలకు కారణమవుతోందన్నారు. సెలెబ్రిటీల పరువు తీయడానికి, కొందరిని లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో దాడులు చేయడానికి, మతాల మధ్య చిచ్చు పెట్టడానికి ఈ డీప్ ఫేక్ లను ఉపయోగిస్తూ ఉన్నారు. డేటా సైన్స్ సమ్మిట్‌ను బ్రిటిష్ డిప్యూటీ కమిషనర్ గారెత్ ఓవెన్ ప్రారంభించారు. కీనోట్ స్పీకర్ గా లారా బాల్డ్విన్, దక్షిణాసియా సైబర్ లీడ్, బ్రిటిష్ హై కమిషన్ వ్యవహరించారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ మదన్ పిల్లుట్ల ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డీప్ ఫేక్ వీడియోలు సోషల్ మీడియా నుండి మెయిన్ స్ట్రీమ్ మీడియాలోకి వచ్చేయడం కూడా ఆందోళన కలిగిస్తోంది. దీనిపై ప్రముఖ సోషల్‌మీడియా సంస్థలు ఫేస్ బుక్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ కూడా చర్యలకు ఉపక్రమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సోషల్ మీడియా సైట్స్ 'ఇన్ బిల్ట్ డీప్ ఫేక్ డిటెక్షన్ అల్గారిథమ్' ను తీసుకుని వస్తే వీటిని కట్టడి చేయడం సులభం అవుతుంది. సోషల్ మీడియా ద్వారా ఈ డీప్ ఫేక్ వీడియోలు ఎక్కువగా వ్యాపిస్తున్నాయి.

కాబట్టి బాధ్యత తీసుకోవాల్సింది కూడా సోషల్ మీడియా ప్లాట్ ఫామ్‌లదే. ఏఐ ని రెగ్యులేట్, ఎడ్యుకేట్, డిటెక్ట్ విషయంలో సమిష్టి కృషి అవసరం. భారతదేశంలో తప్పుడు సమాచార వ్యాప్తిని అడ్డుకోవడం కోసం ఫ్యాక్ట్ చెకర్లు మిస్ ఇన్ఫర్మేషన్ కాంబాట్ అలయెన్స్ ను స్థాపించారు. ఇందులో భాగంగా డీప్ ఫేక్ అనాలసిస్ యూనిట్ ను కూడా తీసుకొచ్చారు. ఎవరికైనా డీప్ ఫేక్ మీద అనుమానాలు ఉంటే ఈ యూనిట్ కు వాట్సాప్ ద్వారా సమాచారం అందించవచ్చు. భారత్ లో ఫ్యాక్ట్ చెకింగ్ కు సరైన తోడ్పాటును అందించడం లేదు. మీడియా లిటరసీలో భాగంగా డీప్ ఫేక్ అంటే ఏమిటి, అవి ఎలాంటి ప్రమాదాలకు కారణమవుతాయి లాంటి వివరాలను అందించే కార్యక్రమాలను ప్రభుత్వాలు చొరవ తీసుకుని ఏర్పాటు చేయాల్సిన అవసరం కూడా ఉంది. లావోస్, కంబోడియా లాంటి దేశాల్లో కూర్చొని భారతదేశంలోని పిల్లలు కిడ్నాప్ అయ్యారు, డ్రగ్స్ కేసుల్లో ఇరుక్కున్నారు అంటూ బెదిరింపులకు దిగుతున్నారు. సైబర్ నేరగాళ్లు డీప్ ఫేక్ ఆడియో, వీడియోలను వాడుతూ మోసాలకు తెగబడుతూ ఉన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించడం చాలా ముఖ్యం.

డీప్ ఫేక్ లు ఎన్నో మోసాల్లో భాగమయ్యాయి, మీడియాలోకి చొచ్చుకొస్తున్నాయి. ఎన్నికల ఫలితాలను మార్చే ప్రమాదం కూడా ఉంది. డీప్ ఫేక్ లను వాడి అసభ్యకరమైన వీడియోలను కూడా సృష్టిస్తున్నారు. ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీ ద్వారా మన వీడియోలను ఎవరైనా డీప్ ఫేక్ చేశారా అని కూడా తెలుసుకోవాల్సిన దౌర్భాగ్యం మనకు వచ్చింది. ముఖ్యంగా మహిళలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. చాలా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. డీప్ ఫేకింగ్ రాబోయే రోజుల్లో ఇది మరింత తీవ్రమవుతుంది. ఆర్థికంగా కూడా చాలా ఎంతో మందికి ఇబ్బందులు ఎదురవుతాయి. డీప్ ఫేక్ కారణంగా అటు మంచి, ఇటు చెడు.. రెండూ ఉన్నాయి. రజనీకాంత్ హీరోగా నటించిన వేట్టయాన్ సినిమాలో మలేషియా వాసుదేవన్ పాడినట్లుగా ఏఐ ద్వారా సృష్టించారు. ఇది వాసుదేవన్ కుటుంబం అంగీకారంతో జరిగింది.

కానీ అన్ని సందర్భాల్లో ఇలాగే ఉండదు. కొందరు దురుద్దేశపూరితంగా కూడా వ్యవహరించే అవకాశం ఉంది. మంచి ఉద్దేశ్యంతో చేస్తే ఎలాంటి తప్పు లేదని గుర్తుంచుకోవాలి. ఎంటర్టైన్మెంట్ ఇండస్ట్రీలో ఏఐ ద్వారా ఎన్నో సంచలనాలు సృష్టించవచ్చు.ఏఐను ఉపయోగించడంలో ప్రవర్తనా నియమావళి చాలా ముఖ్యం.

ఏఐ మేకర్స్ కూడా ఇన్ బిల్ట్ డిటెక్షన్ ను తీసుకుని రావాలి. మీడియాకు చెందిన వారికి కూడా వీటిపై సరైన అవగాహన కల్పించాలి. డీప్ ఫేక్ విజువల్స్ ఉండే లోపాలను ప్రతి ఒక్కరూ గుర్తించేలా అవగాహన తీసుకుని రావాలి. హైవ్, హియా వంటి డీప్ ఫేక్ టూల్స్ గురించి తెలియజేయాల్సి ఉంటుంది. సోషల్ మీడియా దిగ్గజాలు, ప్రభుత్వాలు, ఫ్యాక్ట్ చెకర్స్ కలిసి పోరాటం చేస్తేనే డీప్ ఫేక్ తో సమస్యలను అడ్డుకోడానికి వీలవుతుంది.

### తమిళనాడును వణికిస్తోన్న
## ఫెంగల్ తుఫాన్

**మొదటిపేజీ తరువాయి..**

కుండపోత వర్షాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తోంది ఫెంగల్. భారీ వర్షాలతో అతలాకుతలం అవుతుంది చెన్నై. ఈ తుఫానుపై అధికారులతో సీఎం స్టాలిన్ సమీక్ష నిర్వహించారు. తుఫాను కారణంగా సహాయక చర్యలపై సీంఎ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. చెన్నై సహా ఆరు జిల్లాల్లో తుఫాన్ తీవ్ర ప్రభావం ఎక్కువగా ఉంది. ఈ రాత్రికి చెన్నైలో కుండపోత వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి సీఎం స్టాలిన్ సూచించారు. లోతట్టుప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని సీఎం తెలిపారు. ఇప్పటికే తమిళనాడులో ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురుస్తోంది.భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. చెంగల్‌పట్టు, మహాబలిపురం, కడలూరులో వర్షం బీభత్సం సృష్టిస్తోంది. తుఫాన్ భయంతో ఫ్లై ఓవర్లపై కార్ల పార్కింగ్, సబ్‌వేలను మూసివేశారు. దీంతో జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. తుఫాన్ ప్రభావంతో సముద్రంలో అలలు ఎగిసిపడుతున్నాయి. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని ఐఎండీ హెచ్చరిక జారీ చేసింది. అలాగే చెన్నై విమానాశ్రయం నుంచి విమాన సర్వీసులను సైతం నిలిపివేశారు. ఈ నేపథ్యంలో 9 జిల్లాల పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు. రేపు ఆదివారం సాధారణంగా సెలవు. 9 జిల్లాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించిన అక్కడ ప్రభుత్వం.. పరిస్థితి అలాగే ఉంటే సోమవారం కూడా సెలవు ప్రకటించే అవకాశం ఉంది. చెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్‌పట్టు, మైలాడుతురై, కడలూరు, విల్లుపురం, కళ్లకురిచ్చి, రాణిపేటైలో నిరంతర వర్షాల కారణంగా పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు. అలాగే తంజావూరు జిల్లాలో కుంభకోణం, తిరువిడైమరుదూర్ తాలూకాలలో కురుస్తున్న వర్షాల కారణంగా పాఠశాలలకు మాత్రమే సెలవు ప్రకటించారు. అయితే తుఫాను కారణంగా పాఠశాల, కళాశాలలకు మరిన్ని సెలవులు ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. దీనిపై ఆ రాష్ట్ర విద్యాశాఖ అధికారులతో చర్చలు జరుపుతోంది. అలాగే చెన్నై విమానాశ్రయం నుంచి వెళ్లే విమాన సర్వీసులను సైతం రద్దు చేశారు. నైరుతి బంగాళా ఖాతంలో తుఫాను "ఫెంజాల్" గత 6 గంటల్లో గంటకు 07 కి.మీ వేగంతో ఉత్తర–వాయువ్య దిశగా కదులుతోంది. ఇది ఉత్తర తమిళనాడు–పుదుచ్చేరి తీరాన్ని కారైకాల్, పుదుచ్చేరి సమీపంలోని మహాబలిపురం మధ్య దాటే అవకాశం ఉందని, నవంబర్ 30 మధ్యాహ్నం సమయంలో గంటకు 70–80 కి.మీ నుండి 90 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని, దాదాపు పశ్చిమ వాయువ్య దిశలో కదులుతుందని వాతావరణ శాఖ తెలిపింది. తుఫాను తీరం దాటే సమయంలో భారీ వర్షాలు, ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అత్యవసర పనులకు మినహా ఇతర పనుల నిమిత్తం బయటకు వెళ్లకుండా సురక్షితంగా ఇళ్లలోనే ఉండాలని అధికారులు సూచించారు. అలాగే, చెన్నై, తిరువళ్లూరు, చెంగల్‌పట్టు, కాంచీ పురం, విల్లుపురం, కళ్లకురిచ్చి, కడలూరు జిల్లాలు, రాణిపేట్, తిరువణ్ణామలై, వేలూరు, పెరంబలూరు, అరియలూరు, తంజావూరు, తిరువారూర్, మైలాడుతురై, నాగపట్నం జిల్లాలు, హేకరాయ్‌లో కొన్ని చోట్ల భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. అలాగే తిరుపత్తూరు, కృష్ణగిరి, ధర్మపురి, సేలం, నామక్కల్, తిరుచిరాపల్లి, కరూర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

## పులి సంచారంతో వణికిపోతున్న ప్రజలు

**మొదటిపేజీ తరువాయి..**

ఆంక్షలు విధించారు. ఈజ్గాం, నజ్రూల్ నగర్, సీతానగర్, అనుకోడా, గన్నారం, కడంబా, ఆరెగూడ, బాబూనగర్, చింతగూడ గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. ఆయా గ్రామాల ప్రజలు పంట చేలకు, అటవీ ప్రాంతాలకు వెళ్లకుండా 144 సెక్షన్ విధించారు. దాడి చేసిన చోటుకే పులి మళ్లీ వచ్చే అవకాశం ఉందని, అటువైపు ఎవ్వరూ వెళ్లొద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. జిల్లాలోని అటవీ ప్రాంత గ్రామాల్లో సంచరిస్తున్న పులులు ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నాయి. నిత్యం ఎక్కడో చోట పశువుల మందలపై పంజా విసురుతూ దడ పుట్టిస్తున్నాయి. నాలుగేళ్ల క్రితం దహెగాం మండలం దిగడ గ్రామానికి చెందిన విగ్నేశ్‌ను, పెంచికల్‌పేట్ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన పసుల నిర్మలను, గతేడాది వాంకిడి మండ లం ఖానాపూర్‌కు చెందిన రైతు సిడాం భీము ను పొట్టనబెట్టుకోగా, ఆ ఘటనలు మరవకముందే శు క్రవారం ఓ పులి మరో మహిళను బలి తీసుకున్నది. కాగజ్‌నగర్ మండలం గన్నారం గ్రామానికి చెందిన మోర్లె లక్ష్మి (22) .. శుక్రవారం మరో 20 మంది కూలీలతో కలిసి సమీపంలోని చేనులో పత్తి ఏరేందుకు వెళ్లింది. ఉదయం 8.30 గంటల ప్రాంతంలో అందరూ పనిలో నిమగ్నం కాగా.. పెద్ద పులి ఒక్కసారిగా మోర్లె లక్ష్మిపై దాడి చేసింది. కూలీలు కేకలు వేయడంతో అది అక్కడి నుంచి వెళ్లిపోయింది. లక్ష్మిని వెంటనే పట్టణంలోని ప్రైవేట్ దవాఖానకు తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. జిల్లాలో పులుల దాడుల్లో ఇప్పటి వరకు నలుగురు మృతి చెందారు. 2020 నవంబర్ 11న దహెగాం మండలం దిగడ గ్రామానికి చెందిన విగ్నేష్ చేపల వేటకు వెళ్లగా, పులి దాడి చేయడంతో మృతి చెందాడు. 2020 నవంబర్ 29న పెంచికల్‌పేట్ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన పసుల నిర్మల (15) పత్తి ఏరుతుండగా, పెద్ద పులి దాడిచేసి చంపేసింది. అలాగే 2023 నవంబర్ 16న వాంకిడి మండలం ఖానాపూర్‌కు చెందిన రైతు సిడాం భీము తన చేనులో పత్తి ఏరుతుండగా పులి పంజా విసరడంతో మృత్యువాత పడ్డాడు. తాజాగా.. శుక్రవారం గన్నారంలో పత్తి ఏరుతున్న మహిళపై పులి దాడి చేసి చంపడం స్థానికంగా కలకలం రేపుతున్నది.

## టీజీపీఎస్సీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం

**మొదటిపేజీ తరువాయి..**

పదవిలో కొనసాగనున్నారు. కాగా, 1995 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన బుర్రా వెంకటేశం ఆ ఏడాది యూపీఎస్సీ ఫలితాల్లో జాతీయ స్థాయిలో 15వ ర్యాంకు, ఉమ్మడి ఏపీలో మొదటి ర్యాంకు సాధించాడు. వివిధ జిల్లాలో అడిషనల్ కలెక్టర్‌గా, కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పేద కుటుంబంలో పుట్టి.. తన ఏడవ ఏటనే తండ్రిని కోల్పోయారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, ట్యూషన్లు చెబుతూ ఎంతో కష్టపడి సివిల్స్ సాధించారు. 2019లో 'సెల్ఫ్ ఆఫ్ సక్సెస్' పేరుతో ఆయన ఇంగ్లిష్‌లో ఓ పుస్తకాన్ని రచించారు.

## మహా సస్పెన్స్ కంటిన్యూ..

**మొదటిపేజీ తరువాయి..**

కాని కొత్త ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం తేదీ మాత్రం ఖరారయ్యింది. డిసెంబర్ 5వ తేదీన మహారాష్ట్ర కొత్త కేబినెట్ ప్రమాణం చేస్తుంది. ముంబై ఆజాద్ మైదాన్ వేదికగా ముఖ్యమంత్రితో పాటు కొత్త మంత్రులు ప్రమాణం చేస్తారంటూ ప్రకటన విడుదలైంది.. డిసెంబర్ 3వ తేదీన బీజేపీ శాసనసభా పక్ష సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో సీఎం ఎంపిక జరుగుతుంది. అయితే ఫడ్నవీస్‌కే సీఎం పదవి దక్కుతుందా ? లేక అనూహ్యంగా కొత్త నేతకు బీజేపీ అవ కాశం ఇస్తుందా ? ఈవిషయంపై క్లారిటీ రావడం లేదు. ఈ తరుణంలో కొత్త పేరు తెరపైకి రావడం, ఆ వ్యక్తి స్వయంగా స్పందించడం హాట్ టాపిక్ గా మారింది. దేవేంద్ర ఫడ్నవీస్‌కు బదులుగా భారతీయ జనతా పార్టీ (బిజెపి) అగ్ర నాయకత్వం మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా కేంద్ర పౌర విమానయాన, సహకార శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహోల్‌ను నియమిస్తారని సోషల్ మీడియాలో ఊహాగా నాలు వ్యాపించాయి. దీనిపై వెంటనే.. మురళీధర్ మోహోల్ స్పందించారు.. (ట్విట్టర్)లో పోస్ట్ చేసిన పూణె ఎంపీ ఈ ఊహాగానాలు నిరాధారమైనవి.. కల్పితమంటూ కొట్టిపారే శారు. "సోషల్ మీడియాలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి నా పేరు ప్రకటనపై ఊహాగానాలు నిరాధారమైనవి.. కల్పితం. బిజెపి నేత, మా నాయకుడు దేవేంద్ర ఫడ్నవిస్ నాయకత్వంలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోరాడింది. మహారాష్ట్ర ప్రజలు కూడా చారిత్రాత్మకమైన తీర్పును ఇచ్చారు.." అంటూ పేర్కొన్నారు..'బీజేపీలో సోషల్ మీడియా ఊహాగానాల ద్వారా కాకుండా పార్లమెంటరీ బోర్డు ఏకగ్రీవంగా నిర్ణయాలు తీసుకుంటుంది! ఒకసారి పార్లమెంటరీ బోర్డు నిర్ణయం తీసుకుంటే, పార్టీ నిర్ణయమే మాకు సుప్రీం. అందుకే సోషల్ మీడియాలో నా పేరుపై ఊహాగానాలు అర్థరహితం." అంటూ మురళీధర్ మోహోల్ క్లారిటీ ఇచ్చారు. కాగా.. ఇటీవల జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో 288 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మహాయుతి కూటమి 230 స్థానాల్లో భారీ ఆధిక్యం సాధించింది. బీజేపీ 132 సీట్లు గెలుచుకోగా, దాని మిత్ర పక్షాలు ఏక్నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన 57 సీట్లు, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ 41 సీట్లు గెలుచుకున్నాయి. మహా వికాస్ అఘాడి కూటమి ఘోరమైన పరాజయాన్ని చవిచూసింది.. శివసేన 20 సీట్లు, కాంగ్రెస్ 16, శరద్ పవార్ వర్గం) 10 సీట్లు మాత్రమే గెలుచుకున్నాయి. చారిత్రా త్మకమైన ఫలితాన్ని పొందినప్పటికీ, ఓట్ల లెక్కింపు ముగిసిన ఏడు రోజుల తర్వాత మహాయుతి కూటమి ముఖ్యమంత్రిపై నిర్ణయం తీసుకోలేదు. ఏక్‌నాథ్ షిండేను నియమించేందుకు బీజేపీ విముఖత చూపడంతో ఆయన అసంతృప్తితో ఉన్నారని ఊహాగానాలు వ్యక్తమవు తున్నారు. వినోద్ తావ్డే, రాధాకృష్ణ విఖే–పాటిల్ వంటి ప్రత్యామ్నాయ పేర్లను కూడా పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

## అంతరిక్ష రంగంలోనూ స్టార్టప్‌లదే జోరు

**మొదటిపేజీ తరువాయి..**

కీలక పాత్ర పోషిస్తాయని ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ అన్నారు. వారి సహకారంతో గ్లోబల్ మార్కెట్‌లో దేశం మరింత వాటాను పొందగలదని ఆయన అభిప్రాయపడ్డారు. గ్లోబల్ మార్కెట్‌లో మరింత వాటాను కైవసం చేసుకునేందుకు భారత్ తన అంతరిక్ష కార్యకలాపాలను పెంచుకోవాలని చూస్తోంది. శుక్రవారం(నవంబర్ 29) కేరళ స్టార్టప్ మిషన్ నిర్వహించిన దేశ ఫ్లాగ్‌షిప్ స్టార్టప్ ఫెస్టివల్ హడిల్ గ్లోబల్ 2024లో 'ఇస్రో విజన్ భారత స్పేస్ టెక్ కంపెనీల పెరుగుదల' అనే అంశంపై ఆయన కీలక ఉపన్యాసం చేశారు. తిరువనంతపురంలో కేరళ స్టార్టప్ మిషన్ కార్యక్రమం 'హడిల్ గ్లోబల్ 2024'లో 'ఇస్రో విజన్ భారతదేశంలో అంతరిక్ష సాంకేతిక సంస్థల పెరుగుదల'పై ఎస్ సోమనాథ్ మాట్లాడుతూ, అంతరిక్ష శక్తిగా గుర్తించబడినప్పటికీ, ప్రపంచ వ్యాపారంలో భారతదేశం వాటా కేవలం రెండు మాత్రమే. శాతం అంటే 386 బిలియన్ %ఖూ% డాలర్లు. 2030 నాటికి 500 బిలియన్ డాలర్లకు, 2047 నాటికి 1,500 బిలియన్ డాలర్లకు పెంచాలని భారత్ యోచిస్తోందన్నారు. ప్రైవేట్ రంగానికి వాణిజ్య కార్యకలాపాలకు ఉన్న అవకాశాలను సూచిస్తూ, భారతదేశంలో కేవలం 15 కార్యాచరణ అంతరిక్ష ఉపగ్రహాలు మాత్రమే ఉన్నాయని, ఇది చాలా తక్కువ అని సోమనాథ్ అన్నారు. అంతరిక్ష సాంకేతికతలో భారత్‌కు ఉన్న నైపుణ్యం, పెరుగుతున్న ఉపగ్రహాల తయారీ కంపెనీల దృష్ట్యా కనీసం 500 ఉపగ్రహాలను అంతరిక్షంలో ఉంచగల సామర్థ్యం మన దేశానికి ఉందని సోమనాథ్ తెలిపారు. "ప్రస్తుత మార్కెట్‌లో అనేక ప్రైవేట్ సంస్థలు అభివృద్ధి చెందుతున్నాయి. ఇవి ఉపగ్రహాలను తయారు చేసి వాటిని కక్ష్యలో ఉంచగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ప్రైవేట్ 'లాంచ్‌ప్యాడ్‌లు' కూడా నిర్మిస్తున్నాయి. 2014లో అంతరిక్ష సంబంధిత స్టార్టప్‌లు ఒక్కటే ఉండగా, 2024 నాటికి ఈ సంఖ్య 250కి పైగా పెరిగింది. 2023లోనే స్పేస్ స్టార్టప్ విభాగంలో రూ.1,000 కోట్ల పెట్టుబడులు వచ్చాయని సోమనాథ్ తెలిపారు. పెద్ద కంపెనీలు ఇప్పుడు అంతరిక్ష రంగానికి చురుకుగా సహకరిస్తున్నాయని సోమనాథ్ KSUM విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.భారతదేశం అంతరిక్షంలో తన కార్యకలాపాలను ఇంటర్–ప్లానెటరీ అన్వేషణకు విస్తరించడంతో, భారతదేశం మానవ అంతరిక్ష యాత్ర కార్యక్రమం గగన్‌యాన్ , భారత అంతరిక్ష కేంద్రం వంటి భవిష్యత్ ప్రాజెక్టులు కూడా ISRO, ప్రైవేట్–



రంగం మధ్య సహకార ప్రయత్నాలుగా ఉంటాయని సోమనాథ్ తెలిపారు. చిన్న ఉపగ్రహాలు, జియోస్పేషియల్ సొల్యూషన్స్, కమ్యూనికేషన్ సిస్టమ్స్, ఆర్బిటల్ ట్రాన్స్‌ఫర్ వెహికల్స్ వంటి మరెన్నో రూపకల్పన, ప్రయోగాలలో ప్రైవేట్ రంగ ప్రమేయానికి అపారమైన అవకాశం ఉందని ఆయన అన్నారు. ఇస్రో ఇప్పటి వరకు 431 విదేశీ ఉపగ్రహాలను ప్రయోగించామని, అంతరిక్ష రంగంలో భారత్ గణనీయమైన పురోగతి సాధించిందని సోమనాథ్ పేర్కొన్నారు.



## సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఆస్ట్రియా రాయబారి కేథరినా బేజర్

(రాపర్తి భాస్కర్ గౌడ్)

హైదరాబాద్ బ్యూరో,నవంబర్ 30 (వెలుతురు): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆస్ట్రియా రాయబారి కేథరినా వేజర్ శనివారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగిన భేటీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికల పట్ల ఆస్ట్రియా రాయబారి ఆసక్తి కనబరిచారు.



## సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన తుర్కియే దేశ రాయబారి ఫిరాట్ సునేల్

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 30: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని శనివారం తుర్కియే దేశ రాయబారి ఫిరాట్ సునెల్ మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో జరిగిన భేటీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో పాటు హైదరాబాద్‌లోని తుర్కియే ఎంబసీ కాన్సులేట్ జనరల్ ఎల్మన్ ఓహన్ ,ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తోన్న కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలను తుర్కియే రాయబారి ఫిరాటు ఆసక్తిగా తెలుసుకున్నారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింతగా బలపడేందుకు అవసరమైన చర్యలను తీసుకున్నారు.

## మినీ ఫంక్షన్ హాల్‌కు శంకుస్థాపన

వెలుతురు, పెద్ద అంబర్ పేట్, నవంబర్ 30: పెద్ద అంబర్ పేట్ మున్సిపల్టీ 7 వ వార్డులో 40 వేల వ్యయం తో నిర్మించినున్న మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణం పనులకు మున్సిపాలిటీ చైర్ పర్సన్ పండుగల జయ శ్రీ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సంపూర్ణ. కౌనిలర్స్ దండెం కృష్ణా రెడ్డి. సిద్దంకి కృష్ణా రెడ్డి, పసుల రాజేందర్.అనురాధ లు కో ఆప్షన్ సభ్యులు ఖలీమ్. మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు,







## కాశ్మీరీ యువత దేశ భవిష్యత్తు పట్ల ఆదర్శంగా నిలవాలి

### - తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ.

హైదరాబాద్, వెలుతురు నవంబర్ 30: భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ ఆధీనంలోని నెహ్రూ యువ కేంద్ర హైదరాబాద్ వారు,భారత ప్రభుత్వం కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ సహకారంతో 25వ తేది నవంబర్ నుంచి 30వ తేదీ వరకు కాశ్మీర్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది.

ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన గౌరవ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ.

కాశ్మీరీ యువత దేశ భవిష్యత్తు పట్ల ఆదర్శంగా నిలవాలని కోరారు అనంతరం వారు మాట్లాడుతూ కాశ్మీర్ కీ చెందిన అనంత్నాగ్, బారాముల్లా,బడ్గావ్ ,కుప్వారా, శ్రీనగర్,పూల్వమా జిల్లాల నుంచి వచ్చిన యువత కీ దేశ అభ్యున్నతికి, అభివృద్ధి కీ వికాశిత్ భారత్ లో భాగస్వాములు కావాలని వారు కోరారు.. హైదరాబాద్ పర్యాటక ప్రదేశాల సంధర్శన హైదరాబాద్ బిర్యానీ పట్ల కాశ్మీరీ యువత కీ అభిప్రాయం అడుగుతూ హర్షం వ్యక్తం చేశారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు పేద ప్రజలకు చేరేలా యువత కృషి చేయాలని అన్నారు 6 రోజుల కార్యక్రమం లో అనేక విషయలు నేర్చుకోవడం వాటి ద్వారా కాశ్మీర్ మరింత మార్పులు జరగాలని తేలియజేశారు. అనంతరం నెహ్రూ యువ కేంద్ర డైరెక్టర్ తెలంగాణ విజయ రావు మాట్లాడుతూ కాశ్మీర్ ఆరు రోజుల కార్యక్రమం లో మంచి విషయాలు తెలుసుకోవడం జరిగింది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మారుముల ప్రాంత ప్రజలకీ అన్ని సంక్షేమ ఫలాలు అందేలా యువత పాటుపడాలని వికాసిత్ భారత్ లో భాగస్వాములు అవ్వాలని కోరారు

ఈ కార్యక్రమ నిర్వహణ అధికారి హైదరాబాద్ డివైఓ కుష్బూ గుప్తా మాట్లాడుతు దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది అని కాశ్మీర్ ప్రాంతాన్ని ఎప్పటికీ ప్రశాంత వాతావరణంలో ఉండేలా యువత విద్యావంతులుగా సామాజిక సేవా కార్యక్రమాల్లో అనేక మార్పులు తిసుకురావాలని అన్నారు.

వారితో పాటు ఐసిఎమ్ డైరెక్టర్ ఆర్ గణేషన్ , ఎన్వైకే అసిస్టెంట్ డైరెక్టర్ గంట రాజేష్,ఎన్వై కే ఎపిఎమ్ యాదగిరి, కరీంనగర్ డివైఓ రాంబాబు, రంగారెడ్డి డివైఓ ఐసయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతుకు న్యాయం చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమే..

### - మహేశ్వరం నియోజక వర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు

(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 30: మహేశ్వరం నియోజకవర్గంలో రూ.69 కోట్ల అభివృద్ధి పనులకు శని వారం శంకుస్థాపనలను చేసిన రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్,రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు మేలు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు, గత బిఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో ఒక్క గ్రూప్స్ 1 నోటిఫికేషన్ ఇవ్వలేదని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ఆరోపించారు. ఫోర్త్, పార్మాసిటీలతో అపార ఉపాధి, ఉద్యోగ అవకాశాలను తమ ప్రభుత్వం కల్పిస్తుందని ఆయన చెప్పారు,

ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన హామీలను నెరవేర్చడంలో సీఎం రేవంత్ రెడ్డి సక్సెస్ అయ్యారని అలాగే ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేస్తామని భరోసా ఇచ్చారని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.మహేశ్వరం నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా బడంగ్ పేట్ ఆర్సీఐ రోడ్ 32 కోట్లు,తుక్కుగూడలో 15.74 కోట్లు, నేదునూరు పీఆర్ రోడ్డు 17%ఎతీ, %యూపీసీ 3 ఆస్పత్రులు,

ఒక్కో దావఖానాకు1.43కోట్లు చొప్పున ఖర్చు చేసి నిర్మాణాలను చేపడుతున్నారు, వీటికి మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపనలను చేశారు.

సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పేదల సంక్షేమం, రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని కొనియాడారు.



ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని.దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా అధికార యంత్రాంగం కొనుగోళ్లు చేసేలా అన్ని చర్యలు తీసుకున్నామని మంత్రి తెలిపారు.

పార్టీలకు అతీతంగా మహేశ్వరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని ఈ కార్యక్రమంలో పాల్గొన్నస్థానిక ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డితెలిపారు.కందుకూరు మండల ఫోర్త్ సిటీలో భవిష్యత్ అవసరాలను తగ్గట్టు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లక్ష్మారెడ్డి తెలిపారు.

కొత్త పట్టణాన్ని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు కృషి చేస్తున్నారని కేఎల్ ఆర్ చెప్పారు.ఈకార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, నాయకురాళ్ల తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగల అరెస్ట్

- ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో పలు చోరీలు
- మధ్య ప్రదేశ్‌కు చెందిన ఇద్దరు దొంగలు
- వేడుకల ఇండ్లను గుర్తించి చోరీలను చేసే దొంగల ముఠా

వెలుతురు, రంగారెడ్డిజిల్లా, నవంబర్ 30: రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో గల ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో టార్గెట్ గా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న అంతరురాష్ట్ర ముఠాను ఆదిభట్ల పోలీసులు పట్టుకున్నారు.మధ్య ప్రదేశ్ రాష్ట్రంకు చెందిన దొంగల ముఠా సభ్యులు ఇక్కడ ప్రస్తుత వివాహ వేడుక సందర్భంగా ఆయా కుటుంబాల వారు పెండ్లి పనుల నిమిత్తం తెచ్చిన డబ్బు. బంగారం ఆభరణాలను కొనుగోలు చేసే ఇండ్ల ను గుర్తించి అ ఇండ్లల్లో దొంగతనాలు చేయడం వీరి పని. ఇటీవలి కాలంలో ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయి. దీంతో దొంగతనాలకు చెక్కు పేటెంద్దుకు పోలీసులు మూడు టీంలు గా ఏర్పడి దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. వీరి వద్ద నుంచి 40 వేల నగదు,38 తులాల బంగారం స్వాధీనం తో పాటు కారు,సెల్ ఫోన్లు రికవరీ చేసినట్లు



డీసీపీ సునీత రెడ్డి వెల్లడించారు. దొంగతనాలను అరికట్టడానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో ఏసీపీ రాజు. సీఐ రాఘవేంద్ర రెడ్డి ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ

### అయ్యప్ప స్వామి మహా పడిపూజ నిర్వహిస్తున్న గురు స్వాములు

### కార్తిక మాస దీపాలను వెలిగిస్తున్న చిన్నారులు

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 30: అయ్యప్ప స్వామి పై నమ్మకంతో అయ్యప్ప మాల ధరించి నిష్టతో 41 రోజుల పాటు దీక్షను చేసి శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించుకునే ముందు అయ్యప్ప భక్తులు నిర్వహించే మహా పడిపూజను కన్నె స్వామి డాక్టర్ కృష్ణ తులసి ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ దిల్ షుక్ నగర్ లోని వివేకానందనగర్ కాలనీలో ఉన్న తన నివాసంలో ఘనంగా నిర్వహించారు. గురు స్వాములు అయ్యప్ప స్వామి 18 మెట్ల పూజను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు, భజనాలు చేశారు. కన్నె స్వాములను, భక్తులను గురు స్వాములు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములకు డాక్టర్ కృష్ణ తులసి, డాక్టర్ మౌనిక రెడ్డి దంపతులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప స్వాములతో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.







## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఢంకా మోగిస్తామ్: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 30: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ విజయ ఢంకా మోగిస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు, శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ సంస్థాగత ఎన్నికల దృష్ట్యా జరుగుతున్న బీజేపీ సంఘటన్ పర్వ్ వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి,బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే సంస్థాగత ఎన్నికలకు సంబంధించి విషయాలను చర్చించే వేదికగా ఈ వర్క్ షాప్ ఉపయోగపడుతుందన్నారు,ఇందులో భాగంగా పార్టీ సంస్థాగత నిర్ణయాలు, అభిప్రాయాలు సేకరించి, ఎన్నికల సంసిద్ధతపై చర్చిస్తా మన్నారు,

ఈ కార్యక్రమాన్ని బీజేపీ తెలంగాణ ఇంచార్జి సునీల్ బన్సల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ శ్రీమతి డీ కే అరుణ, బీజేపీ జాతీయ కార్యదర్శి అర్విండ్ మీనన్, కర్ణాటక ఎమ్మెల్యే, సభ్యత్వ నమోదు ఇంచార్జి అభయ్ పాటిల్, బీజేపీ రాష్ట్ర సంస్థాగత ఎన్నికల అధికారి, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ, పార్టీ ఇతర సీనియర్ బీజేపీ నాయకులు, పదాధికారులు పాల్గొన్నారు,

# సంపాదకీయం

## తెలంగాణలో ప్రధాన పార్టీలకు పంచాయతీ పరీక్ష

తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం చేస్తున్న కసరత్తు పూర్తయింది. వచ్చే ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించేందుకు రేవంత్ సర్కార్ ముహూర్తం నిర్ణయించినట్టు పక్కా సమాచారం. అంతా అనుకున్నట్టు జరిగితే జనవరి రెండో వారంలో షెడ్యూల్ విడుదలవుతుంది. సంక్రాంతి తర్వాత నోటిఫికేషన్ ఇచ్చి, మూడు దశల్లో ఎన్నికలు పూర్తిచేస్తారు. దాంతో ప్రధాన పార్టీలు రెండు నెలల్లో జరిగే స్థానిక సమరానికి సిద్ధమవుతున్నాయి. రాష్ట్రం లోని మూడు ప్రధాన పార్టీలకు ఈ ఎన్నికలు అగ్నిపరీక్ష. నగారా మోగగానే అవి మళ్లీ ప్రజల్లోకి వెళ్లబోతున్నాయి. నిరుడు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఈ ఏడాది జరిగిన లోకసభ ఎన్నికల్లో బీజేపీ ఊహించని ఫలితాలు సాధించగా..భారత రాష్ట్ర సమితి మాత్రం చావు దెబ్బతిన్నది. ప్రస్తుతం బీఆర్ఎస్ ఉనికి కోసం పోరాడుతోంది. తన బలాన్ని తిరిగి కూడగట్టుకునే అవకాశం స్థానిక సంస్థల ఎన్నికల ద్వారా కలుగుతోంది. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటిన బీఆర్ఎస్ పట్టు నిలబెట్టుకోవాలన్న పట్టుదలతో ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో అర్బన్‌లో సత్తాచాటిన గులాబీ పార్టీ.. గ్రామీణప్రాంతాల్లోనూ తమ బలం తగ్గలేదని నిరూపించుకునేందుకు ఇది గొప్ప అవకాశం. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి భారాన్ని స్థానిక సంస్థల్లో దించుకోవాలన్న వ్యూహంతో ఉంది బీఆర్ఎస్. ఇక పాలక కాంగ్రెస్ స్థానిక సంస్థల్లోనూ సత్తా చాటాలనుకుంటోంది. రుణమాఫీ కార్యక్రమంతో పాటు సంక్షేమ పథకాలు, ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు కలిసొస్తాయన్న ధీమాతో ఉంది. అధికారంలోకి రాగానే స్థానికసంస్థల్లో పట్టుకోసం ప్రయత్నిస్తున్న కాంగ్రెస్.. వచ్చే ఎన్నికలను సవాల్‌గా భావిస్తోంది. ఇవి రేవంత్‌రెడ్డి ఏడాది పాలనకు రెఫరెండం లా మారబోతున్నాయి. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బలం పుంజుకున్న బీజేపీకి కూడా స్థానికసంస్థలు సవాలుగా మారబోతున్నాయి. క్షేత్రస్థాయిలోనూ బలం ఉందని నిరూపించుకోవా




లంటే స్థానిక సంస్థల్లో కూడా సత్తా చాటాల్సి ఉంటుంది. ఒకరికిద్దరు కేంద్రమంత్రులున్నా పార్టీ రాష్ట్ర సారథిపై నాయకత్వం ఎటూ తేల్చుకోలేకపోతోంది. స్థానిక సంస్థల ఎన్నికల పక్రియ మొదలుకావటంతో త్వరగా కొత్త అధ్యక్షుడెవరో తేలిస్తే ఎన్నికలకు సిద్ధంకావచ్చంటోంది ఆ పార్టీ కేడర్. మొత్తానికి తొమ్మిదినెలల గ్యాప్ తర్వాత మళ్లీ తెలంగాణలో ఎన్నికల హడావుడి మొదలుకాబోతోంది. గల్లీదాకా పార్టీజెండా ఎగిరే ఎన్నికలు కావటంతో మూడు ప్రధానపార్టీలకూ అత్యంత కీలకం కాబోతున్నాయి. ప్రస్తుతం, ప్రత్యేక అధికారులు గ్రామ పాలనను

చూస్తున్నారు. దాంతో కేంద్ర ఆర్థిక సంఘం నుంచి రావాల్సిన నిధులు ఆగిపోయాయి. కులగణన తర్వాత లోకల్ బాడీల్లో బీసీల రిజర్వేషన్లు పెంచి పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు హామీ ఇచ్చింది. దాని ప్రకారం కులగణన పక్రియలో భాగంగా సర్వేను దాదాపు పూర్తి చేసింది. బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ డెడికేటెడ్ కమిషన్ ను నియమించగా.. జిల్లాల్లో పర్యటించి అభిప్రాయాలు సేకరిస్తోంది. ఈ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసి బీఆర్ఎస్, బీజేపీని క్షేత్ర స్థాయిలో ఖతం చేయాలన్న వ్యూహంతో సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా సాధ్యమైనన్ని ఎక్కువ స్కీమ్స్ ను అమలు చేయాలని ఆయన భావిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా రైతు భరోసా సాయం, పెన్షన్లను పెంచాలని భావిస్తున్నట్లు సమాచారం. మరో వైపు మహిళలకు నెలకు రూ.2500 అందించే స్కీమ్ ను సైతం అమలు చేయాలని రేవంత్ సర్కార్ డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. ఇందుకోసం నిధుల సమీకరణ, గైడ్ లైన్స్ రూపకల్పనపై అధికారులు ఫోకస్ పెట్టినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ పథకాల లబ్దిదారుల ఓట్లలో స్థానిక సంస్థలపై కాంగ్రెస్ జెండా ఎగర వేయాలన్నది ప్రభుత్వ ఎలాన్‌గా తెలుస్తోంది. రాష్ట్రంలో 32 జిల్లాలు, 538 మండలాల పరిధిలో 12,867 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఆయా పంచాయతీల్లో మూడు విడతలుగా ఎన్నికలు జరిపేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,67,33,584 ఓటర్లు ఉండగా.. అందులో పురుష ఓటర్లు 82,04,518 మంది, మహిళా ఓటర్లు 85,28,573 మంది, ట్రాన్స్ జెండర్స్ ఓటర్లు 493 మంది ఉన్నారు. ఒక దశలో నాలుగు వేల పంచాయతీల చొప్పున మూడు దశల్లో ఎన్నికలు పూర్తి చేయాలనుకుంటున్నట్లు తెలుస్తున్నది. ప్రభుత్వం నుంచి ప్రకటన వెలువడినా పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది.

## ఏమిటీ ఫెంగల్? ఎందుకు ఈ అలజడి?

తపాను పేరు చెబితే వణికిపోతాం. తాజాగా బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెంగల్ తుఫాను విధ్వంసం సృష్టించడానికి సిద్ధమైంది. శనివారం పుదుచ్చేరిలోని కారైకల్, తమిళనాడులోని మహాబలిపురం తీరాన్ని తాకనుంది. దీని ప్రభావంతో గంటకు 100 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని వెదర్ రిపోర్ట్ అధికారులు వెల్లడించారు. పుదుచ్చేరి తీరాన్ని తాకిన తర్వాత దీని వల్ల 7 రాష్టాల్లో వినాశనం కలగవచ్చు. ఈ క్రమంలో కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, అండమాన్ నికోబార్ దీవుల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు. దీంతో పాఠశాలలు, స్కూళ్లను మూసివేశారు. ప్రజలు ఇళ్లలోనే ఉండాలని సూచనలు జారీ చేశారు.

ఈ తుపాను నేపథ్యంలో ఆయా రాష్ట్రాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. ప్రజలు ఇళ్లలోనే ఉండాలని సూచించింది. శనివారం తమిళనాడు, పుదుచ్చేరిలో పాఠశాలలు, కళాశాలలు బంద్ చేశారు. వర్షాకాలం ముగిసిన తర్వాత భారతదేశాన్ని ప్రభావితం చేసే రెండవ తుఫాను ఇది



కావడం విశేషం. అంతకుముందు అక్టోబర్ చివరి రోజుల్లో తుపాను దానా వచ్చింది. ఇది ఒడిశా, మహారాష్ట్రలో విధ్వంసం సృష్టించింది. ఇప్పుడు నవంబర్ నెలలో ఫెంగల్ తుఫాను విధ్వంసం సృష్టించడానికి సిద్ధంగా ఉంది. దీని కారణంగా ప్రస్తుతం మొత్తం 7 రాష్ట్రాలు హై అలర్ట్‌లో ఉన్నాయి. దీంతో తమిళనాడు, పుదుచ్చేరి ప్రభుత్వాలు సహాయ శిబిరాలు ఏర్పాటు చేశాయి. చెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్పట్టు జిల్లాల్లో పాఠశాలలు, కళాశాలలు మూసివేశారు. ఈ నగరాల్లో ఎలాంటి పరీక్షలు లేదా కోచింగ్ తరగతులు ఉండవు. తమిళనాడు ప్రభుత్వం నవంబర్ 30

మధ్యాహ్నం నుంచి ఈస్ట్ కోస్ట్ రోడ్ , పాత మహాబలిపురం రోడ్ సహా ప్రధాన రహదారులపై ప్రజా రవాణా సేవలను నిలిపివేసింది. బీచ్‌కి దగ్గరగా వెళ్లే రహదారులు తాత్కాలికంగా మూసివేయ బడతాయి. ÷ంగల్ తుపాను సంభవించిన నేపథ్యంలో ప్రజలు ఎలాంటి ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు వీలుగా నవంబర్ 30న తమ ఉద్యోగులను ఇంటి నుంచి పని చేసేందుకు అనుమతించాలని ఐటీ కంపెనీలకు ప్రభుత్వం సూచించింది. తమిళనాడు రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ రాష్ట్రవ్యాప్తంగా 2,229 సహాయ శిబిరాలను ఏర్పాటు చేసింది. తిరువారూరు, నాగపట్నం జిల్లాల్లో ఇప్పటి వరకు 164 కుటుంబాలకు చెందిన 471 మందిని సహాయక కేంద్రాల్లో ఉంచారు. చెన్నై, కడలూరు, మైలదుత్తురైలలో వరదలు వచ్చే అవకాశం ఉన్నందున స్థానిక అధికారులు మోటార్ పంపులు, జనరేటర్లు, పడవలతో సహా అవసరమైన పరికరాలను కూడా మోహరించారు.

ఫెంగల్ ప్రభావంతో తమిళనాడుతో పాటు ఏపీలో గ్రేటర్ రాయలసీమ పరిధిలోకి వచ్చే నెల్లూరు, చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు కురవబోతున్నాయి. ఈ మేరకు అధికారులు ఫ్లాష్ ఫ్లడ్స్ రెడ్ అలర్ట్ జారీ చేశారు..!

# చట్టంతోనే సోషల్ మీడియా కట్టడి

తర దేశాలతో పోల్చితే మనదేశంలో సోషల్ మీడియా చట్టాలు బలహీనంగా ఉన్నాయి. సామాజిక మాధ్యమాల పట్ల ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరించడం దీనికి ప్రధాన కారణం. ప్రత్యర్థులను దొంగ దెబ్బతీయడానికి స్వార్థపర రాజకీయ నాయకులకు సోషల్ మీడియా ఒక ఆయుధంగా

మారింది. విజ్ఞానాన్ని పంచుకోవడానికి, సమాచార చేం వేతకు, ప్రభుత్వమూ ప్రజల మధ్య సంధానానికీ ఎంతో ఉపయోగపడగలిగే సోషల్ మీడియాను కొందరు దుర్విని యోగం చేస్తున్నారు. ఫోటోలను, మాటలను మార్ఫ్ చేస్తూ లేనివి ఉన్నట్లుగా, ఉన్నవి లేనట్లుగా కల్పించడం చేస్తున్నారు. ఫోటోల మార్ఫింగ్, ఫోన్ ట్రాపింగ్‌ల కారణంగా వందల సంఖ్యలో కుటుంబాలు విచ్ఛిన్నం కావడమే గాక అనేకమంది మధ్యం తరంగా జీవితాలను ముగిస్తున్నారు. ఎలక్ట్రానిక్/ కంప్యూటర్ రంగంలో రోజురోజుకీ చోటు చేసుకొంటున్న మార్పులను ప్రజల కంటే ముందు మోసగాళ్ళూ, సంఘ విద్రోహులూ అందిపుచ్చు కుంటున్నారు. సాంకేతిక పరిజ్ఞానంపై పూర్తి స్థాయిలో అవగాహన లేకపోవడం వల్ల అమాయకులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాను అసాంఘిక కార్యకలాపాల కోసం వాడుతున్న సంస్థలను, వ్యక్తులను నియంత్రిం చేందుకు ప్రభుత్వ కఠిన వ్యవహార శైలి మాత్రమే సరిపోదు. పటిష్టమైన చట్టాలను కూడా రూపొందించాలి. అమెరికాలో ఫెడరల్ ట్రేడ్ కమిషన్ (ఎఫ్‌టిసి) పేరిట సోషల్ మీడియాలో వచ్చే

మోసపూరిత వ్యాపార ప్రకటనలు, పిల్లలను ఏమార్చే ప్రకటలను నివారించడానికి నిర్దిష్టమైన గైడ్‌లైన్స్ ఉన్నాయి. సెక్షన్ 230 ప్రకారం సోషల్ మీడియాలో తప్పుడు, మోస పూరిత సమాచారాన్ని చేరవేసేవారిపై కఠిన చర్యలు తీసుకొనే అవకాశం అక్కడ ఉంది. ఇదే చట్టాన్ని సవరించడం ద్వారా ద్వేషపూరిత ప్రసంగాలను, మాటలను ప్రచారం చేయకుండా నిషేధించారు. యూరోప్ దేశాలలో అయితే సమాచారాన్ని దొంగిలించినా, దుర్వినియోగం చేసినా భారీ

మొత్తంలో జరిమానాలు విధించే విధంగా చట్టం రూపొందించారు. అసాంఘిక అంశాలు, ఉద్రిక్తతలు రెచ్చకొట్టే ప్రసంగాలు, చట్టసమ్మతంకాని సమాచారాలను ప్రచారం చేయకుండా ఉండటం కోసం ప్రత్యేకంగా 'డిజిటల్ సర్వీస్ ఆక్ట్'ను రూపొందించారు. అదే విధంగా అభ్యంతరకరమైన మాటలు, అబద్ధపు మాటలు, ప్రసంగాలు 24 గంటల్లోనే సోషల్ మీడియా నుంచి తొలగించడానికి వీలుగా 'ఈయు హేట్ స్పీచ్ కోడ్'ను రూపొందించారు. జర్మనీలో అభ్యంత రకరమైన, అబద్ధపు మాటలు, ప్రసంగాలు 24 గంటల్లోనే సోషల్ మీడియా నుంచి తొలగించని పక్షంలో పెద్ద మొత్తంలో జరిమానా విధించే విధంగా 'నెట్‌వర్క్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆక్ట్'ను రూపొందించారు. ఆస్ట్రేలియాలో సోషల్ మీడియాను నియంత్రించడానికి 'ఆన్‌లైన్ సేఫ్టీ ఆక్ట్' అమల్లోకి తెచ్చారు. అదేవిధంగా చైనా,

సింగపూర్‌లలో కూడా సోషల్ మీడియా నియంత్రణకు



పటిష్టమైన చట్టాలు అమలవుతున్నాయి. ఆయా దేశాలలో ఫేస్‌బుక్, ట్విట్టర్, యూట్యూబ్ వంటి సంస్థలన్నీ పైన తెలిపిన చట్టాలకు లోబడే సేవలందిస్తున్నాయి. న దేశంలో ప్రస్తుతం అమలులో ఉన్న సోషల్ మీడియా చట్టాలు చాలా బలహీనంగా ఉన్నాయి. భారతదేశంలో సోషల్ మీడియా నియంత్రణకు సంబంధించి 2021లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఇంటర్మీడియటరీ గైడ్‌లైన్స్ అండ్ డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్) రూల్స్ ఒక చట్టం రూపొందించారు. ఈ చట్టం ప్రకారం ఆన్‌లైన్‌లో అసాంఘీక అంశాలు, ఉద్రిక్తతలు రెచ్చగొట్టే ప్రసంగాలు, చట్టసమ్మతం కాని సమాచారాలను నియంత్రించాల్సి ఉంది. అయితే ఇందుకు అవసరమైన నిపుణులను, ఇతర సిబ్బందిని ప్రభుత్వాలు తగినంతగా నియమించలేదు. ఈ కారణంగా సోషల్ మీడియా దారుణంగా దుర్వినియోగం అవుతోంది. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఓట్ల సంపాదన, అధికారమే పరమావధిగా చేయకూడని ప్రచారమంతా చేస్తున్నారు. సోషల్ మీడియా ఉచితంగా లభించే వేదిక కావడం వల్ల మరింతగా రెచ్చిపోతున్నారు. ఎవరికి వారు ప్రచారం చేసుకొనే సమయంలో తమ గురించి తాము ఎంత గొప్పగా ప్రచారం చేసుకున్నప్పటికీ ఇబ్బంది లేదు, కానీ ఎదుటి వ్యక్తుల వ్యక్తిత్వాన్ని హననం చేసే విధంగా కామెంట్ చేయడం జీవితాలను అతలాకుతలం చేస్తోంది. ఎన్నికలలో విజయం సాధించడానికి కొన్ని సంస్థలు రాజకీయ పార్టీలకు ఇచ్చే సూచనలు నీచంగా ఉంటున్నాయి. సోషల్ మీడియా నియంత్రణకు సంబంధించి ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం చట్టాలు చేసుకోవడమే కాకుండా దేశం మొత్తంగా అమలయ్యే విధంగా ఒక నియంత్రణ చట్టాన్ని రూపొందించాలి. ఈ మేరకు మేధావులు, సాంకేతిక నిపుణుల సహకారం తీసుకోవాలి. ఇదే సమయంలో సోషల్ మీడియా నియంత్రణకు చాలీచాలని స్థానిక పోలీసులతో కాకుండా నైపుణ్యం కలిగిన వారితో ప్రత్యేకంగా పోలీసింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. సోషల్ మీడియా నియంత్రణకు సంబంధించి ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం చట్టాలు చేసుకోవడమే కాకుండా దేశం మొత్తంగా అమలయ్యే విధంగా ఒక నియంత్రణ చట్టాన్ని రూపొందించాలి.

## నిరుపేదలకూ నికార్సైన వైద్యం

ఐటి రంగంలో బెంగళూరు తర్వాత ద్వితీయ స్థానాన్ని అందిపుచ్చుకున్న భాగ్యనగరం, వైద్య రంగంలోనూ తనదైన ముద్ర వేస్తోంది. దేశంలోనే అత్యుత్తమ వైద్యసేవలు అందించే నగరాల్లో ఒకటిగా ఇప్పటికే పేరు సంపాదించుకుంది. దేశవిదేశాల నుంచి ఇక్కడకు తరలివచ్చే రోగులే ఇందుకు నిదర్శనం. వైద్య రంగంలో చోటు చేసుకుంటున్న వినూత్నమైన మార్పులను అవగాహన చేసుకుంటూ, మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అవపోసన పడుతూ– పుట్టలకొద్దీ పుట్టుకొస్తున్న కొత్తరకం వ్యాధులను అరికట్టేందుకు ఇక్కడి వైద్యులు నిరంతరం శ్రమిస్తున్నారనడంలో సందేహం లేదు. ఈ క్రమంలో వైద్యపరంగా రెండు వినూత్నమైన పరిణామాలకు హైదరాబాద్ కేంద్రబిందువుగా మారడం హర్షించదగిన విషయం. ఇందులో ఒకటి ఇకపై శస్త్రచికిత్స ద్వారా చేతుల మార్పిడి కూడా సాధ్యమేనంటూ అపోలో ఆస్పత్రి వైద్యులు ముందుకు రావడం. రెండవది– జీర్ణకోశ వ్యాధులకు దారితీస్తున్న హెచ్. పైలోరి అనే బ్యాక్టీరియాపై విస్తృత పరిశోధనలు సాగించేందుకు వీలుగా ఓ రీసెర్చ్ కేంద్రం ఏర్పాటుకు ఏషియన్ గ్యాస్ట్రో ఎంటరాలజీ (ఎఐజి) ఆస్పత్రి యాజమాన్యం పూనుకోవడం. బ్రెయిన్ డెడ్ అయిన రోగులనుంచి గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీలు వంటి అవయవాలను సేకరించి, వాటిని బతికున్న రోగులకు అమర్చడమే తప్ప, వైద్యపరంగా చేతుల మార్పిడి ప్రక్రియ అసాధ్యమని అందరూ భావిస్తున్న తరుణంలో అపోలో వైద్యులు ఇది సులభసాధ్యమేనని భరోసా ఇవ్వడం వైద్యరంగంలో ఒక కీలక పరిణామంగా చెప్పుకోవచ్చు.

ముక్కలుగా తెగిపడిన చేతి భాగాలను కూడా అత్యాధునిక



సాంకేతిక పరిజ్ఞానం సహకారంతో అతికించవచ్చంటూ వారు చెబుతున్న మాటలు.. చేతులు లేని లేదా ప్రమాదంలో చేతులు కోల్పోయిన వేలాది మందికి భరోసా ఇస్తాయనడంలో సందేహం లేదు. అయితే బ్రెయిన్ డెడ్ అయిన రోగుల బంధువుల నుంచి సహకారం అందితే తప్ప డాక్టర్లు చేయగలిగిందేమీ ఉండదు. ఈ దిశగా ఇప్పటికే అవయవ దానంపై అవగాహన కల్పించేందుకు విశేషమైన కృషి చేస్తున్న జీవన్ దాన్ వంటి సంస్థలు ఇకపై చేతుల దానానికీ నడుం బిగించవలసి ఉంటుంది. బ్రెయిన్ డెడ్ అయినవారి చేతులను దానం చేస్తే, మరణానికి చేరువైన తమ బంధువుకు చేతులు లేవనే భావన కుటుంబ సభ్యులలో కలగకుండా ఉండేందుకు కృత్రిమ చేతులను అమర్చుతామన్న అపోలో వైద్యుల హామీ ఎంతో ఉదాత్తమమైనది. ఇక రెండో విషయానికొస్తే, ఉదర సంబంధిత వ్యాధులు వస్తే చికిత్స కోసం ఆస్పత్రులకు పరుగు పెట్టడంతప్ప ఆ వ్యాధులు దేని వల్ల కలుగుతున్నాయనే అవగాహన సాధారణ ప్రజానీకానికి ఉండదు. ఈ నేపథ్యం లో మన దేశంలో దాదాపు 50 –60 కోట్ల మంది ప్రజలు హెచ్. పైలోరీ బ్యాక్టీరియా వలన కలిగే వ్యాధులబారిన పడుతున్నారంటూ నోబెల్ బహుమతి గ్రహీత డాక్టర్ బారీ మార్షల్ చెప్పిన మాటలు వింటే వెన్నులో వణుకు పుట్టక మానదు. అల్సర్లు, ఉదరకోశ క్యాన్సర్లకు ఈ బ్యాక్టీరియానే కారణమంటున్న ఆయన, 90 శాతం చిన్నపిల్లలకు తల్లి ద్వారానే ఈ సూక్ష్మక్రిములు సోకుతాయంటున్నారు. హెచ్–పైలోరీ బ్యాక్టీరియాపై పరిశోధనల కోసం తన శరీరాన్నే ఒక ప్రయోగశాలగా మార్చుకున్న త్యాగధనుడు డాక్టర్ మార్షల్ పేరును బ్యాక్టీరియాపై విస్తృత పరిశోధనల కోసం ఎఐజి ఆస్పత్రి యాజమాన్యం ఏర్పాటు చేసిన రీసెర్చి సెంటర్‌కు పెట్టడం ఎంతయినా సమంజసం. భారతదేశం నిరుపేదలకు పుట్టినిల్లు. దాదాపు 145 కోట్ల దేశ జనాభాలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారి సంఖ్యే అధికమనడంలో సందేహం లేదు. రెండు పూటలా కడుపు నింపుకోవడమే గగనంగా మారిన ఇలాంటి మోడువారిన జీవులకు పౌష్టికాహారం దొరకదు సరికదా రోగాలు రొష్టులు వస్తే చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయించవలసిందే తప్ప మరో దారి ఉండదు.

కాబట్టి, వైద్య రంగం లో వెలుగు చూస్తున్న సరికొత్త ఆవిష్కరణలు ఇలాంటి అభాగ్యజీవులకు అందినప్పుడే వాటికి ఫలితం ఉంటుంది. ఖరీదైన వైద్యానికి నోచుకోని పేదలకు సరికొత్త చికిత్సా విధానాలు అందాలంటే, వైద్యరంగంలో చోటు చేసుకుంటున్న మార్పులను, ఆధునిక శస్త్ర చికిత్సా విధానాలను ప్రభుత్వ ఆసుపత్రులు కూడా అందిపుచ్చుకోవాలి. ఇందుకు తగిన రీతిలో ఆసుపత్రులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. వైద్యరంగంలో నూతన ఆవిష్కరణలకు చిరునామాగా మారుతున్న భాగ్యనగరంలోని కార్పొరేట్ ఆస్పత్రులు సరికొత్త వైద్య విధానాలను, చికిత్సా పద్ధతులను పేదలకు చేరువ చేయడంలో చొరవ చూపాలి. అప్పుడే వైద్యో నారాయణో హరిః అనే నానుడికి సార్థకత.

# స్మార్ట్‌ఫోన్స్ సైబర్ క్రైమ్స్!!

స్మార్ట్ ఫోన్ ప్రపంచాన్ని అరచేతిలో చూపిస్తుంది. అనేది నిత్య సత్యమైంది. ప్రజల అవసరాలు అభిరుచులు వివిధ రకాల సమాచారం కోసం వెబ్ సైట్స్ ఆప్స్ ఉపయోగించడం సర్వసాధారణం అయ్యింది. కానీ ఇలాంటి సమయాల్లోనే ఆఫ్లైన్ ఆన్లైన్ పద్ధతుల్లో వీడియో ఆడియో యాడ్స్ యూజర్ల కోసం వ్యక్తిగత సమాచారం ఆధారంగా ఇష్టాలతో సంబంధం లేకుండా ప్రకటనలు ఇస్తున్నారు. ఇందులో ఆసరాగా చేసుకుని ఆన్లైన్ నేరగాళ్లు క్రైమ్స్ కు పాల్పడుతున్నారు. డెవలప్మెంట్




పేరుతో ప్రజలు ప్రతినిత్యం అప్డేట్ అయి స్మార్ట్ ఫోన్స్ లాప్టాప్ కంప్యూటర్ ఆధారంగా బ్యాంకు లావాదేవీలు ఈ కేవైసీ అప్డేట్స్ వివిధ రకాల వెబ్ సైట్స్ యూస్ చేస్తున్నారు ఇంటర్నెట్ సేవలు ఆధారపడవలసి వస్తుంది తద్వారా సైబర్ నేరాల బారిన పడవలసి వస్తుంది. ముఖ్యంగా సైబర్ నేరగాళ్లు ఈమెయిల్ ఫ్రాడ్స్, సోషల్ మీడియా క్రైమ్స్, మొబైల్ యాప్ రిలేటెడ్ క్రైమ్స్, బిజినెస్ రిలేటెడ్ కాంప్రమైజ్ క్రైమ్స్ , ర్యాంన్స్ సాంవర్, నెట్ బ్యాంకింగ్, ఏటీఎం ఫ్రాడ్స్, ఫేక్ కాల్స్, ఇన్సూరెన్స్ ఫ్రాడ్, లాటరీ స్కాం, చీటింగ్ స్కా0, ఆన్లైన్ ట్రాన్సాక్షన్ స్కాం ఈ విధమైన పలు రకాలుగా హ్యాకింగ్ చేసి ఆర్థిక సంబంధమైన లావాదేవీలకు సైబర్ నేరగాళ్లు దోచుకుంటున్నారు.కావున వినియోగదారులు ప్రజలు చైతన్యంతో ఆలోచించి ప్రభుత్వ గుర్తింపు గల నెట్వర్క్ తోటే, వెబ్సైట్లు ఓపెన్ చేసి ఉపయోగించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది ముఖ్యంగా అనవసరమైన కాల్స్ ని, మెసేజెస్ ని గాని, ఓపెన్ చేయడం మానుకోగలరు. సంబంధం లేని వ్యక్తులు సంస్థలు గాని చేసి ఓటీపీలు చెప్పమనడం, ఓపెన్ చేయండి అని చాలా అప్రమత్తంగా ఉండాలి. లింక్స్ ఓపెన్ చేయడం, ఓటీపీలు చెప్పడం ద్వారా ఫిషింగ్ సోషల్ ఆన్లైన్ కం స్కాం, సోషల్ ఇంజనీరింగ్ కాల్స్ చేయడం జరుగుతుంది. సైబర్ నేరగాళ్లు మన సమాచారాన్ని వ్యక్తిగత అంశాలను ఫేస్బుక్ ద్వారా ఇంస్టాగ్రామ్ ద్వారా తీసుకోవడం జరుగుతుంది. ఇట్టి వ్యాప్సు పాస్ వర్డ్స్ తరచూ మారుస్తూ ఉండాలి. సైబర్ నేరగాళ్ల ప్రొఫైల్స్ చూసి తప్పుడు సమాచారం మెయిల్స్ పంపడం బ్యాంకు ఖాతాల సమాచారం, ఏటీఎం సమాచారం లక్షలు కాజేసిన సందర్భాలు కోకోలు. ప్రజల భద్రతకు మరియు జాతీయ ఆర్థిక భద్రతకు ముప్పు కలిగిస్తాయి. వ్యక్తిగతమైనటు వంటి ఒక ప్లాన్ ప్రకారం హ్యాక్ చేసి, నువ్వు వ్యాప్తి చేసి సాఫ్ట్వేర్ పైరసీ నకిలీ బ్యాంకు కాల్స్, సైబర్ బెదిరింపుల ద్వారా, ముఖ్యంగా మహిళలైతే వారి చిత్రాలను మార్ఫింగ్ చేసి అశ్లీలంగా చూపించి బెదిరింపులకు పాల్పడతారు.మహిళ్ళు లు యాప్స్ లోనూ వ్యక్తిగతమైన సమాచారం ఫోటోలను పోస్ట్ చేయకూడదు. సైబర్ నేరాల బారిన పడకూడదు అంటే ముఖ్యంగా అప్డేట్ సాఫ్ట్వేర్ యూస్ చేయాలి, అంటీ వైరస్ డివైసెస్ ఉపయోగించాలి, ఓటీపీను ఎవరితో షేర్ చేయకూడదు, అనుమతి ఉన్న కంపెనీల వెబ్సైట్స్ ఓపెన్ చేయాలి, చాలా నమ్మకమైన పాస్వర్డ్ పెట్టుకోవాలి, తరచూ వాటిని మారుస్తుండాలి, వర్చువల్ ప్రైవేట్ నెట్వర్క్ వాడేటప్పుడు వ్యక్తిగత సమాచారం జాగ్రత్తగా ఉంచుకోవాలి, పలు రకాల ప్రదేశాల్లో సంస్థల్లో నెట్వర్క్ యూస్ చేసినప్పుడు పాస్వర్డ్స్ మార్చుకోవాలి. ప్రభుత్వం ఇండియన్ పీనల్ కోడ్ ప్రకారం ఆర్థిక నేరగాళ్లకు సైబర్ క్రైమ్ నెరగాళ్లకు శిక్షలు విధిస్తున్నప్పటికీ ప్రజలు చైతన్యవంతంగా ఆలోచించి స్మార్ట్ ఫోన్స్ వాడేటప్పుడు మెసేజ్ లు వచ్చిన కాల్స్ వచ్చిన ఒకటికి రెండుసార్లు ఆలోచించి నిర్ణయం తీసుకోవడం అన్నిటికంటే ఉత్తమం. ఏదైనా అనుమానం కలిగితే పోలీస్ శాఖ వారిని, బ్యాంక్ అధికారులను కూడా సంప్రదించడం ఉత్తమం. స్మార్ట్ఫోన్ అనేది ప్రపంచాన్ని ఎంత దగ్గరకు చేర్చిందో ప్రమాదాన్ని కూడా అదే స్థాయిలో తీసుకువచ్చింది. వినియోగించడం తప్పనప్పుడు జాగ్రత్తగా ఉండడం అవసరం. లేని పక్షంలో ఆర్థికంగా నష్టపోయి వ్యవస్థ మీదదెబ్బ పడే అవకాశం ఉంది.

– కూనూర్ శ్రీనివాస్ గౌడ్
న్యాయవాది.
తెలంగాణ ఉద్యమకారులు
సెల్.9640542509





## సింగాపురంలో ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ

**శంకర్‌పల్లి, నవంబర్ 30 (వెలుతురు):**
హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ వైభవంగా జరిగింది శంకర్పల్లి మున్సిపాలిటీ సింగాపురం వార్డులో గల శివాలయంలో అయ్యప్ప మహా పడిపూజ కన్నె స్వామి ముత్యం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గురుస్వామి మడపతి చంద్రమౌళి సమక్షంలో ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వాములు అధి సంఖ్య అధిక సంఖ్యలో పాల్గొని స్వామి భక్తి గీతాలు ఆలాపించారు. శివాలయం మొత్తం అయ్యప్ప స్వామి నామ స్మరణతో మారు మోగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ముత్యం రాజమణి రామచంద్ర గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కమిటీ హల్ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్...

**కూకట్‌పల్లి, నవంబర్ 30 (వెలుతురు):**
అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని మహాత్మా గాంధీ నగర్ లో యాభై లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న కమిటీ హాల్ నిర్మాణ పనులను డివిజన్



కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కమిటీ హాల్ నిర్మాణం నాణ్యత ప్రమాణాలతో చేపట్టి, వీలైనంత త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. కాలనీలో చిన్న చిన్న ఫంక్షన్లు జరుపుకోవడానికి, సమావేశాలు నిర్వహించుకోవడానికి కమిటీ హాల్ కాలనీ ప్రజలకు ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, పాండుగౌడ్, గుడ్ల శ్రీనివాస్, పోశెట్టిగౌడ్, దనుంజయ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో పని చేయలేదు..

### ఉద్యమకారుల గురించి తనకేమి తెలియదు..
### తెలంగాణ ఉద్యమకారుల గురించి పచ్చి నిజం ఒప్పుకున్న ఎమ్మెల్యే..
### ఎ.బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎం.యుగంధర్ రెడ్డి...

**కూకట్‌పల్లి,నవంబర్ 30 (వెలుతురు):**
కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మొట్ట మొదటిసారిగా నిజాన్ని నిర్భయంగా ఒప్పుకున్నారని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ. బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే స్వయంగా తెలంగాణ ఉద్యమంలో తాను పని చేయలేదని శుక్రవారం దుండిగల్ లో జరిగిన మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల దీక్షా దివాస్ నిండు సభలో ఉద్యమకారుల గురించి ఏమీ తెలియదని ఉద్యమకారులకే తెలుసు అనడం నిజాన్ని నిర్భయంగా ఎమ్మెల్యే ఒప్పుకున్నారని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలోని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎప్పుడు కాంగ్రెస్ పార్టీలో చెరుదామా అని ఉవ్విళ్ళు ఊరుతున్నారని గుర్తుచేశారని యుగేందర్ రెడ్డి తెలిపారు.



## అధికారుల సేవలు అభినందనీయం..

### - ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్‌పల్లి, నవంబర్ 30 (వెలుతురు):**
విధి నిర్వహణలో సమర్థవంతంగా పనిచేసి పదవీ విరమణ పొందుతున్న జిహెచ్ఎంసి కూకట్ పల్లి సర్కిల్ 24 ఉప కమిషనర్ హరి కృష్ణయ్య సేవలు అభినందనీయమని మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పేర్కొన్నారు. శనివారం పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా సర్కిల్ కార్యాలయంలో ఆయన వారినీ ఘనంగా శాలువాతో



సత్కరించి వారి సేవలను కొనియాడారు. కూకట్పల్లి సర్కిల్‌లో తమకు, ప్రజలకు సహాయ సహకారాలు అందించి అభివృద్ధిలో పాలు పంచుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగ జీవితం నుంచి విరమణ పొందినప్పటికీ సామాజిక సేవలను కొనసాగించాలని , ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, కుటుంబానికి అధిక సమయం కేటాయించాలని వారికి సూచించారు.

# తెలంగాణలో టీడీపీ పునర్నిర్మాణం కోసం ప్రయత్నాలు

- డిసెంబర్ 3న టీడీపీలో చేరనున్న మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి
- పార్టీ బలోపేతంలో భాగంగా నర్సిరెడ్డి కి టీటీడీ బోర్డు సభ్యునిగా అవకాశం
- మరికొంత మంది మాజీలను పార్టీలోకి తీసుకునే యోచనలో టీడీపీ అధినేత

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 30:**
డిసెంబర్ 3 న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరనున్నట్లుగా మాజీ ఎ మ్మెల్యే , హైదరాబాద్ మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి ప్రకటించారు. 2014 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుంచి గెలిచిన కృష్ణా రెడ్డి అనంతరం బిఆర్ ఎస్ పార్టీ లో చేరారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ ఎస్ పార్టీ టికెట్ ఇవ్వక పోవడంతో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఈ మధ్య కాలంలో స్థిరంగా ఉంటూ వస్తున్న తీగల కృష్ణారెడ్డి ఇటీవల చంద్ర బాబు నాయుడు తో భేటీ అయ్యారు. అయితే బాబు తో భేటీ అనంతరం తాను త్వరలోనే టీడీపీ పార్టీ లో చేరతానని ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే ఆయన డిసెంబర్ 3 టీజీ టీడీపీ పార్టీ లో చేరనున్నారు, కాగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ పార్టీ ని బలోపేతం చేయడానికి కృష్ణా రెడ్డి సరైన నాయకుడు అని భావించిన బాబు కృష్ణా రెడ్డి ని పార్టీలోకి ఆహ్వానించి ఆయన ను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించాలని చంద్ర బాబు నాయుడు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి బాబు అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే ఇటీవల యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన టీడీపీ నేత. మాటల తూటాలు పేల్చి తన కంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నన్నూరి నర్సిరెడ్డి ని తిరుమల తిరుపతి దేవస్థానానికి పాలక మండలి సభ్యుడిగా నియమించారు. అలాగే టీడీపీ లో మొదటి నుంచి బాబు కు సన్నితుడిగా ఉంటూ వచ్చిన మాజీ మంత్రి తుళ్ళ దేవేందర్ గౌడ్ అల్లుడు అర్వింద్



కుమార్ గౌడ్ సైతం ఇటీవల సీఎం చంద్ర బాబు నాయుడు హైదరాబాద్ కు వచ్చిన సందర్భంగా అర్వింద్ కుమార్ గౌడ్ భేటీ అయ్యారు. ఇలా గతంలో టీడీపీ పార్టీ లో ఉన్న నాయకులు ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో తెలుసు కోవాలని అవకాశంను బట్టి టీడీపీ పార్టీ లోకి తీసుకు రావడం ప్రయత్నాలు ముమ్మరం గా చేస్తున్నట్లుగా కనిపిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో సమయాన్ని బట్టి టీడీపీ పార్టీలో చేరికలు ఎక్కువగా చేయాలని భావిస్తున్నారు.

# బీఆర్ఎస్ నేతలవి మొసలి కన్నీరు..

### కుట్రలో భాగంగానే బీఆర్ఎస్, ప్రవీణ్ కుమార్ గురుకుల బాట....
### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్‌పల్లి, నవంబర్ 30 (వెలుతురు):**
గతంలో మెస్ చార్జీలు అద్దెలు చెల్లించని బిఆర్ఎస్ నేతలు రాజకీయం చేస్తూ మొసలి కన్నీరు కారుస్తున్నారని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. శనివారం గాంధీభవన్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనని చూసి ఓర్వలేక ఏదో ఒక రకంగా దెబ్బతీయాలని బిఆర్ఎస్ నేతలు ఫార్మ్ హౌస్ లో కూర్చొని గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ కుట్రలకు, అధికారులపై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యేల కొనుగోలు ఫాం హౌస్ కుట్ర వర్క్ ఔట్ కాలేదని ఇప్పుడు కేసిఆర్ ఫార్మ్ హౌస్ లో కూర్చొని గురుకులాల్లో కొందరితో గులాబీ నేతలు కుమ్మకై ఫుడ్ పాయిజన్ కుట్రలు పాల్పడుతున్నారని ఆరోపించారు. గురుకులాల సెక్రెటరీగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఉన్నప్పుడు అద్దె భవనాలన్నీ ఆయన అనుచరులవే అని, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అసలు గురుకులాల బాట ఎందుకు పట్టారో చెప్పాలని డిమాండ్ చేసారు. మీ కుట్రలతో విద్యార్థుల ఉసురు పోసుకోవద్దని ప్రవీణ్ కుమార్ ను హెచ్చరించారు. ప్రవీణ్ కుమార్ ను కేసిఆర్, కేటీఆర్ లు పావుగా వాడుకుంటున్నారని, పెద్ద దొర, చిన్న దొర కుట్రలకు బలి కావద్దని, ప్రభాకర్ రావు విదేశాల్లో తలదాచుకున్నట్లు ప్రవీణ్ కుమార్ కి ఆ పరిస్థితి వస్తుందని అన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఎంతోమంది విద్యార్థులు చనిపోయారని, కనీసం వారి గురించి వాళ్ళ కుటుంబాల గురించి పట్టించుకోలేదు కానీ, ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారని, గతంలో మెస్ చార్జీలు అద్దెలు చెల్లించని వాళ్ళు ఇప్పుడు రాజకీయం చేస్తున్నారని అన్నారు. అన్ని గురుకులాలు ఒకేచోట ఉండాలని ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ప్రభుత్వం తీసుకొస్తుంటే బిఆర్ఎస్ ఫుడ్ పాయిజన్ కుట్రలు చేస్తుందని ఆరోపించారు. గురుకులాల్లో మేస్ చార్జీలు




పెంచాము సౌకర్యాలు పెంచాము పేద వర్గాల పిల్లల భవిష్యత్తు కోసం ఈ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తెస్తూ వారి అభివృద్ధికి పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. సంక్షేమ హాస్టళ్లలో జరుగుతున్న ఘటనల వెనుక ఉన్న కుట్రలను బయటకు తీసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# తెలంగాణ యూత్ డే గోడ పత్రికను ఆవిష్కరించిన శేరి సతీష్ రెడ్డి

**కూకట్‌పల్లి,నవంబర్ 30 (వెలుతురు):**
తెలంగాణ జన సమితి అనుబంధ యువజన సమితి, విద్యార్థి జన సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎర్ర వీరన్న ఆధ్వర్యంలో మలిదశ తెలంగాణ అమరుడు శ్రీకాంతాచారి వర్థంతి సందర్భంగా డిసెంబర్ 3 న బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరగబోయే "తెలంగాణ యూత్ డే" సదస్సు గోడ పత్రికను కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శేరి సతీష్ రెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అమరుల స్ఫూర్తిని మరిచిదన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా అమరుడు శ్రీకాంతాచారి వర్థంతిని తెలంగాణ యూత్ డేగా నిర్వహిస్తున్నాం అన్నారు. ఈ సందర్భంగా నిరుద్యోగుల, యువత సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చే ప్రయత్నం చేశాం అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తాము లేవనెత్తిన జాబ్



క్యాలెండర్ ఏర్పాటు, రెగ్యులర్‌గా ఉద్యోగ నోటిఫికేషన్ల విడుదల, మెస్ బిల్లుల పెంపు, స్కిల్ సెంటర్ల ఏర్పాటు తదితర డిమాండ్లను పట్టించుకోలేదన్నారు. కానీ 10 నెలల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వీటిని పరిష్కరించిందన్నారు. గత పదేళ్ళలో బీఆర్ఏస్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా నిరుద్యోగులను అన్యాయం చేయడమే కాకుండా ఒక లక్షా యాబైవేల ఉద్యోగాలు భర్తీ చేశామని తప్పుడు ప్రచారం చేసుకుందన్నారు. నేడు పది నెలల ప్రజా ప్రభుత్వంలో 50 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. జాబ్ క్యాలెండర్ ద్వారా మరిన్ని నోటిఫికేషన్లను జారీచేస్తుందని పేర్కొన్నారు. గత బీఆర్ఏస్ పాలనలో ప్రయివేటు, ఐటీ రంగాలలో కూడా తెలంగాణ భూమి పుత్రులకు ఉద్యోగాలు దక్కలేదన్నారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి ఈ రంగాలలో ఉద్యోగ ఉపాధి కల్పన మీద దృష్టి పెట్టిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిరుద్యోగులు, యువత తరపున ప్రత్యేక కృతజ్ఞత తెలిపారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలో యువత సమగ్రాభివృద్ధికై ఒక యువజన విధానం రూపొందించాల్సి ఉందని పేర్కొన్నారు. తెలంగాణ స్థానిక యువకులకే పరిశ్రమలలో మెజారిటీ ఉద్యోగాలు దక్కేలా ఒక ప్రత్యేక చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే, గంజాయి, డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రంగా తెలంగాణను నిర్మించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ చౌదరి, శ్రీధర్ చారి, గిరి నాయుడు, రాజు ముదిరాజ్, తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

### చలికాలం దృష్ట్యా సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు
# రగ్గులు, గీజర్లు ఏర్పాటు చేయాలి

### - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ నేత లింగంగౌడ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, నవంబర్ 30 (వెలుతురు):**
చలికాలంను దృష్టిలో పెట్టుకొని సంక్షేమ హాస్టల్లో చదువుకునే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రగ్గులు,స్వెటర్లు పంపిణీ చేయాలని గ్రీజర్లు ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. స్థానిక బీసీ బాలికల వసతి గృహంలో విద్యార్థులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వసతి గృహ విద్యార్థులు చలికి గజగజ వణికిపోతున్నారని చాలాచోట్ల విద్యార్థులకు దుప్పట్లు ఇంకా పంపిణీ చేయలేదని గత సంవత్సరం ఇచ్చిన వాటితోనే సర్దుకుంటున్నారని అవి కూడా నాణ్యతలేనివేనని అన్నారు. చలి ఎక్కువగా ఉన్నందున విద్యార్థులకు రగ్గులు స్వెటర్లు పంపిణీ చేయాలి. అంతేగాకుండా ఉదయం చల్లని నీటితో స్నానం చేయాలంటే విద్యార్థులు చలికి గజ గజ వణికిపోతున్నారని రాష్ట్ర ప్రభుత్వం గీజర్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసుకుట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి బాలికల వసతి గృహ సంక్షేమ శాఖ అధికారి కవిత హాస్టల్ విద్యార్థినులు పాల్గొన్నారు.



# 317 జీవో బాధితులు అందరికీ న్యాయం చేయాలి

### - టీపీటీఫ్ రాష్ట్ర అధ్యక్షులు డిమాండ్

**హైదరాబాద్,నవంబర్ 30 (వెలుతురు):**
కాబినెట్ సబ్ కమిటీ ఇచ్చిన రిపోర్టు మేరకు నేడు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను స్వాగతిస్తున్నాం అని రాష్ట్ర అధ్యక్షులు అనిల్ కుమార్ డిమాండ్.. 317 జీవో ద్వారా అన్యాయం జరిగిన ఇతరు ఉపాధ్యాయ ఉద్యోగులకు కూడా న్యాయం చేయాలి. స్పోస్ కేటగిరీలో సెంట్రల్ హౌస్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కూడా చేర్చాలి. స్థానికత పేరుతో 317లో నష్టం జరిగిన ఉద్యోగ ఉపాధ్యాయులకు కూడా న్యాయం చేయాలని కోరారు.




### సిపిఐ రాష్ట్ర నాయకుడు
# బాల మల్లేష్ మృతి

### సంతాపం ప్రకటించిన రాష్ట్ర సిపిఐ నాయకులు
### రాష్ట్ర సిపిఐ నేతల అకాల మరణాలతో పార్టీ శ్రేణుల్లో విషాదం

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో. నవంబర్ 30:**
తెలంగాణ రాష్ట్ర సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శి బాల మల్లేష్ అకాల మరణం పట్ల తెలంగాణ రాష్ట్ర సిపిఐ నాయకులు తీవ్ర విచారం వ్యక్తంచేశారు, కాగా గత రెండు రోజుల క్రితం సిపిఐ నేత ఖమ్మం జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి పోటు ప్రసాద్ గుండె పోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే సిపిఐ రాష్ట్ర నేత బాల మల్లేష్ మృతి తో సిపిఐ పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రజల పక్షాన పోరాడుతున్న నేతలు అకస్మాత్తుగా ఇద్దరు నేతలు మృతి చెందడంతో పార్టీ నేతలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కాగా పేద ప్రజల ఆశాజ్యోతి నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు పార్టీ నాయకుడు బాల మల్లేష్ అకస్మాత్తుగా మరణించడం చాలా బాధాకరం తన చిన్నతనం నుండి ఏ ఐ ఎస్ ఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా బాల మల్లేష్ అనేక బాధ్యతలు నిర్వహించి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో అనేక మంది పేదల ఇళ్ల స్థలాల కోసం భూ పోరాటాలు నిర్వహించి వేలాది మందికి పట్టాలు ఇల్లు ఇప్పిచ్చిన ఘన చరిత్ర కలిగిన నాయకుడు ఆయన మరణం జీర్ణించుకోలేనిదని సిపిఐ నాయకులు ఆయనకు జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.



# ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన అవసరం : డాక్టర్ రఘు నాథ్ స్వామి

## - ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అవగాన కార్యక్రమం

**వెలుతురు, మేడ్చల్ మల్కాజ్ గిరి, నవంబర్ 30:** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా, ప్రజలకు హెచ్.ఐ.వి/ఎయిడ్స్ గురించి అవగాహన కల్పించడం మరియు వ్యాధి వ్యాప్తిని తగ్గించడంపై దృష్టి పెట్టడం అత్యంత ముఖ్యమైన అంశం. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా టి రఘునాథ్ స్వామి మాట్లాడుతూ ఎయిడ్స్ (అధికారహీనత వ్యాధి) అనేది హెచ్.ఐ.వి (హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్) వల్ల సంభవించే వ్యాధి అని, ఈ వైరస్ మన శరీరంలో ఇమ్యునిటీ వ్యవస్థపై దాడి చేస్తుంది, తద్వారా శరీరం సాధారణ సానుకూల వ్యాధులతో కూడా పోరాడలేని స్థితికి చేరుకుంటుందన్నారు,

రక్త మార్పిడి ద్వారా (సురక్షితమైన రక్త పరీక్షలు చేయని సందర్భాల్లో). అజాగ్రత్తగా ఉపయోగించిన సూదులు, లేదా ఇతర వైద్య పరికరాల ద్వారా హెచ్.ఐ.వి సోకిన వ్యక్తితో రక్షణ లేని శారీరక సంబంధం ద్వారా.

హెచ్.ఐ.వి కలిగిన తల్లి నుండి బిడ్డకు గర్భంలో, ప్రసవ సమయంలో, లేదా పాలు తాగించేటప్పుడు వ్యాప్తి చెందుతుందని తెలిపారు.

ఎయిడ్స్ కి మందులేదని నివారణ ఒకటే మార్గం ,సురక్షిత రక్త మార్పిడి రక్తాన్ని తీసుకునే ముందు హెచ్.ఐ.వి పరీక్షలు చేయండి. కండోమ్‌ల వాడకాన్ని పాటించడం ద్వారా వైరస్ వ్యాప్తి



నుండి రక్షణ పొందవచ్చు.

వాడిన సూదులను మళ్లీ ఉపయోగించకూడదు. గర్భిణీ స్త్రీలు హెచ్.ఐ.వి పరీక్షలు చేయించుకోవడం మరియు వైద్య సలహాలు తీసుకోవడం అవసరమని వైద్య అధికారి రఘు నాథ్ స్వామి తెలిపారు,ఎయిడ్స్ సోకినవారిని వివక్షతో చూడటం సరికాదు. వారికి మానవత్వంతో సహాయం చేయాలి. సమాజంలో హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన పెంచడమే మన అందరి బాధ్యత అని తెలిపారు.

ప్రతి ఒక్కరూ ఈ సందేశాన్ని గమనించి, వ్యక్తిగతంగా మరియు సామూహికంగా హెచ్.ఐ.వి వ్యాప్తిని నివారించేందుకు కృషి చేయాలని కోరుకుంటున్నాము, ఎదైనా సందేహం ఉంటే సమీప బస్తీ / పల్లె దవాఖాన, ప్రాథమిక / పట్టణ ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ / ఏరియా / జిల్లా కేంద్రం ఆసుపత్రులలో రక్త పరీక్షలు చేయించుకోవాలని , లేదా 1097 అనే టోల్-ఫ్రీ నంబర్‌కు సంప్రదించి, ఎలాంటి సందేహాలు లేదా వైద్య సహాయం కోసం మరియు సంబంధిత విషయాలపై స్పష్టత కోసం సహాయం పొందవచ్చు వ్యక్తి ఒక్క వివరాలు గోప్యంగా ఉంటాయని తెలిపారు.

ఈ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం మనకు ఆరోగ్యవంతమైన జీవన విధానం పాటిస్తాం అని ప్రతిజ్ఞ చేయాలని జిల్లా హెచ్ఐవీ మరియు కుష్టురోగ కార్యక్రమ అధికారి డాక్టర్ శ్రీదేవి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు. వైద్య సిబ్బందితో పాటు ఇతరులు పాల్గొన్నారు.



# మూడ్చింతల పిహెచ్‌సి డాక్టర్ పదవి విరమణ

## కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వైద్య అధికారి రఘు నాథ్ స్వామి

**వెలుతురు, మేడ్చల్ మల్కాజ్ గిరి, నవంబర్ 30:** మూడ్చింతలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భారత సత్య నారాయణ పదవీ విరమణ వేడుకలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ టి. రఘునాథస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా, డాక్టర్ రఘునాథస్వామి మాట్లాడుతూ, భారత సత్యనారాయణ ఆరోగ్యశాఖ చేసిన సేవలను కొనియాడారు, ఆయన ఆరోగ్య రంగంలో ప్రజలకు అందించిన నిస్వార్థ సేవలు ప్రశంసనీయమని, ఆయన పనితనం స్ఫూర్తిదాయకమని గుర్తుచేశారు. పదవి విరమణ పత్రాన్ని అందచేసి సన్మానం చేశారు, డాక్టర్ రఘునాథస్వామి, భారత సత్యనారాయణ, పదవీ విరమణ తరువాత కూడా ఆయన ఆరోగ్యానికి, ఆనందకర జీవితానికి శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో మరింత సేవ చేయడానికి వీలు కల్పించేలా ఆయన అనుభవాలనుఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కీసర డివిజన్ డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సత్యవతి, మూడ్చింతలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ దామయంతి, అబ్రహాం, కాశీరాంతదితరసిబ్బందిపాల్గొన్నారు.

# ఖేడ్ మున్సిపాలిటీ 6వ వార్డులో పర్యటించిన ఎంఐఎం అధ్యక్షులు మోహీద్ పటేల్.

**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 30:** సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మోహీద్ పటేల్ పర్యటించారు. ఈ సందర్భంగా మోహీద్ పటేల్



వార్డులోని మురికికాలువలు, విద్యుత్ స్తంభాలు మరియు ఇతర సమస్యలను నారాయణఖేడ్ సానిటేషన్ ఇన్‌స్పెక్టర్ మరియు వార్డ్ అధికారులతో కలిసి పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మోహీద్ పటేల్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం ప్రధాన కార్యదర్శి మజర్, అహద్ పటేల్, సానిటేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, వార్డ్ అధికారులు పండారి, నయోమ్, వినయ్, కాలనీ వాసులు ఖుదూస్ తదితరులు పాల్గొన్నారు.






# శరీరం ఇంధనం లాంటిది..

**మేడిపల్లి, వెలుతురు:** పీర్జాదిగూడ కార్పొరేషన్ ఉప్పల్ డిపో పరిదిలోని శ్రీచైతన్య హై స్కూల్లో శనివారం ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపాల్ సామ అశోక్ రెడ్డి మాట్లాడుతూ సాంస్కృతిక వారసత్వాన్ని రేపటి తరానికి తెలియజేయడం కోసం ఫుడ్ ఫెస్టివల్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. మానవ శరీరం యంత్రం లాంటిదని,ఇంధనం లేకపోతే యంత్రం ఎలా పనిచేయ లేదో..అలాగే మానవ శరీరం కూడా ఆహారం లేకపోతే పని చేయడం అధునిక జీవనశైలి కారణంగా ఎటువంటి ఆహారాన్ని తీసుకుంటున్నామో నియంత్రణ లేకుండా పోయిందన్నారు. ఆహారపు అలవాట్లపై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించామన్నారు. ఈ వేడుకల్లో సుమారు రెండువందల మంది ఒకటవ తరగతి నుంచి తొమ్మిది వరకు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొని వందరకాల ఆహార పదార్థాలను, 50కి పైగా పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తయారు చేసి ప్రదర్శించారు.

ఈ విద్యార్థులు అల్పా హారం,పండ్లు, మధ్యాహ్నాభోజనం,స్వీట్లు తినుబండారాలను తీసుకొ చ్చారు. ఫుడ్ ఫెస్టివల్ను తిలకించేందుకు విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు,పరిసరకాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ సామ అశోక్ రెడ్డి విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. మద్యాహ్నా వెజ్ బిర్యాని ప్రదమ బహుమతులు ఎన్. తరుణ్,నీరజ్ నంద,ద్వితీయ

**విద్యార్థులకు పౌష్టికాహారం అవసరం**

**ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ సామ అశోక్ రెడ్డి**

బహుమతి స్వీట్లలో నిక్రాంత్,శ్రేష్ట,స్నాక్స్ లో తృతీయ బహుమతి యెక్షిత్,ప్రణవిలు గెలుపొందారు. వైస్ ప్రిన్సిపాల్ సామ శోభారాణి, అభిషేక్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.





## కిరాణం షాప్‌ను ప్రారంభించిన చిలువేరు సమ్మిగౌడ్

**కేసముద్రం, వెలుతురు నవంబర్ 30:**
కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సమీపంలో వేల్పుల మరియ- యాకయ్య దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అభిషేక్ లక్ష్మి కిరాణం నూతన షాపును సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపు నిర్వాహకులకు లాభాలను సమకూర్చేలా భగవంతుడు సహకరించాలని వేడుకున్నారు. సరసమైన ధరలకే నాణ్యమైన వస్తువులు ఇచట లభిస్తాయని ఈ అవకాశాన్ని గ్రామంలోని ప్రజలందరూ సద్వినియోగ పరుచుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

ఈకార్యక్రమంలో సమ్మె గౌడ్ ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నర్సయ్య, ఎర్రం శెట్టి అశోక్,బబ్బురు ఉప్పలయ్య,మోడం రాజు,ఎస్కే జానీ, వెలుగొండ కరుణాకర్, బత్తుల నరేష్,బిర్రు సుదర్శన్,గుండాల కృష్ణస్వామి,భద్రయ్య, ఎండి సైదులు,గంధం వెంకన్న, గంధసిరి యాదగిరి,వేల్పుగొండ అశోక్,వేముల నవీన్, లాజరు,గుర్రాల భద్రయ్య, గంధం సంతోష్,శ్రీనివాస్, సురేష్,యాకయ్య, కంచకట్టయ్య,కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చుక్కల శ్రీనివాస్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

**గోదావరిఖని, నవంబర్ 30, (వెలుతురు):**
రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 13వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చుక్కల శ్రీనివాస్, అమ్మ, మరణించగా వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబ సబ్యులను ఓదార్చి, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్, పరామర్శించారు.



ఈ కార్యక్రమంలో 13 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## గోదావరిఖని ప్రెస్‌క్లబ్ బాయ్‌కి 50 కిలోల రైస్ బ్యాగ్‌లను అందజేసిన లయన్స్ క్లబ్ ఆఫ్, స్ఫూర్తి సభ్యులు పొలంపల్లి గంగరాజు, హేమలత దంపతులు

**గోదావరిఖని, నవంబర్ 30, (వెలుతురు):**
సేవా మార్గంలో ముందుకు సాగుతూ పేదలకు, అభాగ్యులకు అండగా నిలుస్తున్న లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి సేవలు అభినందనీయమని సీనియర్ పాత్రికేయులు దయానంద్ గాంధీ అన్నారు.

గోదావరిఖని ప్రెస్ క్లబ్ భాయ్ దస్తగిరి గత కొన్ని సంవత్సరాలుగా కిడ్నీ వ్యాధితో




బాధపడుతూ డయాలసిస్ పై జీవిస్తూ వస్తున్నారు. ఈ మేరకు దస్తగిరి ఆర్థిక స్థితిని తెలుసుకొని శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి ఆధ్వర్యంలో లయన్ మెంబర్ పోలంపల్లి గంగరాజు హేమలత దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా 50 కిలోల రైస్ బ్యాగులను అందజేశారు. అలాగే శీతాకాలం సందర్భంగా వీది నిరాశ్రయులకు బ్లాంకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి దయానంద్ గాంధీ, గోదావరిఖని స్ఫూర్తి ప్రధానకార్యదర్శి మామిడిపల్లి శ్రీధర్ మాట్లాడుతూ గోదావరిఖని వాసులంతా మంచి సేవా దృక్పథం కలిగిన వారని, ఆపదలో ఉన్న సాటి మనిషి సహాయం చేసే హృదయం కలిగిన వారని అన్నారు. తమ పెళ్ళిరోజున ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నవారికి సహాయం చేయాలన్న మంచి ఆలోచన వచ్చిన గంగారాజు - హేమలత దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు.
ఈ కార్యక్రమంలో గోదావరిఖని స్ఫూర్తి అధ్యక్షులు నార్ల ప్రసాద్,కోశాధికారి కోదాటి ప్రవీణ్, జయప్రకాశ్ చౌడ, గుంత వినోద్,సంధినేని గోపాలరావు, కొలిపాక సతీష్, నల్లమాసు మల్లికార్జున్, పోలంపల్లి గంగరాజు, రెడ్డి రవీందర్ రెడ్డి, పాల్గొన్నారు.

## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌కు కృతజ్ఞతలు తెలిపిన తుంగతుర్తి మార్కెట్ కమిటీ సభ్యులు

**వెలుతురు న్యూస్, నూతనకల్ నవంబర్ 29:**
తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి మరియు కమిటీ మెంబర్లు ఈరోజు మర్యాదపూర్వకంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ను కలిసి తమ ఎన్నికకు సహకరించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి మరియు వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జటంగి లింగయ్య, కారింగుల యాకసాయిలు, బత్తుల నాగమల్లు ,



కొమ్ము వెంకన్న,బానోత్ శ్రీను ,పాక అమృతమల్లు, నసీమూన్నిసా బేగం,సగ్గం నరసయ్య, వాసం వెంకన్న, భూక్య మధు. ఈ సందర్భంగా మార్కెట్ పాలకవర్గాన్ని ఎమ్మెల్యే మందుల సామేలు ప్రత్యేకంగా అభినందించాడు.

# గ్రామాలకు చెరువులే ప్రాణాధారం

- మునుగోడు నియోజకవర్గంలో చిన్న నీటి వనరులను పటిష్టం చేయడానికి సమగ్ర ప్రణాళిక
- ప్రతి వర్షపు చినుకును ఒడిసిపట్టి చెరువులకు మళ్లించాలి
- గొలుసుకట్టు చెరువుల లింకు నాళాలను పునరుద్ధరించాలి
- వర్షపు నీటితో ప్రతి చెరువు నిండేలా చూడాలి
- మునుగోడు నియోజకవర్గ నీటి వనరులు వాటి లభ్యత, ఉపయోగంపై ఇరిగేషన్ అధికారులతో మండలాల వారీగా సమీక్ష నిర్వహించిన రాజ్ గోపాల్ రెడ్డి



**మునుగోడు వెలుతురు నవంబర్ 30:**
మునుగోడు నియోజకవర్గంలో చిన్న నీటి వనరులను పటిష్ట పరచడానికి సమగ్రమైన కార్యాచరణ రూపొందించి పనులను మొదలుపెట్టాలని నీటిపారుదల శాఖ అధికారులతో హైదరాబాదులోని తన నివాసంలో సమీక్ష నిర్వహించారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఈ భూమి మీదనే అత్యధిక ఫ్లోరైడ్ రక్కసివున్న ప్రాంతం మునుగోడు నియోజకవర్గమని ఇక్కడ కురిసే ప్రతి నీటిబొట్టును ఒడిసిపట్టి చెరువులకు మళ్ళించినట్లయితే భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయం కొంత మెరుగుపడే అవకాశం ఉందని అన్నారు...

నియోజకవర్గంలో ఉన్న 669 చెరువుల్లో గొలుసు కట్టు చెరువులకు నీరు వచ్చే ఫీడర్ ఛానల్ లను పటిష్టం చేయడంతో పాటు ఆయా చెరువులలో పేరుకుపోయిన పూడికను తీయడం, కట్టలను పటిష్టం చేయడం లాంటి పనులను విడతల వారీగా పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను కోరారు... దానికోసం డిసెంబర్ నెలలో చెరువులను పటిష్టం చేయడానికి సైట్ సర్వే పూర్తి చేసి అంచనాలు రూపొందించే పని పూర్తి చేయాలన్నారు... జనవరి మాసం నుండి జులై మాసం వరకు ఆరు నెలల్లో ఎంపిక చేసిన చెరువులను పటిష్టం చేయాలన్నారు... వర్షాకాలం రావడానికి ముందే చెరువులను పటిష్టపరిచేలా ప్రణాళికలు ఉండాలని కోరారు.

భూగర్భ జలాలను పెంచడానికి చెరువులతోపాటు వాగులపై ఎన్ని చోట్ల మత్తడి( మట్టితో నిర్మించే మినీ చెక్ డ్యాం) నిర్మాణాలు చేపట్టాలి... వాగులపై ఎన్ని చోట్ల చెక్ డ్యాములు నిర్మించాలి, వెల్మకన్నె, శేషలేటి వాగు ఫీడర్ ఛానల్ పనుల పునరుద్ధరణ, గొలుసు కట్టు చెరువులతో పాటు మిగతా చెరువులలో నీటిని నింపడానికి కావలసిన వనరులను, చేపట్టాల్సిన పనులపై ఈ సమీక్ష సమావేశంలో చర్చించారు.

మండలాల వారిగా కమిటీలు ఏర్పాటు చేస్తానని ఆ కమిటీల ద్వారా నీటిపారుదల అధికారులు సమన్వయం చేసుకుంటూ వర్షాకాలం వచ్చే సమయానికి ఎంపిక చేసిన చెరువులను నిర్దేశిత సమయంలో పూర్తిచేసేలా అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు... విడతల వారీగా మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 669 చెరువులను పటిష్ట పరచాలన్నారు.

ఈ సమీక్ష సమావేశంలో నల్గొండ జిల్లా నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ వి అజయ్ కుమార్, ఎస్ ఈ లు వెంకటేశ్వర్లు, శ్రీధర్, ఈఈ లు మనోహర్, ఎలమందయ్య, రాములు తో పాటు ఆయా మండలాల డీఈ లు జేఈలు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి ప్రజాపాలన పథకాలపై కళాజాత ప్రదర్శన

**సూర్యాపేట నవంబర్ 30,వెలుతురు న్యూస్ :**
సూర్యాపేట మండల పరిధిలోని కేసారం, కసరబాధ,తాళ్ల ఖమ్మంపహాడ్, గ్రామాలలో ప్రతి ఇంటికి ప్రజా పాలన పథకాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీమ్ లీడర్ వేముల శ్రవణ్ అన్నారు ఏడాది పాలన పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ మరియు సమాచార పౌర సంబంధాల అధికారి ఆదేశాల ప్రకారం జిల్లా లోనీ ప్రతి గ్రామం లో ప్రతి మండలం మూడు నుంచి ఐదు గ్రామాలలో కళా జాత ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు చెప్పారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ఆరు గ్యారంటీలలో ప్రతి మహిళ ఉచిత



బస్ ప్రయాణం చేయడంతో ప్రతి మహిళ కండ్లలో ఆనందం కనబడు తుందని తెలిపారు. ప్రతి మహిళకు ఐదు వందల సబ్సిడీ గ్యాస్ సిలిండర్‌ను అందించడం జరుగుతుందని అర్హులైన పేదలకు ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేయడం జరుగుతుందని, రైతులకు రైతు భరోసా పేరుతో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడం జరుగుతుందని అన్నారు.

గృహ జ్యోతి పథకంతో ప్రతి ఇంటికి రెండు వందల యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు స్కిల్ యూనివర్సిటీతో రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు, గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరు ఈ పథకాలు అందుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు సాంస్కృతిక సారధి జిల్లా ప్రధాన కార్యదర్శి గంట బిక్షపతి, జిల్లా ఉపాధ్యక్షుడు పల్లెల రాము,పల్లెల లక్ష్మణ్,కుందమల్ల నాగలక్ష్మి, ఒంటెపాక ప్రియంక, నెమ్మాది ప్రవంతి, మేడి ప్రియదర్శిని, మేడి ఇంద్రజ తదితరులు పాల్గొన్నారు

# ఉప్పలగట్టుపై వెలిసిన వీరభద్రస్వామి ఘాట్ రోడ్డు ప్రారంభించిన కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి సతీమణి

**గట్టుప్పల వెలుతురు నవంబర్ 30:**
నల్గొండ జిల్లా గట్టుప్పల మండల కేంద్రమునకు ఆనుకొని ఉన్న ఉప్పలగట్టు పై వెలిసిన పురాతన చరిత్రగలిగిన విరభద్ర స్వామి దేవాలయమునకు వెళ్లడానికి రవాణా సౌకర్యం లేక భక్తులు మహాశివరాత్రి పర్వదిన పండుగ సందర్భంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ బండరాళ్లపై నడుచుకుంటూ వెళ్లేవారు. రోడ్డు రవాణా సౌకర్యం వేయాలని ఎన్నో సంవత్సరాలుగా గ్రామస్తులు భక్తులు ప్రభుత్వాలకు విజ్ఞప్తులు చేసినారు అయినా పరిష్కారం కాలేదు మునుగోడు బై ఎలక్షన్ సమయంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఘాట్రోడ్ నిర్మాణమునకు హామీ ఇచ్చారు. అందులో భాగంగానే ఘాట్ రోడ్డు నిర్మాణమునకు మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు ఘాట్ రోడ్డు నిర్మాణమునకు ఐదులక్షల రూపాయలు సొంత డబ్బులు అదేవిధంగ ఐదులక్షల రూపాయలు ఎమ్మెల్యే నిధులనుండి మరియు గట్టుప్పల గ్రామ భక్తులు విరాళాలు ఇచ్చినారు.

ఈ నిధులతో ఘాట్ రోడ్డు నిర్మాణం చేపట్టి పూర్తి చేసినారు. కొండపై వెలసిన వీరభద్ర స్వామినీ దర్శించుకోవ డానికి ఈఘాట్ రోడ్డును కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి గారి సువర్ణస్తాలతో శనివారం రోజున ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గట్టుప్పల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నామని జగన్నాథం, మునుగోడు నియోజకవర్గం సీనియర్



కాంగ్రెస్ నాయకులు కంచుకట్ల సంపత్, గట్టుప్పల మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రావుల రమేష్, నామని బుచ్చయ్య చెరుపల్లి సత్యనారాయణ, చెరువు పెళ్లి ఆంజనేయులు, షణ్ముఖి, గట్టుప్పల తాసిల్దార్ రాములు, గట్టుప్పల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గుత్తా వెంకటరెడ్డి, కంచుకట్ల సుభాష్ రాష్ట్ర కన్వీనర్ ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి తెలంగాణ రాష్ట్రం, దోర్నాల అంజయ్య, దండు యాదగిరి రెడ్డి, సామల యాదయ్య పూజారి తదితరులు పాల్గొని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మరియు కోమటిరెడ్డి లక్ష్మి గారికి భక్తులు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.





# సర్వీస్ రోడ్డు వెడల్పు తగ్గిస్తూ నిర్మాణాలు

**ఫ్లైఓవర్ కోసం నిర్మిస్తున్న డ్రైనేజీలో అవకతవకలు**

**భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఆర్డీవోకి వినతి**

**చౌటుప్పల్ మండలం వెలుతురు నవంబర్ 30:**
చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఫ్లైఓవర్ నిర్మాణంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్డుతో పాటు డ్రైనేజీ నిర్మాణాలు జరుగుతున్నాయి. ప్రారంభమైన డ్రైనేజీ నిర్మాణ పనులలో ఎలాంటి ప్రమాణాలు పాటించకుండా వారు ఇష్టానుసారంగా నిర్మాణాలు చేస్తున్నారు. భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ అద్వర్యంలో ఆర్డీవోకి వినతి పత్రాన్ని అందజేశారు.

భారతీయ జనతా పార్టీ మునుగోడు నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ రాబోవు రోజులలో ఫ్లైఓవర్ కి ఇరువైపులా నిర్మించే సర్వీస్ రోడ్డులల్లో కొన్ని చోట్ల ఒకే వాహనం,మరికొన్ని చోట్ల రెండు వాహనాలు మాత్రమే వెళ్ళడానికి వీలు ఔతుంది. గతంలో ఉన్న సర్వీస్ రోడ్డుకన్నా తక్కువ వేడెల్పుతో నిర్మాణాలు జరుగుతున్నాయి. సర్వీస్ రోడ్డుకు దగ్గరగా ఉన్న వ్యాపారస్థులు చేస్తున్న ప్రలోభాలకు లోనై ప్రమాణాలు లేని నిర్మాణాలు చేస్తున్నారు. భవిష్యత్ లో వాహన దారులు తీవ్ర ఇబ్బదులకు గురవుతారు. అదేవిధంగా భారీగా ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతాయి.

నిర్మాణాలు చేస్తున్న కాంట్రా క్టర్‌ను తొలగించాలి. ఆ.ర్డీ.ఓ పరిశీలన చేసి సంబంధిత అధికారు లతో మాట్లాడి డీ.పీ.ఆర్ కి అనుగుణంగా పనులు చెప్ప టాలని బీజేపీ మున్సిపాలిటీ పక్షాన కోరారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రమణగుని శంకర్, జిల్లా కార్యదర్శులు బత్తుల జంగ య్య గౌడ్ ,ఆలే చిరంజీవి , చౌటుప్పల్ మున్సిపల్ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, బీజేపీ మండల అధ్యక్షుడు చీముకానీ మల్లేశం,చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షుడు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, దాసోజు బిక్షమాచారి, ముత్యాల భూపాల్ రెడ్డి, ఉడుగు వెంకటేశం, ఎల్లంకి పాండు , ఉబ్బు బుచ్చయ్య, కడారి ఐలయ్య, లింగాల వెంకటేష్, పర్ని శ్రీను రెడ్డి, కొండూరు దుర్గయ్య, గోశిక పురుషోత్తం మునగాల మహేందర్ రెడ్డి, కానుగు కొండల్ , బత్తుల మహేష్, ఉష్కాగుల నాగరాజ్, గోశిక నరహరి తదితరులు పాల్గొన్నారు.

వెలుతురు 




### ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం పురస్కరించుకొని
# డిగ్రీ కళాశాల విద్యార్థులు ర్యాలీ

**గోదావరిఖని, నవంబర్ 30, (వెలుతురు):**
ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినంను పురస్కరించుకొని రేపు ఆదివారం సెలవు అయినందున ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రామగుండం వారు శనివారం, ర్యాలీ నిర్వహించి తదనంతరము సమావేశం జరిపించినారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య , ఆరోగ్యశాఖ అధికారి పెద్దపల్లి డాక్టర్ జి .అన్న ప్రసన్న కుమారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వీరు మాట్లాడుతూ ఈ సంవత్సరం థీమ్ "టేక్ ద రైట్స్ పాత్" అనగా ఎయిడ్స్ వ్యాధి వచ్చిన వారి హక్కులను కాపాడుతూ వారి ద్వారా వ్యాది ఇతరులకు సోకకుండా చూద్దాం. వ్యాధి సోకిన వారు హెచ్. ఐ.వి. సోకే అవకాశం ఉన్న ఇతర దుర్బలుల హక్కులను కాపాడినపుడు వారు సరికాని సంపాదన మార్గాలకు పోకుండా ఉంటారు తద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు బోధనేతర సిబ్బంది డాక్టర్ కె.వి.సుధాకర్ రెడ్డి ప్రోగ్రాం ఆఫీసర్ హెచ్ ఐ విఎయిడ్స్ స్కాట్ వాలంటీర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## జిఎం కమిటీ సభ్యునిగా ఎన్నికైన మదన మహేష్ శుభాకాంక్షలు తెలిపిన ఎఐటియుసి నాయకులు

**గోదావరిఖని నవంబర్ 30 (వెలుతురు):**

రామగుండం డివిజన్ఓసిపి-5 నుండి ఏఐటియుసిజిఎం కమిటీ సభ్యునిగా నియమితులై శనివారం స్ట్రక్చర్ సమావేశంలో పాల్గొంటున్న ఏ ఐ టియుసి ఆ జి1 వైస్ ప్రెసిడెంట్ మాదన మహేష్ కి జీడికే 11 ఇంక్ లైన్ మైన్ నాయకులు & మైన్ ఇంచార్జ్ సిద్ధమల రాజు ఫిట్ సెక్రటరీ నాయిని శంకర్ అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ గోడిశల నరేష్ మరియు అన్ని కమిటీల సభ్యులు కార్యకర్తలు కార్మికుల తరపున శుభాకాంక్షలు తెలిపారు.

## న్యాయవాదులకు, కుటుంబ సభ్యులకు హెల్త్ క్యాంప్ నిర్వహించిన సిగ్మా హాస్పిటల్

**గోదావరిఖని నవంబర్ 30 (వెలుతురు):**
గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం గోదావరిఖనిబార్ అసోసియేషన్ హాల్లొ సిగ్మా హాస్పిటల్ వారితో న్యాయవాదులకువారి కుటుంబ సభ్యులకు కోర్ట్ సిబ్బందికి వారి ఆరోగ్యం కొరకు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టి శ్రీనివాస్ రావు ప్రిన్సిపాల్



జూనియర్ సివిల్ జడ్జి ఎన్ వెంకట్ సచిన్ రెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులుదౌతం సతీష్ ప్రధాన క్యార్యదర్శి జవ్వాజి శ్రీనివాస్ కమిటీ మెంబెర్స్ సీనియర్ జూనియర్ మహిళా నాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నరు.న్యాయ మూర్తి మాట్లాడుతూ ప్రతివారు కుడా ప్రతి 6 నెల ఒక్కసారి మెడికల్ చెకవ్ చేసుకొని ఆరోగ్యాని కాపాడుకోవాలని తెలిపారు.

## ఫుడ్ పాయిజన్ నిరసిస్తూ ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం

**గోదావరిఖని, నవంబర్ 30, (వెలుతురు):**
రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్, ఘటనలను నిరసిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు, ఏ ఎస్ ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పి డి ఎస్ యు, పిలుపుమేరకు శనివారం, రామగుండం పార్శ్వమకు ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలు బందును నిర్వహించారు. నిరసన తెలిపారు, ఏఐఎస్ఎఫ్, జిల్లా నాయకులు ప్రీతం, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న వరుస ఫుడ్ పాయిజన్ నిరసనగా ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా బంధు తీర్పు ఇవ్వడం జరిగిందని, రామగుండం పాశం ప్రాంతంలోని ప్రభుత్వ విద్యాసంస్థలు బంద్ విజయ




వంతం చేశారని తెలిపారు. రాష్ట్రంలో గురుకులలో, సంక్షేమ హాస్టల్లో ఉన్నత అధికారుల పర్యవేక్షణ లేనందువలన ఈ ఘటనలు జరుగుతున్నాయని ఆయన పేర్కొ న్నారు. రాష్ట్రంలో వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందిం చడం లేదన్నారు. ఈ వరుస సంఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలన్నారు. లేనిపక్షంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉద్ధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## చెన్నూరు శాసనసభ్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు

**గోదావరిఖని, నవంబర్ 30, (వెలుతురు):**
చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్, జన్మదిన వేడుకలను, శనివారం, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పాకాల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక గోదావరిఖని చౌరస్తాలో జన్మదిన వేడుకలు నిర్వహిం చడం జరిగినది, ఈ కార్యక్ర




మానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి రామగుండం శాసన సభ్యుడు రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ చేతుల మీదుగా కేక్ కటింగ్ చేసి నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి పాల్గొన్నవారు పి.మల్లికార్జున్, కాల్వ లింగస్వామి, మహంకాళి స్వామి, దిటి బాలరాజు, మల్లేష్ యాదవ్,ఆశ్వపతి శివప్రసాద్, నర్సింగ్, తిప్పారపు శ్రీనివాస్, అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరుబాటకు సిద్ధమైన బిజెపి

### డిసెంబర్ 2 నుండి ప్రజల్లోకి వెళ్లే విధంగా కార్యక్రమాలు...
### నియోజకవర్గాల్లో బహిరంగ సభలు...
### ముఖ్య కార్యకర్తల సమావేశంలో కరీంనగర్, మానకొండూరు నియోజకవర్గ నేతలు....

**కరీంనగర్ జిల్లా, నవంబర్ 30, (వెలుతురు న్యూస్):**
కాంగ్రెస్ ఆచరణ సాధ్యం కానీ హామీలతో ప్రజలను నమ్మించి మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలల కాలం కావస్తున్న ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని సక్రమంగా నెరవేర్చలేదని బిజెపి ఆరోపిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరుబాటకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు కరీంనగర్, మానకొండూరు నియోజకవర్గాల బిజెపి నాయకులు తెలిపారు. శనివారం రోజున కరీంనగర్, మానకొండూరు నియోజకవర్గాల బిజెపి ముఖ్య నేతల సమావేశాలు ఆయా నియోజకవర్గ కేంద్రాలలో జరిగాయి. మానకొండూరు నియోజకవర్గం సమావేశానికి హాజరైన బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కరివేద మహిపాల్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డిలు, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ సమావేశానికి హాజరైన మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారా యణరావు, అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ లు మాట్లాడుతూ అడ్డగోలు హామీలతో, 100 రోజుల్లో ఆరూ గ్యారంటీలు అమలు చేస్తామని ప్రజలను నమ్మించి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి



వచ్చి వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్న ఏ ఒక్క హామీ ని సక్రమంగా పూర్తి చేయలేక పోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై ప్రజల్లో తీవ్ర అసహనం , వ్యతిరేకత ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాన్ని, వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టడానికి బిజెపి డిసెంబర్ 2 నుండి పోరుబాటకు సిద్ధమవుతుందని తెలిపారు. అందులో భాగంగా రెండవ తేదీ నుండి నియోజకవర్గ వ్యాప్తంగా వాహన ర్యాలీలు నిర్వహించి, అనంతరం నియోజకవర్గ కేంద్రంలో బహిరంగ సభలు చేపట్టినట్లు తెలిపారు. మాన కొండూరు బహిరంగ సభ డిసెంబర్ ఐదో తారీఖున ఉంటుందని చెప్పారు. మానకొండూరు నియోజకవర్గంలో జరిగిన సమా వేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి, జిల్లా అధికార ప్రతినిధి, ప్రోగ్రాం కోకన్వీనర్



అలివేలు సమ్మిరెడ్డి , స్టేట్ కౌన్సిల్ మెంబర్ దండు కొమరయ్య, మండల అధ్యక్షులు, కొలిపాక రాజు, శంకర్, అనిల్, గడ్డం అరుణ్, తిరుపతి రెడ్డి, సోన్నాకుల శీను, తిరుపతి, కరీంనగర్ నియోజకవర్గ సమా వేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు క్రిరమేష్, ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి , కార్పొరేటర్ పెద్దపల్లి జితేందర్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు సోమిడి వేణు , జిల్లా అధికార ప్రతినిధులు సిద్ధి సంపత్, ఎడమ సత్యనారాయణ రెడ్డి, బల్బీర్ సింగ్, అవదుర్తి శ్రీనివాస్, రతన్, నరహరి లక్ష్మారెడ్డి, అనిల్, బాలు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘించిన తిరుమల బార్ అండ్ రెస్టారెంట్ మీద కఠిన చర్యలు తీసుకోవాలి:డివైఎఫ్ఐ

### పోలీసు నిబంధనలు వీళ్లకు వర్తించవా ?
### అర్ధరాత్రి వరకు విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు ?
### తిరుమల బార్ అండ్ రెస్టారెంట్ లైసెన్స్ వెంటనే రద్దు చేయాలి.

**గోదావరిఖని, నవంబర్ 30, (వెలుతురు న్యూస్):**
గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో లా అండ్ ఆర్డర్ ప్రజల శాంతి భద్రతల దృశ్య పోలీసు అధికారులు రాత్రి 11 తర్వాత ఎటువంటి దుకాణాలు వైన్స్ మరియు బార్ అండ్ రెస్టారెంట్లు వ్యాపారాలు నిర్వహించకూడదని చెప్పిన వారి ఆదేశాలను ఉల్లం ఘించి అర్ధరాత్రి వరకు కూడా మద్యం అమ్మకాలు నిర్వహించిన తిరుమల బర్ అండ్ రెస్టారెంట్ పైన కఠిన చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య, డివైఎఫ్ఐ, పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కొంటు సాగర్, డిమాండ్ చేశారు.




ఈ సందర్భంగా మాట్లాడుతూ గోదావరిఖని ప్రాంతంలో గత ఐదు రోజుల కిందట అడ్డగుంటపల్లి ప్రాంతంలో కొంతమంది యువకులు అర్ధరాత్రి మద్యం మత్తులో వాహనదారులను ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన సంఘటన దృశ్య ఇటువంటి సంఘటనలు పునరావృత కాకుండా ఉండటం కోసం, వన్ టౌన్ పోలీస్, అధికారులు కట్టు దిట్టమైన ఆదేశాలతో దుకాణాలు వైన్స్ మరియు బార్ అండ్ రెస్టారెంట్ల రాత్రి 11 గంటల తర్వాత వారి వ్యాపార కార్యకలాపాలు నిర్వహించ కూడదని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అయినా అవి ఏమి మాకు వర్తించవన్నట్టుగా గోదావరిఖని కూరగాయల మార్కెట్ ముందున్న తిరుమల బార్ అండ్ రెస్టారెంట్ యాజమాన్యం అర్ధరాత్రి వరకు కూడా మద్యం అమ్మకాలను కొనసాగిస్తుండడం ఈ రెస్టారెంట్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో ఉండడం గమనార్హం. అంతే కాకుండా వ్యాపారమే లాభాలే ధ్యేయంగా అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా ఈ రెస్టారెంట్ వెనుక వైపు నుండి మద్యం అమ్మకాలు జోరుగా కొనసాగటం సంబంధిత అధికారుల పర్యవేక్షణా లోపానికి ప్రత్యక్ష సాక్ష్యంగా కనబడుతుందన్నారు ఈ విధంగా పారిశ్రామిక ప్రాంతంలో అడ్డు అదుపు లేకుండా విచ్చలవిడిగా మద్యం అమ్మడం తద్వారా ఇక్కడ ఎంతోమంది యువత ఆరోగ్యాలు కుటుంబ ఆర్థిక పరిస్థితులు చిన్న భిన్నం అయ్యే ప్రమాదం ఉందని, ఎక్సైజ్ అధికారులు, ముడుపులు తీసుకుని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మొక్కుబడి చర్యలు తనిఖీలు చేయకుండా భవిష్యత్తులో ఎటువంటివి పునరావృతం కాకుండా ఉండాలంటే వీరిపైన కఠిన చర్యలు తీసుకొని తిరుమల బార్ అండ్ రెస్టారెంట్ లైసెన్స్ రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

### పదవి విరమణ పొందిన అధికారులను
# సన్మానించిన ఆర్ జీవన్ జీఎం లలిత్ కుమార్

**గోదావరిఖని నవంబర్ 30 (వెలుతురు):**
రామగుండం ఏరియా 1 జియం క్కార్యలయం నందు విధులు నిర్వహించి శనివారం పదవి విరమణ పొందుతున్న ప్రభాకర్ ఏరియా సర్వ్ ఆఫీసర్ జియం కార్యాలయం పివో.ఎ డిప్యూటి సూపరిండెంట్ విటివి రాజశేఖర్ను రామగుండం ఏరియా -1జీఎం కార్యలయం నందు వారికి ఆర్జీ. 1 జియం లలిత్ కుమార్ పూలమాలలు మరియు శాలువాలతో సన్మానించి వారికి జ్ఞాపికను అందజేసి వారు చేసిన పనులను కొనియాడారు.

ఈ సందర్భముగా జియం మాట్లాడుతూ వారు క్రమ శిక్షణతో స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందా రని పదవి విరమణ అనేది అనివార్యమని ప్రతి ఒక్కరూ పదవి విరమణ పొందుతారని వారి శేష జీవితం సుఖ శాంతులతో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని కోరారు. అనంతరం వివిధ డిపార్ట్ మెంట్ల అధికారులు కుటుంబ సభ్యులు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జియం సెఫ్టి గుప్త జియం క్వాలిటి బైద్య యస్.ఓ.టు జియం గోపాల్ సింగ్ సి.ఎం.ఓ.ఐ అధ్యకుడు కోలా మల్లేష్ డిజియం పర్సనల్ కిరణ్ బాబు పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి ఎఐటియుసి ప్రతినిది రాజు ఎజియం ఐ.ఇ.డిఆంజనేయులుఎన్విరాన్ మెంట్ డిజియం




ఆంజనేయ ప్రసాద్ కుమార స్వామీ సీనియర్ పిఒ హనుమంత రావు డిజియం ఫైనాన్స్ ధనలక్ష్మి భాయి సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ శ్రావణ్ కుమార్ హన్మంతరావు పర్చేజ్ అధికారి బీమ్లా ఐటి అధికారి రాజేష్ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పోలీసులు విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలి

### పోలీసింగ్, ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలకు సేవలు అందించాలి
## నూతన కానిస్టేబుల్‌లకు సిపి దిశానిర్దేశం
### నూతన సివిల్ కానిస్టేబుల్‌లకు నియామక ఉత్తర్వులు అందజేత : పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్

**గోదావరిఖని, నవంబర్ 30, (వెలుతురు):**
పోలీసులు విధి నిర్వహణలో అంకిత భావంతో పని చెయ్యాలని, పోలీసింగ్ ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలకు సేవలు అందించాలని వృత్తిపరమైన జీవితంలో ఉన్న స్థాయికి ఎదగాలని బాధతో పోలీసు స్టేషన్‌కు వచ్చే వారికి భరోసా ఇచ్చేలా విధి నిర్వహణ ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి సూచించారు.

రామగుండము పోలీస్ కమీషనర్, మాట్లాడుతూ... రామగుండము పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నుండి పోలీస్ శాఖకు ఎంపికైన 392 మంది ఇందులో 236 మంది సివిల్ కానిస్టేబుళ్లు, అందులో 83 మంది సివిల్ మహిళా కానిస్టేబుళ్లు, 156 మంది ఆర్మడ్ కానిస్టేబుళ్లు, అందులో 37 మంది ఆర్మడ్ మహిళా కానిస్టేబుళ్లు, వివిద పోలీస్ శిక్షణ కేంద్రాలకు శిక్షణకు వెళ్ళి 9 నెలల కఠినమైన పోలీస్ శిక్షణ పూర్తి చేసుకుని శనివారం,కమీషనరేట్ కు రావడం జరిగిందని ఈ రోజు నుండి కొత్తగా విధుల్లో చేరనున్న కానిస్టేబుళ్లకు బాధతో పోలీసు స్టేషన్‌కు వచ్చే వారికి మేమున్నామనే భరోసా కల్పించాలని దిశానిర్దేశం చేశారు. విధి నిర్వహణలో కమ్యూనిటీ పోలీసింగ్‌కు ప్రాధాన్యమివ్వాలన్నారు. పోలీసు శాఖలో పూర్తి బాధ్యతలు నిర్వహించేందుకు ఎంపిక చేయబడిని ప్రతి ఒక్కరు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు

అందించాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు గురికా కుండా నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తే ప్రజలు ఆదరిస్తారన్నారు. పోలీస్ శాఖలో ఉద్యోగం అంటేనే అనేక సవాళ్లతో కూడుకున్న ఉద్యోగమని మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. పోలీస్ జీవితంలో క్రమశిక్షణ ఎంతో,



ముఖ్యమైనదని, అధికారులు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. పోలీసులకు ప్రధాన బాధ్యత ప్రజల రక్షణ అని, వారి హక్కులకు, ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలని చెప్పారు. పోలీసు శాఖ అంటేనే క్రమశిక్షణకు మారుపేరు అని, అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని అంకిత భావంతో సేవలుంది స్త వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.

శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. నేరాల నియంత్రణ కొత్త టెక్నాలజీ వినియోగంలో తెలంగాణ పోలీసులకు మంచి గుర్తింపు ఉన్నదని, చట్టబద్ధమైన పౌరులుగా మీ సేవలను చూసి సమాజం గౌరవించేలా ఉండాలన్నారు. ప్రతీ ఒక్కరూ,క్రమశిక్షణ,

నిబద్ధతతో పనిచేసి పోలీస్ వ్యవస్థకు కృషి చేయాలని, కమీషనరేట్‌కు, తెలంగాణ పోలీస్ కు, రాష్ట్రానికి మంచి పేరు తేవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఎ ఆర్ ఏసీపీ సుందర్ రావు, ఎఓ అశోక్ కుమార్, ఆర్ఐ లు దామోదర్, మల్లేశం, వామన మూర్తి, శ్రీనివాస్, సూపరిండెంట్ల ఇంద్ర సేనా రెడ్డి, మనోజ్ కుమార్,సంధ్య, ఇన్స్పెక్టర్లు, ఆర్ ఎస్ ఐలు పాల్గొన్నారు.



## మృతి చెందిన రేషన్ డీలర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**చౌటుప్పల్,నవంబర్ 30,(వెలుతురు):**
చౌటుప్పల్ మండలంలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన సీనియర్ రేషన్ డీలర్ దాచేపల్లి గురువయ్య గుప్తా మరణించారు వారి కుటుంబానికి జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు . ఈ కార్యక్రమానికి రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమం సంఘం ప్రధాన కార్యదర్శి కందుల శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు సుర్వివెంకటేష్ గౌడ్,ఐతరాజు యాదయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యలగూడెం వెంకటేశం , జిల్లా కోశాధికారి ఎడ్ల దర్శన్ రెడ్డి, చౌటుప్పల్ మండలాధ్యక్షుడు కోయడా లింగస్వామి గౌడ్, నారాయణపూర్ మండల అధ్యక్షుడు దుడాల బుచ్చయ్య, రేషన్ డీలర్లు రేవల్లి సత్యం చిలుకూరి శ్రీనివాస్, జెల్లా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ ,డైరెక్టర్లను సన్మానించిన మద్దిరాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు

**నూతనకల్,నవంబర్ 30,(వెలుతురు):**
ఈరోజు మద్దిరాల మండల కేంద్రంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా తీగల గిరిధర్ రెడ్డిని కలిసి సన్మానించిన మద్దిరాల మండల



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు,తుంగతుర్తి అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, సేవాదళ్ మద్దిరాల అధ్యక్షుడు వల్లపు రమేష్ యాదవ్, జిల్లా కార్యదర్శి పచ్చిపాల వెంకన్న యాదవ్ నాయకులు ఎల్లు అశోక్ రెడ్డి, చామకూరి శ్రీనివాస్, కుందూరు చంద్రశేఖర్ రెడ్డి, వీరన్న,గజ్జి యాకన్న యాదవ్, పసుల అశోక్ యాదవ్,జక్కి కోటేష్, కొమ్ము అంజయ్య ,నకిరేకంటి వెంకన్న, డైరెక్టర్స్ బత్తుల నాగమల్లు, శ్రీను నాయక్ మరియు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**రామన్నపేట, నవంబర్ 30,(వెలుతురు):**
రామన్నపేట మండలంలోని మండల పరిషత్ మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి అమీర్ జన్మదిన వేడుక సందర్భంగా పట్టణ కేంద్రంలోని గెస్ట్ హౌస్ వద్ద జన్మదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని ఆమీర్ ను శాలువాతో, సత్కరించి కేక్ కట్




చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం. మాజీ ఎంపీపీ నీల దయాకర్. మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్ పున్న వెంకటేశం. పట్టణ కార్యదర్శి జాడ సంతోష్. నాయకులు బొడ్డు అలయ్య, బాలగోని శివ, ఆవుల శ్రీధర్, జాల అమరేందర్ రెడ్డి, మామిళ్ళ కుమార్, కోనూరు సుదర్శన్, బుర్ర శ్రీశైలం, గర్దాస్ విక్రమ్, ఎడ్ల రామచంద్రారెడ్డి, చెరుకు ఉపేందర్, గాదె రాము, ఎండి అంజాద్, ఎండి ఆరిఫ్, వర్కల నితిన్, శేఖర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## గుంతల రోడ్లను మరమ్మత్తులు చేయాలి: డివైఎఫ్ఐ

**రామన్నపేట, నవంబర్ 30,(వెలుతురు):**
రామన్నపేట నుండి కొమ్మాయిగూడెం వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయంగా మారి, ప్రయాణాలు నరక కోపంగా మారుతున్నాయని, ఆర్ అండ్ బి అధికారులు వెంటనే గుంతలను పూడ్చి మరమ్మతులు చేయాలని, డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు నాగటి ఉపేందర్ డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి అనంతరం డి.ఈఈ కార్యాలయంలో వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మండల కేంద్రంలో రోడ్లు అస్తవ్యస్తంగా మారి గుంతల మయంగా మారినాయని వెడల్పులో భాగంగా వేసిన నూతన రోడ్డు కూడా ప్రమాద కరంగా మారి, ప్రమాదాల జరుగుతున్నాయని,




అన్నారు. పలుసార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడంలేదని తెలిపారు. వెంటనే ప్రభుత్వ అధికారులు చొరవ చూపి గుంతల రోడ్లను మరమ్మత్తులు చేసి ప్రజల సమస్యను పరిష్కరించాలని అన్నారు. లేనిపక్షంలో ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు శానగొండ రామచంద్రం,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ ,డివైఎఫ్ఐ మండల నాయకులు గుణగంటి మల్లేశం ,ఆకిటి శ్రీనివాస్, జల్లెల మల్లేశం, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి : జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష

**ప్రోటోకాల్ ప్రకారం శంకుస్థాపన/ప్రారంభోత్సవ శిలా ఫలకాలు తయారు చేయాలి**

**సభా వేదికపై సీటింగ్ అరేంజ్మెంట్స్ పక్కాగా ఉండాలి**

**ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన కలెక్టర్**




**పెద్దపల్లి, వెలుతురు,నవంబర్- 30:**
డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో డిసెంబర్ 4న జరిగే ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లు వేణు, జే.అరుణ శ్రీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటన లో సుమారు 9500 మంది అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీ ఉంటుందని, సింగరేణి పరిధిలో కూడా నూతనంగా నియమించిన అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీ చేయాలని కలెక్టర్ తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో హెలీ ప్యాడ్ ఏర్పాటు చేయాలని, ఇక్కడ నుండి బహిరంగ సభ నిర్వహణ స్థలానికి చేరుకునేందుకు ప్రోటోకాల్ ప్రకారం ముఖ్యమంత్రి కాన్వాయ్ సిద్ధం చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పెద్దపల్లి జిల్లాలో

రోడ్లు భవనాల శాఖ ద్వారా 266 కోట్లు, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా 66 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులు, 10 కోట్లు వెహికల్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులు, 26 కోట్ల నర్సింగ్ కళాశాల, 10 కోట్లు శాతవాహన కళాశాల అకాడమిక్ బ్లాక్ నిర్మాణ పనుల శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రాజ్ ద్వారా సందర్భంగా చేపట్టబోయే నిర్మాణ పనుల వివరాలు హెడ్ ఆఫీస్ నుంచి వెంటనే సేకరించి, ప్రోటోకాల్ ప్రకారం శంకుస్థాపన/ ప్రారంభోత్సవ శిలా ఫలకాలు తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. సీఎం సభా స్థలి వద్ద ఏర్పాటు చేసే స్టాళ్ళను రెవెన్యూ డివిజన్ అధికారి ఫైనల్ చేయాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం సీఎం వేదిక పైకి చేరుకొని జ్యోతి ప్రజ్వలన చేస్తారని, రాష్ట్ర గేయం వస్తుందని అన్నారు. అనంతరం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి, మంత్రుల సందేశం ఉంటుందని, తర్వాత ఎంపిక చేసిన 10 మంది అభ్యర్థులకు సీఎం చేతుల మీదుగా నియామక పత్రాల పంపిణీ, స్కిల్ యూనివర్సిటీ తో 7 ఏజెన్సీల ఎంఓయూ , డీ.ఈ.ఈ.టి లాంచ్, సీఎం కప్ ఆవిష్కరణ ఉంటాయని అన్నారు. అనంతరం డిప్యూటీ ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రి సందేశాలతో కార్యక్రమం ముగుస్తుందని అన్నారు. సభ వేదికపై ఉండే వి.వి.ఐ.పి లు, వీఐపీలు, ఇతర నాయకులు, ఉన్నతాధికారుల జాబితా ముందుగానే తయారు చేసి పోలీస్ శాఖకు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. సభా వేదిక పై ఉన్న ప్రతి కుర్చిలో ఎవరు కూర్చునేది స్పష్టంగా తెలియజేస్తూ ఏర్పాట్లు చేయాలని అన్నారు.

స్కిల్ యూనివర్సిటీకి ఎం.ఓ.యూ లు కుదుర్చుకునే ఏజెన్సీల వివరాలు ముందుగానే తీసుకుని వర్క్ స్టేజ్ పైకి సకాలంలో వచ్చేలా చూడాలని కలెక్టర్ మంథని రెవెన్యూ డివిజన్ అధికారికి సూచించారు. యాంకర్ కు అవసరమైన ఏర్పాట్లు చేయాలని , సభా వేదిక పై ఏం మాట్లాడాలో వివరాలు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. సభ ప్రాంగణం వద్ద అవసరమైన భారీ కేడ్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో రుణమాఫీ ,బోనస్ వచ్చిన రైతులు, మహిళ సంఘాల సభ్యులు సీఎం సభకు వచ్చేలా ఏర్పాట్లు చేయాలని, వీరికి భోజనం బస్సు వద్దనే అందించాలని కలెక్టర్ తెలిపారు. సీఎం కార్యక్రమానికి విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు అందజేయాలని కలెక్టర్ పరిపాలన అధికారికి సూచించారు. సీఎం సభకు వచ్చే ప్రజలు, అభ్యర్థులు, రైతులు వివిధ వర్గాల ప్రజలకు అవసరమైన త్రాగునీరు మజ్జిగ ప్యాకెట్లు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. సీఎంసభ నేపథ్యంలో అధిక సంఖ్యలో వాహనాల పార్కింగ్ కొరకు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 33వ డివిజన్లో ఘనంగా ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమం

**పట్టభద్రులైన యువతి యువకులు కోసం పోరాడే ఎమ్మెల్సీ అభ్యర్థిని ఎన్నుకోవాలని మద్దెల దినేష్ పిలుపు**

**గోదావరిఖని, నవంబర్ 30, (వెలుతురు):**
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఉమ్మడి ఆదిలాబాద్ - నిజామాబాద్ - కరీంనగర్ - మెదక్ జిల్లాలో ఫిబ్రవరి జరగనున్న ఎన్నికల సంబంధించి పట్టభద్రులైన ఓటరు నమోదు ప్రక్రియ, గోదావరిఖని లోని 33వ డివిజన్ లో శనివారం, మద్దెల దినేష్, ఆధ్వర్యంలో ఉచిత ఓటర్ నమోదు కార్యక్రమం డిజిటల్ లీగల్ సర్వీస్ ఆధ్వర్యంలో నిర్వహించబడిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్-నిజామాబాద్-కరీంనగర్- మెదక్, జిల్లాల పరిధిలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనుండగా ఓటరుగా నమోదు చేసుకునేందుకు పట్టభద్రులు 33వ డివిజన్లో యువతి యువకులు వంద మందికి పైగా రావడం జరిగిందన్నారు.



ఉమ్మడి నాలుగు జిల్లాల్లోని 42 అసెంబ్లీ నియోజకవర్గాల్లో లక్షల్లో గ్రాడ్యుయేట్స్ ఉన్నారని సరైన ప్రచారం,లేక చాలామంది ఓటరుగా దరఖాస్తు,చేసుకోక పోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోందన్నారు. పట్టభద్రుల విద్యార్హతల ప్రొవిజినల్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, ఓటర్ ఐడీ, ఫోటో తదితర వివరాలను సేకరించి ఓటరు నమోదు ప్రక్రియను పూర్తిచేసామన్నారు. 2021 అక్టోబరు 31 వరకు డిగ్రీ పూర్తిచేసిన వారు ఓటరుగా అర్హులు అని వారివి అన్ని ఓటర్ నమోదు చేశామని పేర్కొన్నారు.

ఓటు హక్కు డిగ్రీ పూర్తి అయిన వారు ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని పట్టభద్రుల కొరకు పోరాడే వ్యక్తిని ఎమ్మెల్సీగా ఎన్నుకోవాలని యువతకు మద్దెల దినేష్ పిలుపునిచ్చారు.

ఓటరు నమోదు కార్యక్రమంలో అధిక సంఖ్యలో యువతి యువకులు పాల్గొని ఓటు నమోదు చేసుకున్నారన్నారు.

డిజిటల్ లీగల్ ఆన్లైన్ సర్వీసెస్ సర్వీసెస్ నిర్వాహకులు గంగారపు ప్రసాద్, నరేష్,కు ప్రత్యేక ధన్యవాదాలు.

ఈ కార్యక్రమంలో 33వ డివిజన్ యువకులు ఏం. శ్రీనివాస్, బొడ్డు వేణు, గాంగరపు ప్రసాద్, ఏం. గౌస్, పేర్క శ్రీనివాస్, రామచంద్ర, శనిగరపు ప్రసాద్, మండల శ్రీనివాస్, కృష్ణ, లావణ్య, సమత, పాల్గొన్నారు.

# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి

**ఉద్యోగ విరమణ పొందిన ఎస్ఐని సన్మానించి జ్ఞాపకాలు అందజేసిన పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్, ఐపిఎస్**

**గోదావరిఖని, నవంబర్ 30, (వెలుతురు):**
పోలీస్ శాఖ నందు సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన ఎస్ఐ ఫరీద్‌ని శనివారం, రామ గుండం పోలీస్ కమీషనర్, కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో రామగుండము పోలీస్ కమీషనర్, ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి, పాల్గొని పదవీ విరమణ పొందిన ఎస్ఐ, కుటుంబ సభ్యులతో కలిసి శాలువా, పూల మాలతో సత్కరించి జ్ఞాపిక అందచేసి,శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈరోజు పదవీ విరమణ పొందిన షేక్ ఫరీద్ ఎస్ఐ , 1983 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్‌లోకి కానిస్టేబుల్‌గా ఎంపికై ,అంచలంచలుగా ఎదిగి 41 సంవత్సరముల,7 నెలలు విధులను నిర్వర్తించడం జరిగింది. 1987 సంవత్సరం లో ముఖ్యమంత్రి సౌర్య పతకం, 2021 సంవత్సరంలో సేవా పతకంను



పొందారు.

ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ...... గతంలో పోలీసు వ్యవస్థ అత్యంత క్లిష్ట పరిస్థితుల నందు విధులను నిర్వర్తించి ప్రస్తుతం పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా ఉండడానికి గల కారణమైన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థను సేవలందించి పదవీ విరమణ పొందుతున్నందుకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలను పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు. ఉద్యోగ విరమణ పొందిన తర్వాత వచ్చే ప్రయోజనాలను త్వరగా అందించాలని సిబ్బందికి తెలియజేశారు. ఉద్యోగ విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. ఎటువంటి అవసరం ఉన్న కమీషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఎఆర్ సుందర్, ఏ ఓ అశోక్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, వామన మూర్తి, శ్రీనివాస్, మల్లేశం, రామ గుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లా కుంట పోచలింగం, పదవి విరమణ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలపై స్పందించిన జిఎం

**గుర్తింపు సంఘం ప్రతినిధులతో అధికారుల సమావేశం..**

**గోదావరిఖని నవంబర్ 30 (వెలుతురు):**
రామగుండం ఏరియా 1 జియం కార్యలయం నందు గుర్తింపు సంఘం ప్రతినిధులతో మరియు ఆర్జీ.1 వివిధ విభాగాల విభాగాల అధికారులతో ఆర్జీ.1 జియం, లలిత్ కుమార్ అధ్యక్షతన ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగినది. దీనికి జియం, సానుకూలంగా స్పందించడము జరిగినది. ఇట్టి కార్యక్రమములో గుర్తింపు సంఘం ప్రతినిధులు వివిధ సమస్యలు మీదా చర్చించడం జరిగినది. ఎజెండా అంశాలు ఓసి-5లో ఫిట్టర్లు ఎలేక్ట్రిషన్స్, మజ్దూర్‌ల సంఖ్య తక్కువగా ఉన్నందున పెంచాలి. పెంచాలి. అదేవిధంగా షావెల్స్, డేజర్స్ డంపర్ లు, లోడర్లు , వాటర్ ట్యాంకర్లు ఓసిసి 5 లో పిట్టర్లు. ఎలక్టిషన్లు మరియు మజ్దూర్ ల సంఖ్య తక్కువగా ఉన్నందున అవసరం ఉన్నవి. కొత్త వారిని ఏర్పాటు చేయాలి. పిట్టర్లు, ఇద్దరు ఎలక్ట్రికల్ సూపర్వైజర్ లు మరియు జనరల్ మజ్జూర్ సంఖ్య తక్కువగా ఉన్నారు . ఏరియా వర్క్ షాప్ లో టెండాల్ ప్రమోషన్లు ఇవ్వాలి, అదేవిధంగా వెల్లర్లు, ఉన్నందున పెంచాలి. ఎలక్ట్రిషన్లు, 3. జీడికే 11 ఏ లో నాలుగో సీం 2వ డిప్ నందు చైర్ సిస్టం మ్యాన్ రైడింగ్ చేయాలి. ఎందుకంటే గత సంవత్సరం నుండి ఇట్టి పనులు జరుగుతున్న పూర్తి కాలేదు. పనులు తొందరగా పూర్తి అదేవిధంగా ఎల్ హెచ్ డి సెక్షన్ లో గాలి సరిగా లేదు, వెంటిలేషన్ పెంచాలి. సి.ఎస్.పి వన్ లో



వాటర్ ట్యాంకర్ ఏర్పాటు చేయడంతో పాటు ఐదుగురు టెండాల్ కార్మికులకు ప్రమోషన్ ఇవ్వాలి జియం .ఆఫీస్ లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల కోసం తల్లి పిల్లల సంరక్షణ కోసం రూమ్ ఏర్పాటు చేయాల్సి అదేవిధంగా ఇద్దరు ఆ ఇద్దరు ఆయాలను ఏర్పాటు చేయాలి. రీజనల్ అనాలిటికల్ ల్యాబ్ నందు ఉన్న రూము లలో ప్లాబ్ కూలుతుంది. వాటికి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయాలి. అదేవిధంగా మంచినీటి సౌకర్యం కల్పించాలి. ఎక్స్ప్లోరేషన్ డిపార్ట్మెంట్ మరియు రీజినల్ ల్యాట్ కలిపి కంపెనీ క్యాంటీన్ ఏర్పాటు చేయాలి. జీడికే 2 ఇంక్లైన్ లో ఎస్డీఎల్ యంత్రాలు కాల పరిమితి ముగిసినందున, కొత్తవి తెప్పించగలరు. అదేవిధంగా స్టవింగ్ బంకర్ రిపేర్ చేయించాలి. యాప్ పూర్తి స్థాయిలో నింపాలి, నాణ్యతతో కూడిన స్టవింగ్ మెటీరియల్ ను సరఫరా చేయించగలరు. ఏరియా హాస్పిటల్ లోని మెడికల్ స్టోర్ రూమ్ లో అధిక వేడి వల్ల మెడిసిన్స్ ఖరాబ్ అవుతున్నందున, కొత్త ఏసీలు మరియు పిడ్జిలు ఏర్పాటు చేయాలి. అదేవిధంగా స్టాఫ్ నర్సులు పారామెడికల్ సిబ్బంది, స్కావెంజర్లు మరియు జనరల్ మజ్దూరీర్ ల సంఖ్య పెంచాలి. జీడీకే వన్ ఇంక్లైన్ లో మహిళ కార్మికులకు స్టవింగ్ బంకర్ వద్ద పనిచేస్తున్న వారికి బాత్రూములు మరియు త్రాగునీటి సౌకర్యం అదేవిధంగా వారిని మైన్ నుండి బంకర్ వరకు వాహన సౌకర్యం కల్పించాలి. మైన్ నుండి మార్జిన్ కు పోయే దారిలో రోడ్డు ఉన్నందున, కార్మికుల కు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, కాబట్టి ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలి.. సివిల్ డిపార్ట్మెంట్లో జనరల్ మజ్దూర్ ల సంఖ్య పెంచాలి. సివిక్ లో కాంట్రాక్ట్ కార్మికులు సరిగా పనిచేయడం లేదు, వారిని ఒక కాలనీ నుండి ఇంకో కాలనీకి మార్చాలి. అదేవిధంగా కాంట్రాక్టర్ కూడా వారిని సరిగా పని చేయించడం లేదు. అదేవిధంగా క్వార్టర్లలో చెత్త, మట్టి కుప్పలు పేరుకుపోయి ఉన్నవి,వాటిని తొలగించాలి, క్వార్టర్స్ రిపేర్లు చేయించాలి అని తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో ఎఐటియుసి డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, ఎఐటియుసి సెంట్రల్ సెక్రటరి స్వామీ, బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్, ఎజియం ఐ.ఇ.డి ప్రాజెక్ట్ అధికారి ,చంద్ర శేఖర్, ఆంజనేయులు ,ఎసియంవో కిరణ్ రాజ్ కుమార్, డిజియం పర్సనల్ కిరణ్ బాబు, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఏజెంట్స్, చిలక శ్రీనివాస్, రమేష్, పర్చేజ్ అధికారి బీమ్లా, డిజీ.ఎం వర్క్ షాప్ జితేందర్ సింగ్, , డి.వై.ఎస్.సి వరప్రసాద్, ఎఐటియుసి నాయకులు రంగు శ్రీను, వెంకట రెడ్డి, మదన్ మహేష్, వెంకటేష్, రాజు మల్లిఖార్జున్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## 17 తేమ శాతం రాగానే
# ధాన్యం కొనుగోలు చేయాలి

**పెద్దపల్లి మండలంలో విస్తృతంగా**
**పర్యటించిన అదనపు కలెక్టర్ అదనపు కలెక్టర్ డి.వేణు**

**పెద్దపల్లి, నవంబర్ 30,(వెలుతురు):** కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం 17 తేమ శాతం రాగానే కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు పెద్దపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. పెద్దపల్లి మండలంలోని పెద్దబొంకూర్, కొత్తపల్లి గ్రామాలలో లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యతను నిరంతరం పరిశీలించాలని, ధాన్యం తేమ శాతం 17 రాగానే వెంటనే కొనుగోలు చేసి, సెంటర్ కు కేటాయించిన రైస్ మిల్లులకు త్వరితగతిన తరలించే లా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 100% కొనుగోలు చేసిన ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూడాలని అన్నారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 1న మాలల సింహ గర్జన విజయవంతం చేయండి

**మునుగోడు నియోజకవర్గం మాల మహానాడు కన్వీనర్ మహేశ్వరం కృష్ణయ్య.**

**సంస్థాన్ నారాయణపురం, వెలుతురు నవంబర్ 30:** న జరిగే మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలని మునుగోడు నియోజకవర్గ మాల మహానాడు కన్వీనర్ మహేశ్వరం కృష్ణయ్య అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో



ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ను వ్యతిరేకిస్తూ జరిగే ఈ సభకు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి,గాయకుడు రచయిత రేచర్ల రాజేష్ విచేస్తున్నారు కావున మునుగోడు నియోజకవర్గం మాలలు, యువకులు, మేధావులు, విద్యావంతులు విచ్చేసి విజయవంతం చేయాలని పేర్కొన్నారు.రాష్ట్రంలో మాలలే లేరని దుష్ప్రచారం చేస్తున్నారు అలాంటివి మానుకోవాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడవాల్సిన విధానాలను మన కులస్తులతో ముందుకు సాగి మన రిజర్వేషన్లను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు మహేశ్వరం స్వామి,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కట్టగాలిబ్, మాజీ అధ్యక్షులు బల్లెం రామస్వామి, మందుగుల బాలకృష్ణ, గుండమల్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కండెం నర్సింహులు మనువడి జన్మదిన వేడుకలు

**పాల్గొన్న మాజీ మంత్రి జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎ సాయి చరణ్...**

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 30:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కండెం నర్సింహులు మనువడు చిరంజీవి క్రీత్విక్ జన్మదిన వేడుకలు పట్టణంలోని స్వస్తిక్ బంకెట్ హాల్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి



డాక్టర్ ఏ చంద్రశేఖర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎ.సాయి చరణ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపి అశిర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మొయిజోద్దీన్, మాకసూద్, తదితరులు పాల్గొన్నారు.

## హైలేవల్ బ్రిడ్జి నిర్మాణం శంకుస్థాపన ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 30:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం ఝరసంఘం మండల పరిధిలోని ప్యారవరం గ్రామంలో హైలేవల్ బ్రిడ్జి నిర్మాణం శంకు స్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమంలో యంపి సురేష్ కుమార్ షేట్కర్, జహీరాబాద్ శాసన సభ్యులు కొణింటి మాణిక్ రావులతో కలిసి శిలాఫలకాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.



అనంతరం మండల కేంద్రంలో స్ఫూర్తి మహిళ శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షేట్కర్, జహీరాబాద్ శాసనసభ్యులు కొణింటి మాణిక్ రావు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలని వెంటనే అమలు చేయాలి

**రెగ్యులర్ చేసేంతవరకు తక్షణమే సమగ్ర శిక్ష ఉద్యోగులందరికి పేస్కేల్ అమలు చేయాలి...**
**తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం డిమాండ్...**

**జహీరాబాద్, వెలుతురు, నవంబర్ 30:** సమగ్ర శిక్ష ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులర్ చేయడంతో పాటు పేస్కేలు అమలు చేయాలని రాష్ట్ర సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని ఇచ్చిన పిలుపు మేరకు శనివారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల వనరుల కేంద్రంలో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఏర్పాటు చేసినటువంటి మండల స్థాయి నిరసన దీక్షలో ఉద్యోగులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత సంవత్సరం సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె చేస్తున్న సందర్భంగా శిబిరానికి అప్పటి టీపీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి మద్దతు తెలిపారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే నెల రోజుల్లో సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామన్నారన్నారు. ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి అప్పుడు ఇచ్చిన హామీ




అమలు కోసం పాఠశాల విద్యాశాఖలోని సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యా శాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని, తక్షణమే పేస్కేల్ అమలు చేయాలనీ కోరుతూ ఈ రోజున మండల స్థాయిలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినదని తెలిపారు. అనంతరం వారు వారి ముఖ్యమైన డిమాండ్లను వివరించారు. ముఖ్యమైన డిమాండ్లలో 1) రెగ్యులర్ చేసేంతవరకు తక్షణమే సమగ్ర శిక్ష ఉద్యోగులందరికి పేస్కేల్ అమలు చేయాలి.2) రీ ఎంగేజ్ విధానాన్ని తొలగించాలి.3) అన్ని ప్రభుత్వ నియామకాలలో వెయిటేజ్ ను కల్పించాలి.4) పిటిఐ లకు మిగతా సమగ్ర శిక్ష ఉద్యోగుల వలె 12 నెలల వేతనం చెల్లించాలి.

5) జీవిత బీమా, ఆరోగ్య బీమా 10 లక్షలు, పదవి విరమణ బెనిఫిట్స్ కింద 10 లక్షలు అందించాలని తెలిపారు. ఈ రోజు నిర్వహించిన నరసన కార్యక్రమంలో మండల స్థాయిలో కంప్యూటర్ ఆపరేటర్ సి.ప్రశాంత్, సి ఆర్ పి లు ఎం. అశోక్, ఎం. సంగమేశ్వర్, సి హెచ్. విజయ్ కుమార్, పి.శంకర్, విమల రెడ్డి, ధనలక్ష్మి పాల్గొన్నారు.

## హైలెవల్ బ్రిడ్జ్, రోడ్డు నిర్మాణం పనులు
# శంకుస్థాపన చేసిన ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్..



**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 30:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం మండలం ప్యారవారం గ్రామం శివారులో సిఆర్ఆర్ నిధుల నుండి మంజూరైనా 3 కోట్లతో నిర్మిస్తున్న హైలెవల్ బ్రిడ్జ్, రోడ్డు పనులను శనివారం జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్, ఎమ్మెల్యే మాణిక్ రావు, మాజీ మంత్రి చంద్రశేఖర్, ఫిలిమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గిరిదర్ రెడ్డి, తన్వీర్, ఉజ్వల్ రెడ్డి, హన్మంత్ రావు పటేల్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ సురేష్ శెట్కార్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే మాణిక్ రావుతో కలిసి రాజకీయాలకు అతీతంగా కలిసి కట్టుగా పనిచేసి జహీరాబాద్ నియోజకవర్గాని అభివృద్ధి చేస్తాం అని తెలిపారు. దీనిలోభాగంగా ఝరాసంగంకు 100 పడకల ఆస్పత్రి నిర్మాణంకు తన వంతు కృషి చేస్తానన్నారు.

నిమ్జ్ వల్ల జహీరాబాద్ పారిశ్రామిక హబ్‌గా మారనుందన్నారు. పరిశ్రమలలో మొదట ఈ ప్రాంతపు యువతకు




ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## "హలో మాల చలో హైదరాబాద్" నినాదంతో
# మాలలు అంతా తరలి రావాలి

**రాజకీయాలకు అతీతంగా మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలి....**
**జహీరాబాద్ మాల మహానాడు డివిజన్ ప్రధాన కార్యదర్శి వడ్డీ ధనరాజ్**

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 30:**
నేడు హైదరాబాద్ మహానగరంలో పరేడ్‌గ్రౌండ్‌లో నిర్వహించే మాలల సింహ గర్జన సభను రాష్ట్ర వ్యాప్తంగా మాలలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మాల మహానాడు డివిజన్ ప్రధాన కార్యదర్శి వడ్డీ ధనరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలల సింహగర్జన సభకు రాష్ట్ర



వ్యాప్తంగా మాలలు కదిలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. హలో మాల చలో హైదరాబాద్ నినాదంతో మాలలు అంతా హైదరాబాద్‌కు తరలి రావాలని కోరారు. రాష్ట్రంలో రెండో అతిపెద్ద కుల జనాభా మాలలదేనని, 30లక్షలు మంది మాలలు ఉన్నారన్నారు. మాలల హక్కులు, ప్రయోజనాల పరిరక్షణకు మాలలు రాజకీయాలకు అతీతంగా సింహగర్జన సభకు హాజరుకావాలని కోరారు.








## ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాలలో
# సీఎం రేవంత్ రెడ్డి

**(రాపర్తి భాస్కర్ గౌడ్)**

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 30:** ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాలలో భాగంగా రైతు పండుగ ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది. మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్‌లో గత మూడు రోజులుగా జరుగుతున్న రైతు పండుగ ముగింపు కార్యక్రమం శని వారం జరుగగా ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంత్రివర్గ సహచరులు, సలహాదారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు.

ఈ రైతు పండుగ సందర్భంగా వ్యవసాయ, వ్యవసాయ ఆధారిత పరిశ్రమ ఉత్పత్తులు, విత్తనాల రకాలు, సేద్యంలో వినియోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేయబడిన పరికరాలు, పనిముట్లతో ఏర్పాటు చేసిన స్టాళ్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ఇతర అతిథులు పరిశీలించారు.

ఆధునిక పద్ధతుల్లో సేద్యం చేయడంపై రైతుల్లో అవగాహన పెంచడానికి ఏర్పాటు చేసిన ఈ స్టాళ్లతో పాటు ప్రదర్శనగా ఉంచిన వివిధ జాతులకు చెందిన పశువులు, గేదెల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇదే సందర్భంగా 'ఒక్క ఏడాది.. సాధించిన విజయాలెన్నో..' పేరుతో పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు. ఎంఎల్ఏ లు, ఎంఎల్ సి లు. అధికారులు పాల్గొన్నారు,



## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్ రెడ్డి...

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 30:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కండెం నర్సింహులు మనవడి జన్మదిన వేడుకల్లో శుక్రవారం వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ సిద్దం.ఉజ్వల్ రెడ్డి లు పాల్గొని కేక్ కట్ చేసి చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి అశిర్వదించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి. నరసింహ రెడ్డి, అక్బర్ హుస్సేన్, మహమ్మద్ జమీలోద్దీన్, మాడగి మాజీ సర్పంచ్ ప్రతినిధి అర్షద్ జమా పటేల్, మోగడం పల్లి మండల మాజీ ఎంపీపీ అధ్యక్షులు గుండా రెడ్డి, సుభాష్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి, బర్కాత్ భాయ్, సంగారెడ్డి మల్లికార్జున్, బి. గోపాల్, యూత్ కాంగ్రెస్ మరియు యన్.యస్.యూ.ఐ. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని
# రక్షించాలి

**- మెదక్ ఎంపీ రఘునందన్ రావు**

**వెలుతురు, మెదక్ నవంబర్ 30:** మెదక్ జిల్లా స్థాయి ఇన్స్పైర్ మరియు విద్యా వైజ్ఞానిక ముగింపు సమావేశానికి హాజరైన మెదక్ ఎంపీ రఘు నందన్ రావు, ప్రతిభా కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యా



వరణాన్ని రక్షించాలని, ప్లాస్టిక్ వాడొద్దని, విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో శాస్త్రవేత్తలు కావాలని, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని, భారతదేశాన్ని శాస్త్ర సాంకేతిక రంగంలో విశ్వ గురువుగా చూడాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్, ఏ ఎం ఓ సుదర్శన్ మూర్తి, డీఎస్ఓ రాజిరెడ్డి ఎంఈఓ నీలకంఠం, ఉపాధ్యాయ సంఘ నాయకులు జిడ్డి ఎల్లం,చల్లా లక్ష్మణ్, రాజగోపాల్,పోచయ్య, యాదగిరి, వెంకటరామిరెడ్డి, శ్రీనివాస్, పద్మారావు, నాగరాజు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# శక్తినిచ్చే డ్రింక్స్

ఎండతాపాన్ని తట్టుకోవడానికి, నీరసం రాకుండా ఉండటానికి, ఒళ్లు నొప్పులు రాకుండా, దాహాన్ని కంట్రోల్ చేయడానికి ఐదు జ్యూస్‌లున్నాయి. వాటిని ప్రతిరోజూ తీసుకుంటే, జీర్ణకోశం శుభ్రపడి ఆరోగ్యంగా ఉంటారు. వాటిని ఎలా తయారుచేయాలంటే...

* సగం యాపిల్, కొద్దిగా కొత్తిమీర, అర కీరదోస, ఒక టీ స్పూను నిమ్మరసం, చిటికెడు ఉప్పు, చిటికెడు పంచదార, నాలుగు ఐస్‌క్యూబ్స్, ఒక గ్లాసు చల్లటి నీరు... వీటన్నింటినీ కలిపి మిక్సర్‌లో బ్లెండ్ చేసి రాత్రి నిద్రపోయే ముందు తాగాలి.



* సగం యాపిల్, పది పాలకూర ఆకులు, ఒక టీ స్పూను నిమ్మరసం, ఒక టీ స్పూను పంచదార, చిటికెడు ఉప్పు, నాలుగు ఐస్ క్యూబ్స్, ఒక గ్లాసు చల్లటి నీరు... వీటిని మిక్సర్‌లో బ్లెండ్ చేసి సాయంకాలం తాగాలి.
* అర కప్పు పెరుగు, చిన్న అల్లం ముక్క, ఒక టీ స్పూను నిమ్మరసం, చిటికెడు దంచిన పచ్చిమిర్చి, తగినంత ఉప్పు, నాలుగు ఐస్‌క్యూబ్స్, ఒక గ్లాసు చల్లటి నీరు... అన్నీ కలిపి మిక్సర్‌లో బ్లెండ్ చేసి, మట్టి గ్లాసులో పోసి మధ్యాహ్నం తాగాలి.
* ఒక గ్లాసు కొబ్బరి బోండాం నీళ్లు, బోండాలో ఉండే కొబ్బరి మీగడ, చిటికెడు పంచదార, చిటికెడు ఉప్పు, నాలుగు ఐస్‌క్యూబ్స్... అన్నీ కలిపి మిక్సర్‌లో బ్లెండ్ చేసి ఉదయం 11 గంటలకు తాగితే బూస్టర్ డోస్‌లా పనిచేస్తుంది.
* పావు కప్పు క్యారెట్, అర కప్పు ఆరెంజ్ జ్యూస్, పావు కప్పు యాపిల్, పావు కప్పు బీట్‌రూట్, చిటికెడు ఉప్పు, చిటికెడు పంచదార, నాలుగు ఐస్‌క్యూబ్స్, ఒక గ్లాసు చల్లటి నీళ్లు... అన్నీ కలిపి మిక్సర్‌లో బ్లెండ్ చేసి ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌తో పాటు తీసుకోవాలి. వేసవిలో ప్రతీ రోజూ వీటిని తాగితే ఎండదెబ్బ బారిన పడకుండా, నీరసపడిపోకుండా హాయిగా ఉండొచ్చు.

# మానసిక ఆరోగ్యం కోసం..

టీనేజ్‌లో దృఢమైన స్నేహాలు ఉన్న పిల్లల మానసిక ఆరోగ్యం ఎంతో బాగుంటుందట. వారికి యాంగ్జయిటీ, డిప్రెషన్ వంటి మానసిక జబ్బులు దరిచేరవట. అంతేకాదు సోషల్ యాక్సెప్టెన్సీ, స్వీయ అంగీకారం వంటి సద్గుణాలు కూడా వారిలో బాగా ఉంటాయట. అందుకే పిల్లలు నలుగురితో కలివిడిగా ఉండడం, స్నేహాలు పెంపొందించుకోవడాన్ని తల్లితండ్రులు ప్రోత్సహించాలంటున్నారు అధ్యయనకారులు. యుక్తవయసులో వారు పెంపొందించుకున్న సన్నిహిత స్నేహాలు వారిని మానసికంగా దృఢంగా తయారుచేస్తాయట. పిల్లలకున్న స్నేహితులను బట్టి దీర్ఘకాలంలో వారి మానసిక, శారీరక ఆరో



గ్యాలను సైతం కనిపెట్టవచ్చని వైద్యనిపుణులు అభిప్రాయపడుతున్నారు. మంచి స్నేహాలున్న హైస్కూలు విద్యార్థులు మానసికపరమైన వివిధ అంశాల్లో ఎంతో మెరుగుదలను ప్రదర్శిస్తారట. కానీ స్కూలు రోజుల్లో తమ ఫ్రెండ్స్ సర్కిల్‌కే పరిమితమైన వారు భవిష్యత్తులో తీవ్రమైన సోషల్ యాంగ్జయిటీకి గురయ్యే అవకాశాలు బాగా ఉన్నాయట.

15 నుంచి 25 సంవత్సరాల వయసులో ఉన్న 169మంది యువతీయువకుల మీద పది సంవత్సరాల పాటు ఈ స్టడీని కొనసాగించారు. ప్రతి సంవత్సరం వీళ్లని పరీక్షించారు. రకరకాలుగా వారి మానసిక ఆరోగ్యాన్ని అంచనా వేశారు. అలా 25 ఏళ్లల్లో యువతీయువకుల్లో పెరిగిన యాంగ్జయిటీ, సోషల్ యాక్సెప్టెన్సీ, స్వయం అంగీకారం, ఒత్తిడి లక్షణాల తీవ్రతను పరిశీలించారు. యుక్తవయసులో స్నేహాలు లేని వారిలో తక్కువ కాలంలోనే మార్పులు తలెత్తడాన్ని కూడా పరిశోధకులు గమనించారు. తల్లితండ్రులు తమ పిల్లలు మంచి స్నేహాలు చేసేలా ప్రోత్సహించి వారు మానసికంగా ఆరోగ్యంగా ఉండేలా చూడాలని అధ్యయనకారులు సూచిస్తున్నారు.

# కుంగిపో వద్దమ్మా!

గర్భం దాల్చింది మొదలు, తొమ్మిది నెలలు మోసి, పండంటి బిడ్డను ప్రసవించేవరకూ... ప్రతి క్షణాన్నీ, మాతృత్వపు మధురిమల్నీ మనసారా ఆస్వాదిస్తారు మహిళలు. అయితే అరుదుగా కొందరిలో ఆనందానికి బదులు అంతులేని నిరాశానిస్పృహలు అలుముకుంటాయి. మానసికంగా కుంగిపోతారు. బిడ్డ పోషణ గురించిన ఆసక్తి ఉండదు. అర్థం కాని, అర్థం లేని భయాలు, అనుమానాలు చెలరేగుతాయి. కొన్నిసార్లు ఆత్మహత్యలకూ తెగబడతారు. ఈ స్థితే... 'పోస్ట్‌పార్టమ్ డిప్రెషన్'!



ఇది కొంత ఆశ్చర్యంగా అనిపించవచ్చు. ఇలా కూడా ఉంటుందా? అని అనిపించవచ్చు. కానీ గర్భిణి లేదా బాలింత డిప్రెషన్‌కు లోనవడం సర్వసాధారణం. ఇందుకు మానసిక కారణాలు ఉండొచ్చు. మానసిక రుగ్మతల పూర్వ చరిత్ర ఉండి ఉండవచ్చు. ప్రసవంతో హార్మోన్ల స్రావాలు హఠాత్తుగా తగ్గడం వల్ల కూడా ఈ పరిస్థితి తలెత్తవచ్చు. విపరీతమైన ఒత్తిడి వల్ల కూడా ఇలా జరగవచ్చు. ఉదాహరణకు.....

అప్పటిదాకా సాధారణ ప్రసవమే జరుగుతుందని అనుకున్నా, ఊహించని కారణాల వల్ల సి సెక్షన్ జరిగినప్పుడు

ప్రసవ సమయంలో ఇబ్బందులు తలెత్తినప్పుడు

భర్త, కుటుంబీకుల తోడ్పాటు లోపించినప్పుడు

ప్రసవం గురించి విపరీతమైన భయాలు ఉన్నప్పుడు

చెప్పుడు మాటలు విని పెంచుకున్న అపోహల వల్ల

చనుబాలు రాకపోయినా

న్యూక్లియర్ ఫ్యామిలీ (భార్య, భర్త తప్ప ఇతరులు ఎవరూ లేని కుటుంబం)

ఇలా.. కారణం ఏదైనా నిరాశకు లోనవుతున్నట్టు అనిపించినా, ఆ లక్షణాలను కుటుంబసభ్యులు గమనించినా వెంటనే వైద్యులను సంప్రతించాలి. 'అలా అనిపించడం మామూలేలే! మేమంతా పిల్లల్ని కన్నవాళ్లమేగా?' అంటూ తేలికగా తీసిపారేయకుండా వెంటనే అప్రమత్తమవడం మంచిది. డిప్రెషన్ ప్రసవం తర్వాతే కాదు, ముందూ రావచ్చు. ప్రసవమై బిడ్డకు 4 నెలల నుంచి ఏడాది వయసొచ్చేవరకూ కొనసాగవచ్చు. ఇది వ్యక్తికీ వ్యక్తికీ, వేర్వేరుగా ఉంటుంది.

## లక్షణాలు సుస్పష్టం!

అకారణంగా ఏడుపు రావడం, కోపం, చీకాకు, నీరసం

నిద్ర పట్టకపోవడం, బిడ్డకు ఎవరైనా హాని తలపెడతారేమోననే భయం, రాత్రుళ్లు మేలుకుని ఉండడం

తమకు తాము లేదా బిడ్డకు హాని తలపెట్టాలనే ఆలోచనలు కలగడం, బిడ్డ మీద అనిష్టం, బిడ్డకు పాలివ్వకపోవడం

ఆత్మహత్య ఆలోచనలు

## తీవ్రత ఎవరిలో ఎక్కువంటే?

సాధారణ మహిళలతో పోలిస్తే, చిన్నప్పటి నుంచీ డిప్రెషన్‌కు లోనవుతున్నవారు, భర్త ప్రేమను పొందలేనివారు, గతంలో ప్రసవ సమయంలో డిప్రెషన్‌కు లోనయినవాళ్లు తప్పనిసరిగా గర్భం దాల్చిన తొలినాళ్లలోనే డిప్రెషన్ బారిన పడుతూ ఉంటారు. వీరిలో గర్భం దాల్చామనే ఆనందం మచ్చుకైనా కనిపించదు. తీవ్రమైన భావోద్వేగాలను వ్యక్తపరుస్తూ ఉంటారు. కొందరికి ప్రసవం ముందువరకూ లేని డిప్రెషన్ తర్వాతి ఏడు రోజులూ తీవ్రంగా ఉంటుంది. ఆ సమయంలో పిల్లలను దగ్గరకు తీసుకోరు. వాళ్లకు పాలివ్వడానికి ఇష్టపడరు. ఆ ఏడు రోజులూ దాటితే ఈ మహిళలు తిరిగి మామూలుగా మారిపోతారు. ఇంకొందరిలో ప్రసవమైన 4వ నెలలో పోస్ట్‌పార్టమ్ డిప్రెషన్ తీవ్రత పెరుగుతుంది. పిల్లల పెంపకం వారిలో ఒత్తిడిని పెంచుతుంది. ఇలా మొదటిసారి తల్లిగా మారిన మహిళల్లో ఎక్కువ.

## వైద్యుల దృష్టికి తీసుకెళ్లాలి

మహిళలు తమకున్న నిరాశానిస్పృహలను వ్యక్తం చేయడానికి ఇష్టపడరు. కానీ ఇలాంటి భావనలను నిర్లక్ష్యం చేయకూడదు. దానంతట అదే తగ్గిపోతుందిలే! అనే నిర్లక్ష్య ధోరణీ తగదు. అకారణంగా, ఏమాత్రం మనసు బాధగా అనిపిస్తున్నా, ఊరికే ఏడుపొస్తున్నా, తిండి మీద ఆసక్తి తగ్గినా, నిద్ర పట్టకపోతున్నా వెంటనే గైనకాలజిస్టును కలిసి పరిస్థితి వివరించాలి. ఒకవేళ గతంలో డిప్రెషన్ బారిన పడి ఉంటే ఆ విషయాన్నీ వైద్యుల దృష్టికి తీసుకెళ్లాలి. ఏ మందులు వాడుతున్నదీ చెప్పాలి. ప్రసవం తర్వాత ఏడు రోజుల్లో ఇవే లక్షణాలు మొదటిసారి కనిపించినా అశ్రద్ధ చేయకూడదు. గతంలో ప్రసవానికి ముందుగానీ, తర్వాతగానీ ఈ లక్షణాలు ఎదుర్కొన్న మహిళలు గర్భం దాల్చిన వెంటనే ఈ విషయాన్ని వైద్యుల దృష్టికి తీసుకెళ్లాలి.



## నిర్లక్ష్యం చేస్తే?

డిప్రెషన్ కొంతమందిలో విపరీతమైన ప్రవర్తనకు దారి తీస్తుంది. తమకు తాము హాని తలపెట్టుకుంటారు, లేదా బిడ్డకు హాని తలపెడతారు. ఇంకొందరు మహిళలు భర్తలనూ వదలరు. ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలూ వాళ్లను వేధిస్తాయి. తమకున్నది తాత్కాలిక మానసిక అసమతౌల్యం అని గ్రహించలేక, తీవ్రమైన చర్యలకు పాల్పడుతూ ఉంటారు. కుటుంబ సభ్యులకూ అవగాహన లేక వారి ప్రవర్తనను తప్పుబడుతూ ఉంటారే తప్ప ఆరోగ్య సమస్యగా భావించి, వైద్యుల దగ్గరకు తీసుకెళ్లరు. నిజానికి గర్భిణిగా లేదా బాలింతగా ఉన్న సమయంలో నిరాశా నిస్పృహలు తలెత్తడం కొంత సహజమే! దాదాపు 50% మంది మహిళలు ఈ ఇబ్బందిని తప్పక ఎదుర్కొంటూ ఉంటారు. కొందరు దృఢమైన మనస్తత్వం కలిగినవారు మౌనంగా భరించగలుగుతారు. మరికొందరు బలహీనులు దీని బారినపడి ఏకంగా ప్రాణాలు కోల్పోయి కన్న బిడ్డలను అనాథలుగా మిగులుస్తూ ఉంటారు. డిప్రెషన్... ఆ మహిళకే కాకుండా పుట్టిన బిడ్డకూ హానికరమే! ఈ సమస్యను చికిత్సతో నయం చేయకపోతే, వారికి పుట్టిన పిల్లలు పెరిగి పెద్దయ్యాక 'అటెన్షన్ డెఫిసిట్ హైపరాక్టివ్ డిజార్డర్'కి గురవుతారు. ఈ పిల్లలు ఎక్కడా నిలకడగా కూర్చోకుండా విపరీతమైన ప్రవర్తన కలిగి ఉంటారు.

## కంగారు పడవద్దు!

మొదటిసారిగా గర్భం దాల్చిన మహిళల మీద చెప్పుడు మాటల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. అలాగే చిన్నప్పటి నుంచీ ఏర్పరుచుకున్న అపోహలు కూడా ఎక్కువ ప్రభావాన్నే చూపిస్తాయి. ప్రసవం గురించి, ఆ సమయంలో కలిగే నొప్పి గురించీ పెద్దలు చెప్పే మాటలు మహిళల్లో తెలియని భయాన్ని నింపుతాయి. దాని వల్ల కూడా గర్భిణుల్లో డిప్రెషన్ తలెత్తవచ్చు. తొలి ప్రసవమైతే, ప్రసవం తర్వాత రెండు మూడు రోజులపాటు తల్లి రొమ్ముల నుంచి నీరు లాంటి ద్రవమే కారుతుందిగానీ, పాలు రావు. ఇది చూసి 'నీకు పాలు రావేమో! ఇక నీ బిడ్డకు పోత పాలే పట్టించాలేమో?' అని ఇరుగుపొరుగూ అంటే అది తప్పు. తొలి ప్రసవం జరిగినప్పుడు ఈ లక్షణాలు సహజం. మూడు రోజుల తర్వాత పాలు తప్పకుండా వస్తాయి. కంగారు పడవలసిన అవసరం లేదు. బిడ్డకు పాలు సరిపోతాయి కూడా! ఒకవేళ నాలుగు నెలల తర్వాత పోతపాలు పట్టించే పరిస్థితి వచ్చినా కంగారు పడకూడదు.

గర్భం, ప్రసవం తాలూకు మధురిమలకు అడ్డుగోడగా నిలిచే డిప్రెషన్‌ను పారదోలడం పూర్తిగా మహిళల చేతుల్లోనే ఉంది. లక్షణాల ఆధారంగా పరిస్థితిని గ్రహించి వైద్యుల దృష్టికి తీసుకెళ్లి సమర్థమైన చికిత్స తీసుకోవాలి. అన్నిటికంటే ముఖ్యంగా మహిళలతో పాటు వారి కుటుంబసభ్యులు కూడా అవగాహన ఏర్పరుచుకోవాలి.

## బిడ్డ మీద ప్రభావం తక్కువే!

గర్భిణులకు ఇచ్చే మందుల ప్రభావం ఎంతో కొంత గర్భస్థ శిశువుల మీద, పుట్టిన పసికందుల మీద ఉంటుంది. అయితే తల్లి క్షేమం ప్రధానం కాబట్టి మందులు ఇవ్వక తప్పదు. ఇక పాలిచ్చే తల్లుల పాల ద్వారా పసికందులకు అందే మందుల ప్రభావం కంటే చనుబాల ద్వారా అందే పోషకాలు విలువైనవి. కాబట్టి బిడ్డకు పాలు పట్టించడం మానకూడదు. ఇక సైకోటిక్ దశకు చేరుకున్న తల్లులు బిడ్డలకు పాలిచ్చే పరిస్థితిలో కూడా ఉండరు కాబట్టి భయపడవలసిన అవసరం లేదు.

## చికిత్సలున్నాయి!

ప్రసవం ముందైనా, తర్వాతైనా డిప్రెషన్ తాలూకు లక్షణాలు కనిపిస్తే మొదట కౌన్సెలింగ్ ఇవ్వవలసి ఉంటుంది. వారి మెడికల్ హిస్టరీ ఆధారంగా డిప్రెషన్ గురించి లోతైన అవగాహన ఏర్పరుచుకుని, తదనుగుణంగా చికిత్సను సూచిస్తాం! ప్రారంభంలో కౌన్సెలింగ్ ఉంటుంది. దీంతో చాలావరకూ లో ఫీలింగ్, పోస్ట్‌పార్టమ్ డిప్రెషన్‌లు తగ్గుముఖం పడతాయి. ఒకవేళ అప్పటికీ తగ్గకపోతే యాంటీ డిప్రెసెంట్లు ఇవ్వవలసి ఉంటుంది. వీటితో కూడా అదుపు కాకుండా సైకోటిక్ దశకు చేరుకుంటే ఆ సమస్యకు తగిన చికిత్స ఇవ్వవలసి ఉంటుంది. ఏదేమైనా గర్భిణుల్లో, బాలింతల్లో ఈ భావోద్వేగాలను అలక్ష్యం చేయకూడదు. లక్షణాలు కనిపించిన వెంటనే కుటుంబసభ్యులే చొరవ తీసుకుని వైద్యుల దగ్గరకు తీసుకెళ్లాలి. కొందరికి కొన్ని నెలలపాటు చికిత్స చేస్తే డిప్రెషన్ పూర్తిగా పోతుంది. కొందరికి అరుదుగా జీవితాంతం మందులు వాడవలసి రావొచ్చు.

# స్మార్ట్‌గా.. ఫిట్‌గా!

**శరీరంలో చేరిన అనవసరమైన కొవ్వును కరిగించడానికి ఆండ్రాయిడ్, ఓఎస్ వెర్షన్లలో అందుబాటులో ఉన్న ఫిట్‌నెస్ యాప్స్ విశేషాలివి...**

### సెవెన్ మినిట్ వర్కవుట్

ఆరోగ్యంగా ఉండాలంటే శరీరానికి వ్యాయామం ఎంతో అవసరం. ఈ బిజీ షెడ్యూల్‌లో వ్యాయామానికి ఖాళీ ఎక్కడిది అని ప్రశ్నించే వాళ్లూ ఉంటారు. అలాంటి వాళ్ల కోసమే ఈ యాప్. కనీసం ఉదయం ఏడు నిమిషాలు కేటాయిస్తే చాలు... మిమ్మల్ని ఫిట్ చేయడానికి ఓ యాప్ రెడీగా ఉంది. అదే 'సెవెన్ మినిట్ వర్కవుట్'. ఇందులో వర్కవుట్ ఎలా చేయాలో అన్ని వివరాలతో పాటు డెమో వీడియోలూ ఉంటాయి.



### స్క్వాట్స్

వ్యాయామం చేస్తున్నారు సరే... ఎలాంటి డైట్ తీసుకోవాలి? డైట్ గురించి తెలియకపోతే కసరత్తులకు ఫలితం ఉండదు. దీనికోసం 'స్క్వాట్స్' అనే యాప్ ఉంది. ఇందులోకి లాగిన్ అయి ఆరోగ్య సమాచారాన్ని నమోదు చేస్తే దానికి తగ్గ ఫిట్‌నెస్ ప్లాన్‌ను చెబుతుందీ యాప్.

### మై ఫిట్‌నెస్ పాల్

ఎటువంటి ఆహారం తింటే ఎన్ని క్యాలరీలు శరీరంలోకి వెళతాయో, ఏ వ్యాయామం చేస్తే అవి ఖర్చవుతాయో తెలియాలంటే మీ ఫోన్‌లో ఫిట్‌నెస్ పాల్ ఉండాల్సిందే. అంతేకాదు మీరు కొన్న ఆహారం ప్యాకెట్ మీద ఉన్న బార్‌కోడ్‌ను స్కాన్ చేస్తే చాలు...కార్బోహైడ్రేట్స్, ప్రొటీన్లు, కొవ్వు శాతాలు ఆ ఆహారంలో ఎంత ఉన్నాయో చెబుతుంది.

### ట్రైఫెక్టా

క్రాస్‌ఫిట్ ట్రైనింగ్ తీసుకునేవారికి ఈ యాప్ బెస్ట్ ఆప్షన్. క్రాస్‌ఫిట్ ట్రైనింగ్‌కీ, సాధారణ వ్యాయామానికి చాలా తేడా ఉంటుంది. ఈ మధ్యకాలంలో ఈ తరహా శిక్షణకు ఎంతో డిమాండ్ పెరుగుతోంది.

# వారానికోరోజు మజ్జిగ చాలు

ఇంట్లో పేరుకొనే చెత్తను ఎప్పటికప్పుడు తీసేస్తాం. మరి మన శరీరంలో పేరుకొనే మలినాలు. వాటినీ తొలగించాలి లేదంటే అనారోగ్యాలు దాడిచేస్తాయి. వాటిని ఎప్పటికప్పుడు తొలగించడమే కాదు... అవి పేరుకోకుండా కూడా జాగ్రత్తపడాలి. అందుకు ఆయుర్వేద పరంగా ఏం చేయాలో చూద్దామా...

శరీరంలో అనేక రసాయన చర్యలు జరుగుతాయి. వాటిలో భాగంగానే కొన్ని మలినాలు శరీరం నుంచి విడుదలవుతూ ఉంటాయి. ఆహారం జీర్ణమయ్యాక, శ్వాస తీసుకునేటప్పుడు, కండరాల కదలిక... ఇలా ప్రతీ చర్యలోనూ మలినాలు విడుదలవుతూనే ఉంటాయి. ఇవి మలం, మూత్రం, నిశ్వాస, చెమట రూపంలో బయటికి వెళ్లిపోయేలా మన శరీరంలో ఏర్పాట్లున్నాయి. ఇవన్నీ సక్రమంగా జరిగి, శరీరంలో మలినాలు పేరుకోకుండా ఉంటేనే అనారోగ్యాలు దరిచేరవు.

శరీరంలో పేరుకునే రోగకారకాలను టాక్సిన్లు (ఆమం) అంటారు. ఇవి శరీరంలో పేరు కోకుండా ఉండటానికి, అలాగే పేరుకున్న వాటిని బయటికి పంపడానికి పలు పద్ధతులను ఉపయోగించవచ్చు. వాటినే 'లంఘన చికిత్సలు' అంటారు. వీటిలో కొన్నింటిని వైద్యుల పర్యవేక్షణలోనే చేయాలి. అలాగే మరికొన్ని తేలిక పద్ధతులను మనమే సొంతంగా చేసుకోవచ్చు. 'ఉపవాసం', 'పాచనం' అనే రెండు పద్ధతుల ద్వారా శరీరంలోని మలినాలను బయటికి పంపించొచ్చు. ఈ పద్ధతుల్లో భాగంగా మనం తీసుకునే ఆహారాన్నే 'డిటాక్స్ డైట్స్' అంటారు.

నిమ్మరసం, మజ్జిగ: వారంలో ఒక రోజు ఆహారంలో భాగంగా ఘనపదార్థాలను మానేసి, కేవలం ద్రవపదార్థాలను మాత్రమే తీసుకోవాలి. ఇలా చేస్తే, శరీరంలోని టాక్సిన్లు బయటకు పోతాయి. ఇందుకు నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, తాజా పండ్ల రసాలు తాగాలి. అలాగే పండ్లు మాత్రమే తినడం వల్ల కూడా శరీరంలో మలినాలు వెలుపలికి పోతాయి.

*ఉపవాసం చేయలేని వారు వారానికి ఒక రోజు కేవలం జావ తీసుకున్నా కూడా శరీరంలో పేరుకున్న వ్యాధి కారకాలను తగ్గించు



కోవచ్చు. ఇందుకోసం అర కప్పు బియ్యం, కప్పు పెసరపప్పును విడివిడిగా వేయించి, రెండింటినీ కలిపి కొంచెం బరకగా రవ్వలా మిక్సీ పట్టి భద్రపరుచుకోవాలి. కప్పు రవ్వకి నాలుగు కప్పుల నీరు తీసుకోవాలి. ముందుగా నీళ్లను పొయ్యిమీద పెట్టాలి. అవి మరుగుతున్నప్పుడు రవ్వ వేయాలి. అది ఉడికి, జావలా తయారయ్యాక ఆవాలు, జీలకర్ర, కరివేపాకు వేసిన తాలింపు, చెంచా నెయ్యి వేసుకుని వేడిగా ఉన్నప్పుడే తీసుకోవాలి. ఇలా రోజులో రెండు లేదా మూడు సార్లు ఈ జావని తీసుకుంటే చాలు. ఇలా వారానికి ఒకసారైనా ఘనపదార్థాలు తగ్గించడం మంచిది.

జీర్ణశక్తిని పెంచుకుంటే...ఆహారం జీర్ణమయ్యే ప్రక్రియనే 'పాచనం' అంటారు. మనం తీసుకునే ఆహారం సంపూర్ణంగా జీర్ణమైతే శరీరంలో వ్యాధికారకాలు పేరుకోవు. అందుకే తేలికగా జీర్ణమయ్యే పదార్థాలనే ఎంచుకోవాలి. అలాగే పొట్ట నిండేవరకు తినకూడదు. ఒకసారి తీసుకున్న ఆహారం పూర్తిగా జీర్ణమయ్యేవరకు మళ్లీ ఏదీ తినకూడదు. రాత్రిపూట ఎనిమిది గంటల్లోపే ఆహారాన్ని తీసుకోవాలి. ఈ నియమాలను పాటిస్తే మలినాలు పేరుకొనే సమస్య ఉండదు.కొన్ని పదార్థాలు జీర్ణశక్తిని పెంచుతూనే, మలినాలను కూడా తగ్గిస్తాయి. అదెలాగంటే...

* ఆహారం తినే ముందు అరచెంచా అల్లం ముక్కలు, చిటికెడు సైంధవ లవణం కలిపి తినాలి. తేలిగ్గా జీర్ణమవుతుంది.
* శొంఠిని నేతిలో వేయించి పొడి చేసి భద్రపరుచుకోవాలి. అన్నంలో మొదటి ముద్దను శొంఠి, నెయ్యి కలిపి తీసుకోవాలి.
* లీటరు నీళ్లను కాచి, వేడిగా ఉన్నప్పుడే ఫ్లాస్కులో పోయాలి. అందులో కొద్దిగా అల్లం ముక్కలు, పావు చెంచా చొప్పున జీలకర్ర, సోంపు, కొద్దిగా మిరియాల పొడి, ఎనిమిది పుదీనా ఆకులు వేసి మూత పెట్టేయాలి. రోజు మొత్తంలో ఈ నీటిని కొద్దికొద్దిగా తాగుతుంటే మలినాలు తొలగిపోతాయి. ఇటువంటి తేలికపాటి చిట్కాలు పాటిస్తే, వ్యాధులబారిన పడకుండా ఉండొచ్చు.

## ఓటీటీలోకి మట్కా



విడుదలై నెల కూడా కాకుండానే ఓటీటీలోకి రాబోతుంది వరుణ్ తేజ్ మట్కా మూవీ. వరుణ్ కెరీర్‌లో బిగ్గెస్ట్ డిజాస్టర్‌గా నిలిచిన ఈ సినిమా తాజాగా ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. మెగా హీరో వరుణ్ తేజ్‌కి ఈ మధ్య అసలు కలిసి రావాట్లేదన్న విషయం తెలిసిందే. అప్పుడెప్పుడో ఫిదా, తొలిప్రేమ సినిమాలతో సాలిడ్ హిట్లు అందుకున్న ఈ కుర్ర హీరో కెరీర్ గ్రాఫ్ సడన్‌గా పడిపోయింది. ఆపరేషన్ వాలంటైన్, గాండీవ ధారి అర్జున, గని సినిమాలతో వరుస డిజాస్టర్‌లను అందు కున్నాడు. ఇప్పుడు మట్కా సినిమాతో తాజాగా మరో డిజాస్టర్‌ను ఖాతాలో వేసుకున్నాడు. ఈ సినిమా ఎంతటి పరజయం అందుకుంది అంటూ కనీసం పెట్టిన బడ్జెట్ కూడా రాకపోవడం విశేషం. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ సినిమా డిసెంబర్ 05 నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్లు వెల్లడించింది. పలాస 1978 సినిమాతో హిట్ అందుకున్న కరుణ కుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. విజేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి ఈ సినిమాను నిర్మించారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటించింది.



## పుష్ప టికెట్ రేట్ల పెంపునకు
# తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా వస్తున్న పాన్ ఇండియన్ మూవీ 'పుష్ప2: ది రూల్'. సుకుమార్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాలో రష్మిక మందన్నా కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రం డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పుష్ప 2 టికెట్ ధరలు పెంచుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డిసెంబర్ 4న రాత్రి 9.30 గంటల నుంచి బెనిఫిట్ షోలతో పాటు అర్ధరాత్రి 1 షోలకు అనుమతినిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే సింగిల్ థియేటర్‌లలో, మల్టీప్లెక్స్‌ల్లో ఈ బెనిఫిట్ షోలకు టికెట్ ధరలు రూ.800గా ఖరారు చేసింది. మరోవైపు అర్ధరాత్రి ఒంటి గంట నుంచి తెల్లవారుజామున 4 గంటల వరకు ఎక్స్‌ట్రా షోలకు అనుమతినిచ్చింది. డిసెంబర్ 05 నుంచి 08 వరకు సింగిల్ స్క్రీన్‌లలో రూ.150, మల్టీప్లెక్స్‌లో రూ.200 పెంచింది. అలాగే.. డిసెంబర్ 09 నుంచి 16 వరకు సింగిల్ థియేటర్‌లలో రూ.105, మల్టీప్లెక్స్‌లో రూ.150 పెంపునకు అనుమతిని ఇచ్చింది. డిసెంబర్ 17 నుంచి 23 వరకు సింగిల్ థియేటర్‌లలో రూ.20 మల్టీప్లెక్స్‌లో రూ.50 పెంపునకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో దాదాపు 18 రోజులు ఈ పెంచిన రేట్లు అమలులో ఉండనున్నట్లు వెల్లడించింది. ఇక తెలంగాణ అడ్వాన్స్‌కు బుకింగ్‌కు సంబంధించి నేడు సాయంత్రం 4.56 గంటల నుంచి ప్రారంభం కానున్నట్లు చిత్రయూనిట్ వెల్లడించింది.

## ప్రశాంత్ డైరెక్షన్‌లో ఎన్టీఆర్
# టైటిల్ అదేనా..?



'దేవర' చిత్రంతో అపూర్వ విజయాన్ని అందుకున్నారు ఎన్టీఆర్. ప్రస్తుతం ఆయన హిందీ చిత్రం 'వార్-2' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. హృతిక్‌రోషన్ మరో కథానాయకుడిగా నటిస్తున్న ఈ మల్టీస్టారర్‌పై పాన్ ఇండియా స్థాయిలో ఇప్పటికే భారీ అంచనాలేర్పడ్డాయి. ఈ సినిమా తర్వాత ప్రశాంత్‌నీల్ డైరెక్ట్ చేయబోయే ప్రాజెక్ట్‌లో జాయిన్ కాబోతున్నారు ఎన్టీఆర్.

ప్రీప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఎన్టీఆర్‌ను అత్యంత శక్తివంతంగా ఆవిష్కరిస్తూ ప్రశాంత్‌నీల్ అద్భుతమైన స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారని చెబుతున్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఈ సినిమా టైటిల్‌ను సంక్రాంతి సందర్భంగా వెల్లడించనున్నారని తెలిసింది. ఇప్పటికే ఈ సినిమాకు 'డ్రాగన్' అనే పేరు పరిశీలనలో ఉన్నట్లు సోషల్‌మీడియాలో ప్రచారం జరుగుతున్నది. చిత్ర బృందం కూడా ఇదే టైటిల్‌ను ఖరారు చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ సినిమా టైటిల్ సస్పెన్స్ వీడాలంటే సంక్రాంతి వరకు ఆగాల్సిందే. ఫిబ్రవరి లేదా మార్చిలో షూటింగ్ మొదలుకానుందని సమాచారం.

## ఆ డైరెక్టర్ లేకపోతే
# నేను లేను : అల్లు అర్జున్

'నన్ను 'ఆర్య'తో స్టార్‌ని చేసింది సుకుమార్. ఈ రోజు నేను సక్సెస్‌ఫుల్ హీరోగా ఉన్నానంటే కారణం సుకుమార్. నా ఎదుగుదలకు కారణం ఆయనే. ఇంత వేడుక జరుగుతున్నా ఆయన రాలేదు. ఇంకా సినిమా పనుల్లోనే బిజీగా ఉన్నారు. ఇన్ని డబ్బులొస్తాయి. ఇంత పేరొస్తుంది అని లెక్కలేసుకొని చేసిన సినిమా కాదది. ప్రేక్షకులకు ఓ బెస్ట్ ఇవ్వాలి, గొప్ప ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలి అని చేసిన సినిమా. 'పుష్ప2' బిగ్గెస్ట్ ఇండియన్ సినిమా అయ్యిందంటే కారణం మీ ఆదరణే.' అని అల్లు అర్జున్ అన్నారు. ఆయన కథానాయకుడిగా రూపొందిన చిత్రం 'పుష్ప 2'. బ్లాక్‌బస్టర్ 'పుష్ప'కు సీక్వెల్‌గా సుకుమార్ దర్శకత్వంలో మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై నవీన్ యర్నేని, యలమంచిలి రవిశంకర్ నిర్మించిన ఈ చిత్రం డిసెంబర్ 5న విడుదల కానుంది. దేశంలోని ప్రధాన నగరాల్లో ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్లను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా



ముంబయ్‌లో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో బన్నీ మాట్లాడారు. అయిదేళ్ల ప్రయాణం 'పుష్ప'తో స్పెషల్ బాండింగ్ ఏర్పడేలా చేసిందని, బన్నీకి జోడీగా నటించడం, సుకుమార్ లాంటి జీనియస్‌తో పనిచేయడం గొప్ప అనుభవమని కథానాయిక రష్మిక మందన్నా తెలిపారు. ఇంకా నిర్మాతలు కూడా మాట్లాడారు.

## ఓటీటీలోకి అమరన్

తమిళ అగ్ర కథానాయకుడు శివ కార్తికేయన్, నటి సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ అమరన్. ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్ అనే పుస్తకంలోని మేజర్ వరదరాజన్ కథ ఆధారంగా వచ్చిన ఈ సినిమాకు రాజ్‌కుమార్ పెరియస్వామి దర్శకత్వం వహించాడు. దీపావళి కానుకగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. శివ కార్తికేయన్ కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలవడమే కాకుండా రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. థియేటర్‌లో ప్రేక్షకులను అలరించిన ఈ చిత్రం తాజాగా ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ఈ సినిమాను ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో డిసెంబర్ 05 నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ చిత్రంలో శివ కార్తికేయన్ ఆర్మీ అధికారి మేజర్ ముకుంద్ వరదరాజన్ పాత్రలో నటించగా.. కమల్ హాసన్, మహేంద్రన్, సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి నిర్మించారు.





## వడ్డీతో సహా వస్తుంది.. గుర్తు పెట్టుకో :నయన

దక్షిణాది సినీరంగంలో నయనతార-ధనుష్ మధ్య నెలకొన్న వివాదం హాట్‌టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే నయనతార జీవితం ఆధారంగా రూపొందించిన 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' డాక్యుమెంటరీ విషయంలో మొదలైన వివాదం మరింత జటిలంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కర్మ సిద్ధాంతాన్ని ఉదహరిస్తూ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో నయనతార పెట్టిన పోస్ట్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. 'కర్మ సిద్ధాంతం ఏం చెబుతుందంటే.. అబద్ధాలతో పక్కవారి జీవితాన్ని నువ్వు ధ్వంసం చేస్తే.. దానిని ఓ అప్పుగా భావించు. అది సరైన సమయంలో వడ్డీతో సహా నీ దగ్గరకే వస్తుంది' అంటూ నయనతార తన పోస్ట్‌లో పేర్కొంది. ధనుష్‌ను ఉద్దేశించే ఆమె ఈ పోస్ట్‌ను పెట్టిందని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ఇక ధనుష్-నయనతార వివాదం పూర్వపరాల్లోకి వెళితే.. 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' డాక్యుమెంటరీలో నయనతార నటించిన 'నానుమ్ రౌడీ దాన్' సినిమా వీడియోలను కొన్నింటిని వాడుకున్నారు. ఈ సినిమా సమయంలో దర్శకుడు విఘ్నేష్‌శివన్‌తో ప్రేమలో పడింది నయనతార. అందుకే ఆ సినిమా క్లిప్స్‌ను తన డాక్యుమెంటరీలో ఉపయోగించుకోవాలని భావించింది నయనతార. అందుకు చిత్ర నిర్మాత ధనుష్ నుంచి అనుమతి లభించలేదు. మూడు సెకన్ల పాటు వాడిన వీడియో క్లిప్‌ను తీసివేయాలని, లేకుంటే పరిహారంగా 10కోట్లు చెల్లించాలని నయనతారకు ధనుష్ లీగల్ నోటీసులు పంపించాడు. దీనితో ఆగ్రహం చెందిన నయనతార.. ధనుష్ తీరును తప్పుబడుతూ ఓ బహిరంగ లేఖను విడుదల చేసింది. అక్కడ మొదలైన వివాదం ధనుష్ వరుసగా ఇస్తున్న కోర్టు నోటీసులతో ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో పరోక్షంగా ధనుష్‌ను ఉద్దేశించి నయన్ ఈ పోస్ట్ పెట్టిందని చెన్నై సినీ వర్గాల్లో చర్చ జరుగుతున్నది.

## వీరమల్లులో పవన్ బిజీబిజీ

ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ హరిహర వీరమల్లు . పిరియడికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుపుకుంటుంది. ఇప్పటికే విజయవాడలో కీలక సన్నివేశాలను తెరకెక్కించిన చిత్రబృందం పవన్ కళ్యాణ్ కోసం ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ మూవీ చివరి షెడ్యూల్‌లో పవన్ కళ్యాణ్ జాయిన్ అయినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ధర్మం కోసం పోరాటంలో ఆఖరి అధ్యాయం మొదలు అంటూ పవన్ నిలుచున్న ఫొటోను పంచుకుంది. ఈ మూవీని 2025 మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. రూల్స్ రంజన్ దర్శకుడు జ్యోతి కృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. రెండు భాగాలుగా వస్తున్న ఈ చిత్రం మొదటి పార్ట్ 'హరిహర వీరమల్లు పార్ట్: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో ప్రేక్షకుల రాబోతున్నది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com